"I appreciate that this was a grave indiscretion of my friend, for which I offer my deep aprivies."

But finally he was to resign and heresigned.
(Vol. 444, Page 551).

అందువల్ల ఆయన చెప్పిన దానిలో ఫలితమేమిటంటే, ఆయన రాజీనామా ఇచ్చివేయడం కూడా జరిగింది.

Mr. SPEAKER:—అక్కడ proposals చేసేముందుగా press కు ఇచ్చారని this case is different. ఇక్కడ taxation proposals ఇకముందు రాకున్నవచ్చునట.

Sri VAVILALA GOPALAKRISHNIAH:— Finance Minister 5వ తారీఖున ఇచ్చిన speech లో 2, 3, para లో దీనికి indication ఇచ్చారు. తరువాత 17 వ తారీఖున details publish చేసినారు.

ఉపన్యాసంలో ఇచ్చినటువంటి proposals అంతా complete కాదు, తరువాత specific గా చెప్పలేదని చెప్పారు.

Mr. SPEAKER:— Cabinet వాళ్ళు అనుకోవచ్చును, కాని House ముందుకు రాకపోవచ్చును.

Sri VAVILALA GOPALAKRISHNIAH:— ఈ House కే ముందు తెలుసుకొనేటువంటి privilege వున్నది, కాని press కు ముందుగానే. కొత్త taxation proposals ఇవ్వడమంటే, leakage of budget అవుతుంది. అక్కడ బాలకు case లోవచ్చింది? ఒక part. ఇక్కడ రెండవ part అడిగారు. Specific proposals ఇవ్వబోతున్నామని speech లో చెప్పారు. అది వాస్తవమే. అయితే ఆ proposals కాని సభకు ఇవ్వకముందే, పత్రికలకు వెళ్ళిపోయినాయి. ఆ proposals details ముందుగా శాసనసభ్యులకు ఇవ్వవలసియున్నది. ఇది సభ్యులయొక్క privilege. ఇక్కడ ఈ privilege కి భంగము కలిగినది. కనుక దీనిని Privilege Committee విచారణకు పంప వలసిందని మనవి చేస్తున్నాను.

Mr. SPEAKER:—The intention of the Government to levy the proposed taxes was conveyed to the House in the Budget Speech on 5—3—54. The details only were discussed by the Cabinet and that was published in the Press on the 11th March, 1954.

Even otherwise there is no precedent either in the House of Commons or in any other Parliament brought to my notice by the hon. Member which lays down that the leakage of budget proposals under circumstances mentioned in the present case is breach of privilege of the House.

In certain cases the publication of draft report submitted to a Select Committee even before it was made available to the House was not considered a breach of privilege in the House of Commons - May P. 119. I, therefore, hold that there is no prima facie case of a breach of privilege and I rule the motion out of order.

DEMAND XXXII – COMMUNITY DEVELOPMENT PROJECTS.

Sri. D. SITHARAMIAH:— [illegible] Community Development Projects [illegible] [illegible] ఇక్కడ irrigation works [illegible] community development [illegible] వస్తుందని [illegible] చేస్తున్నారు. మరొక [illegible] కూడా చెప్పుతున్నారు. వాయల్పాడు తాలూకా చాలా కరువు ప్రాంత మని, ఇక్కడ irrigation works చాలా అధ్వాన్నంగా ఉన్నాయని, అసలు లేవనే చెప్పాలి. ఇటువంటి పరిస్థితులలో నిజంగా యీస్కీము అభివృద్ధి అవుతుందా అని చాలా అనుమానంగా ఉన్నది. కనుక ఇక్కడ వెంటనే ప్రభుత్వము irrigation works, ముఖ్యంగా చెరువులకు repairs చేయడం, చిన్న చిన్న కాలువలు కలుజులు కట్టించడము చేయవలసియుంటుంది. చెరువులకు కాలువలు త్రవ్వించినట్లయితే, అవి నిండేందుకు అవకాశం ఉంటుంది. తద్వారా ఆ ప్రాజెక్టు ఉపయోగిస్తుంది. ఇక్కడ ఉన్నటువంటి చెరువులు చాలా అధ్వాన్న స్థితిలో ఉన్నవి. కనుక వాటికి repairs చేయించి ప్రక్కన ఉన్నటువంటి చెరువులకు చిన్న చిన్న కాలువలు త్రవ్వించినట్లయితే. అవి నిండేందుకు అవకాశము ఉంటుంది. తరువాత ఈ కుంటలకు, కాలువలకు చిన్న చిన్న ఆనకట్టలు ఖుజులు కట్టిస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అప్పుడు యీ scheme అభివృద్ధి అయ్యేందుకు అవకాశముంటుంది. ఉదాహరణకు వాయల్పాడు చిన్నతాలూకా, దాదాపు 2 వేల ఎకరాలు ఊటకాలువలు ద్వారా సాగయ్యే అవకాశం ఉంటుంది.

కాని ఇవి త్వరగా ఎండిపోతున్నవి. వాటిలో చాలినంత నీరుండడంలేదు. వీటిలో నీరు సమృద్ధిగా ఉండినట్లయితే, ప్రతి సంవత్సరము రెండుమార్లు పండించే అవకాశముంటుంది. ఈ scheme కూడ ఆ

చరణలోకి రాగలదు. చెరువులకు supply channels గనుక సరిగా ఏర్పాటు చేసినట్లయితే చెరువులునిండే అవకాశముంటుంది. బహుదానది నుంచి ఒక చిన్న సప్లయి చానల్, చిన్నలిప్ప సముద్రంవారకు త్రవ్వించి నట్లయితే ఆ చెరువు, దాని ద్వారా నిండే అవకాశముంటుంది. ఊట కాలవలు సమృద్ధిగా ఉండినట్లయితే, 2 వేల ఎకరాలు సంవత్సరానికి 2 మార్లు పంటకు వచ్చుటకు అవకాశముంటుంది. వాయల్పాడు తాలూకాలో నడిమిచెర్ల అనేటు వంటి గ్రామమున్నది. ఇక్కడ ఒక చెరువు ఉన్నది. అక్కడ ఒక వంకకూడా ఉన్నది. దానిపైన ఒక ఆణుజు కట్టించి ఆ పెద్దచెరువుకు కాలువలు త్రవ్వించినట్లయితే ఆ చెరువు నిండే అవకాశముంటుంది. ఇదేవిధంగా ఇతర చెరువులకు కాలువల సమపాయంచేస్తే అవన్నీ నిండే అవకాశముంటుంది.

తద్వారా, ఈ విధంగా అభివృద్ధి కావడానికి ఎంతైనా అవకాశం వుంటుంది. ఇంతే కాకుండా ఈ మధ్య యీ తాలూకాలో కరవు వచ్చిన సమయములో అక్కడవున్న రైతు సంఘము తరఫున ఒక mobile unit ను, మెడికల్ స్టాఫ్‌తో సహా తీసుకొనివచ్చి ఏర్పాటు చేశారు. ఆ టైములో కలరా, అమ్మవారు మొదలైన జాడ్యములు ప్రబలంగా వున్నందువల్ల యీ temporay hospital చాలా ఉపయోగముగా వున్నది. ప్రజలు దీనివల్ల ఎంతో సహాయము పొందారు. కరువు తగ్గిపోయిన తరువాత యీ హాస్పిటల్ మూసివేశారు. ఆ ప్రాంతంలో యిదితప్ప మరియొక విధంగా ప్రజలకు వైద్యసౌకర్యము దాపులో ఎక్కడను లేదనే చెప్పాలి. అక్కడి ప్రజలందరు యీ temporary hospital మరల ఏర్పాటుచేయమని ఆందోళనచేస్తున్నారు. అక్కడ వున్న నడించర్ల, కలకడ, గుర్రంకొండ ఈమూడు గ్రామాల మధ్యప్రదేశములో ఏర్పాటుచేస్తే బాగుంటుంది. ప్రజలకు చాలా అందుబాటులో వుంటుంది. ప్రజలకు వేరే వైద్య సహాయము లేనందువల్ల దీన్ని తొందరలో ఏర్పాటు చేయించ వలసిందిగా కోరుతున్నారు. ప్రభుత్వం యీ విషయంలో తగుశ్రద్ధ తీసుకోవలయునని కోరుతున్నాను.

వాయల్పాడు తాలూకాకు వాయల్పాడు headquartes town గా వున్నది. ఈ headquarters dispensary ఒకటి వున్నది, ఇందు

లో ఒక్కటే bed వున్నది. ఇది సాధారణముగా ఎక్కువ ... గా వున్నది. వైద్యశాలలకు ... యీ dispensary-లో మందులు లేకపోవడమువల్లనే, ... dispensary ముందుకు రాలేదు. ప్రజలకు కావలసిన సౌకర్యాలకొరకు bed-strength కూడా improve చేసి, యీ dispensary ని ... తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

హరిజనులకు స్కూళ్ళ విషయమైతే యీ వాయల్పాడు తాలూకాలో అసలు స్కూళ్ళ ఏర్పాటు లేవనే చెప్పాలి. వాయల్పాడులో ఒక హరిజన హాస్టలున్నది. ఆ తాలూకాలోనే పీలేరు అనేచోట ఒక చిన్న హాస్టలున్నది. ఈ రెండు హాస్టళ్ళు చిన్నవిగా వున్నవి. ఈ తాలూకాలో యివి రెండే హాస్టళ్ళు గనుక యీ రెంటిని ఒకటిగా మిళితము చేసే యేర్పాటుచేస్తే బాగుంటుంది. హరిజన విద్యార్థులకు చాలా సౌకర్యంగా వుంటుంది. మంత్రి తిమ్మారెడ్డిగారు యీ హాస్టలును patronise చేయటానికి ప్రయత్నిస్తున్నారు. ఇవి రెండును వేర్వేరే ఉంచేబదులు ఒక్కటిగానే చేస్తే, విద్యార్థులకు చాలా సౌకర్యముగా ఉంటుంది.

కలకడలోను, చెర్లోపల్లిలోను Higher Elementary School, Middle School వున్నవి. ఇక్కడకూడా హాస్టలు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఈప్రాంతాలలో Harijana uplift క్రింద development schemes ప్రభుత్వం అమలుపరచబోతున్నారు. కాబట్టి అన్నీకూడా ఒకే చోట కేంద్రీకరించి, సహాయముచేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. హరిజనులకు, సుగాలీలకు యీ వాయల్పాడు తాలూకా మొత్తానికి హరిజనస్కూళ్ళు ఒకటితప్ప ఎక్కువలేవు కాబట్టి, యీ స్కూలునే అభివృద్ధి చేయాలనిన్నీ, యింకా క్రొత్త స్కూళ్ళు కూడా ఏర్పాటుచేయాలని కోరుతూ, ఇంతటితో విరమిస్తున్నాను.

* Sri P. VENKATASWAMI REDDI:— అధ్యక్షా, సమాజ వికాస పరిణాళికల పద్దుక్రింద ప్రభుత్వమువారు ప్రవేశపెట్టిన యీ డిమాండును బలపరుస్తున్నాను. దేశాభివృద్ధికోసము ప్రభుత్వమే

Sri P. Venkataswami Reddi] [18th March 1954

పెట్టుబడి పెట్టడమువల్లనే కాకుండా ప్రజలయొక్క సహకారము స్వయంకృషిమీద ముఖ్యంగా ఆధారపడియుండగలదనే సిద్ధాంతము ప్రబోధించుటకై యీ ప్రణాళిక ఏర్పాటుచేయబడింది. మనకు స్వరాజ్యము వచ్చిన తరువాత గ్రామాలలోవుండే ప్రజలు సామాన్యంగా మామూలుగా చేస్తున్న పనులు చిన్న చిన్నవికూడా చేయక గ్రామాభివృద్ధి అనే విషయమే మరచిపోయారు. అటువంటి ఈ ప్రణాళికను రూపొందించడము ద్వారా ప్రజలను ఉత్సాహపరచి వారు దేశాభ్యుదయమును దృష్ట్యా వారు చేయవలసిన పనులకు వారిలో ఒక ప్రోత్సాహము స్వతస్సిద్ధముగా కలిగించడము జరుగుచున్నది. ఇది చాలా మహత్తరమైన విషయము. ఇందుకు ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వంవారిని అభినందించవలసిందే. ఈ సందర్భంలో ప్రభుత్వానికి నేను రెండు సలహాలు యిస్తున్నాను. ఇప్పుడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిమాండులో యీ ప్రణాళిక ద్వారా ఖర్చు పెట్టబోయే మొత్తము కేవలము 36 లక్షలు మాత్రమే. ఇందుకు establishment మీద 8 లక్షల రూపాయలు ఖర్చుచేస్తున్నారు. ఇది మిక్కిలి జాస్తి మొత్తమని నేను భావిస్తున్నాను. దీనికి నాసలహా ఏమిటంటే, జిల్లా administration కు సంబంధించిన రెవిన్యూ డిపార్టుమెంటువారికి అప్పగిస్తే, వారే ఈపని చేయడానికి వీలు ఉంటుంది. అయితే గ్రామాభ్యుదయము కోసము ఏర్పాటు చేసిన ప్రణాళిక కాబట్టి, ముఖ్యంగా నూతన వ్యవసాయ పద్ధతులు ప్రజలను బోధపరిచి ప్రోత్సహించి వ్యవసాయాభివృద్ధికి రూపొందించింది కాబట్టి యీ వ్యవసాయ పద్ధతులు ప్రబోధపరచి అమలు జరిపేనిమిత్తము agriculture department కు తగిన expenses మాత్రమే యిందులో నుంచి తగ్గిస్తే, బాగుంటుంది అని నా అభిప్రాయము.

అంతే కాకుండా village guides ను ఏర్పాటు చేయడములో వారికి ఒక నిర్ణీతమైన qualification పెట్టారు. ప్రభుత్వమువారు కేవలము qualification మాత్రమే ప్రధానంగా తమదృష్టిలో పెట్టుకోకుండా, యీ ప్రణాళికను సక్రమముగా అమలు జరపాలంటే దీన్ని గురించి ప్రజలకు ప్రబోధ పరచగలుగుటకు ప్రజలతో సంబంధమువుండు వారి నెవరినైనా తీసుకో వచ్చుననేది ముఖ్యముగా గమనించవలసిన విషయము. వారు ప్రజలతో కొంత సంబంధంవుండి ప్రచారముచేసే ప్రజ

లలో నూతనోత్సాహమును కలిగించి యీ ప్రణాళిక సక్రమముగా అమలు జరుగుటకు ప్రజల సహకారము పొందుటకు వీలగును. తరువాత నెల్లూరుజిల్లాకు సంబంధించిన ప్రస్తుతము అమలు జరుగుతున్న firka-development schemes, నెల్లూరు తాలూకాలో కనుపూరు ఫిర్కాకు ప్రక్కనేవున్న రాపూరు తాలూకాలో పొదలకూరు - చిత్తలూరు ఫిర్కాలలోను అమలు జరుగుచున్నది. ఆప్రాంతములోనే యీస్కీము అమలు పెట్టటానికి preference యిచ్చి, తరువాత దానికి contiguous ప్రదేశములో ఏర్పాటు చేయటానికి ప్రభుత్వము నిర్ణయించి నట్లు తెలుస్తున్నది. అందులో సుమారు 100 గ్రామాలు మాత్రమే యున్నవి. ఇప్పుడు ఈ జాతీయ వికాస ప్రణాళిక ప్రతి జిల్లాకు సంబంధించి రెండు వందల గ్రామాలను రెండు బ్లాకులుగా తీసికొని అమలు జరుపవలెనని ప్రభుత్వము వుద్దేసించియున్నది. ఆ రెండు బ్లాకులు contiguous గా నుండవలెను. ప్రస్తుతము ఫీర్కా డెవలెప్‌మెంటు స్కీము అమలుజరుగుచున్న 100 గ్రామాలు ఒకబ్లాకుగాతీసుకొని దానికి మొదటి preference ఇచ్చివున్న వెంకటగిరితాలూకాలో అందుకు contiguous గా వున్న 100 గ్రామాలు రెండవబ్లాకుగా తీసికొని యీస్కీము అమలు పరచవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. కారణమేమిటంటే, వెంకటగిరితాలూకా జమీందారి యేరియాగావుండి చాలా వెనుకబడిన ప్రాంతము. అన్నివిధాల అభివృద్ధి లేకుండా వున్నది కాబట్టి యీ స్కీములద్వారానైనా, యీ ప్రాంతము అభివృద్ధి కావటానికి అవకాశాలు కలుగచేస్తే బాగుంటుంది. మరిన్ని యిటువంటి ప్రణాళిక అమలు జరుపబడే ప్రదేశములో assured water sources వుంటే, అటువంటి ప్రదేశానికి preference యిస్తే, ఆ ప్రాంతం వృద్ధికి త్వరలో వస్తుందనికూడా ప్రభుత్వ ఉద్దేశ్యము వున్నది. ఇప్పుడు ప్రస్తుతము రాపూరు తాలూకాలో Firka development schemes అమలు జరపడమువల్ల ఆ ప్రాంతానికి విద్యుచ్ఛక్తి గూడా వస్తున్నది. అటువంటి అవకాశము వెంకటగిరికిగూడా తరలించటానికి వీలవుతుంది. ఆ ప్రాంతములో కొండ కాలువలు (Hill streams) 4, 5 ప్రవహిస్తున్నవి. ఈ కాలువలను జమీందార్లు సక్రమ పరిస్థితులలో పెట్టకపోవడమువల్ల, అవి చాలా అధ్వాన్నస్థితిలోవున్నవి. అందువల్ల యీ తాలూకాకు గూడా

development schemes కు గాని, community project schemes కు గాని, ఈ రెంటికీమధ్య ఏమి భేధములేదని, మన ముఖ్యమంత్రి గారు శెలవిచ్చారు. కాని Firka development schemes విషయములో ప్రభుత్వమే ఖర్చులు భరిస్తున్నది. ప్రజల సహకారాన్ని ఆర్థిస్తున్నది. ఆ ప్రాంతాలలో ప్రజలయొక్క సహకారం ఎక్కువగా లభిస్తుందని నా అభిప్రాయము కాని శ్రీకాకుళంజిల్లాలో యీ సందర్భంలో select చేసిన తాలూకాలో చాలాభాగం worst results వచ్చే area అని నా మిత్రులు కొంతమంది చెప్పారు. అటువంటప్పుడు ఆ తాలూకాను ముందు ఎందుకు నిర్ణయించారో, ఏ policy పైననో అది ఎంతవరకు అవసరంగా వుంటుందో నాకు అర్థం కావడంలేదు. తరువాత మరొక area అనేది శ్రీకాకుళం జిల్లాలో ఏర్పాటుచేశారు. విశాఖపట్టణం. శ్రీకాకుళం మధ్య పరియాలాంటది. చీపురుపల్లి, భీమునిపట్టణం తాలూకాకో లేక బొబ్బిలి, విజయనగరం తాలూకాలకో వస్తుందని చెప్పారు. దీన్ని ఇప్పుడుతీసుకొనిపోయి ఇచ్చాపురంతాలూకాలోవేశారు. అది చాలా చిన్నతాలూకా, ఒరిస్సా bifurcation అయిన తరువాత కొద్దిగా మన రాష్ట్రంలోకి వచ్చిన ప్రాంతము, ఒక తాలూకా పేరుతో వున్నది గాని, దానిని ఒక Firka అనే చెప్పాలి, అక్కడ water scarcity ఏమాత్రం లేదు. అక్కడ irrigation విషయములో చేయవలసిన పని యేమీలేదు. scarcity area అనేది ఒకటి వున్నది. అది ఉద్దానము area లో యీ community projects development ఎంతవరకు ఉపయోగపడగలదో నాకు తెలియదు. అందులో యీ ఉద్దానము ఏరియా చాలా వెనుకబడిన ఏరియా. ఈ ఏరియాలో ఎంతవరకు ఈ projects ఉపయోగపడగలవో మంత్రిగారు చెబుతారని ఆశిస్తున్నాను. తరువాత Officersను వేయడములో రాజకీయాలకు సంబంధముగలవారిని వేయుడం మంచిదికాదు. రాజకీయాలకు అతీతమైన వారిని పెట్టుతామని మంత్రిగారు శెలవిచ్చారు. ఆ మోస్తరుగా యీ ఆఫీసర్లను వేయడములోకూడా పరిపాలనలో అనుభవముకలవారినైనా, ఏ గెజిటెడ్ ఆఫీసర్లనో, లేక తగినంతమంది దొరకకపోతే అట్టివారు డిపార్టుమెంటు నుంచి రిటైరు అయినవారినో వేయవచ్చును. ఇంకను High schools లోను, Colleges లోను అనుభవజ్ఞులనైనా వేయ

18th March 1954] [Sri G. C. Kondiah

ఆలాగుననే 50 ఖర్చులకు భరిస్తుందని, ప్రభుత్వముమీద ఆధారపడి, అందుకు ప్రభుత్వము పూనుకొంటుందని చాలాకాలం నిరీక్షించి, చాలా రోజులబట్టి యెదురుచూస్తున్న తమ వసతులు కల్గుతాయనే ఉద్దేశ్యంతో ప్రజలు ముందుకు వస్తున్నా, ఆలాగున వారు ప్రభుత్వముతో తమ అవసరాలను తీర్చుకొనుటకు సహకరిస్తున్నా, ప్రభుత్వము ఆ విషయంలో తగుశ్రద్ధ తీసుకొనకపోవడం చాలా విచారకరమైన విషయం.

ఇటువంటివి, నేను కొన్ని వుదాహరణలకు ఇప్పుడు యిస్తున్నాను. పెన్నలోవున్న ఒక కాలువక్రింద, ఆ కాలవనుండి ఒక చెరువు నీరు సప్లై అవుతున్నది. ఆ చెరువుక్రింద 500 యెకరాలు సాగుకు వారికి నీరు పారుదల అవుతున్నది. ఇప్పుడక్కడ water లేనందువల్ల ప్రభుత్వము దానికి నీటివసతి కల్పించకపోవడం చాల శోచనీయం. ఆ చెరువుకు దాని క్రింద 30 వేల రూపాయలు ఖర్చుపెట్టినా, అక్కడ ప్రజలు, రైతాంగం నీటివసతిలేక నష్టపడటం, అందుకు రైతాంగం ప్రజలు తోడ్పడుతామన్నప్పటికీ ప్రభుత్వం తగిన శ్రద్ధవహించకపోవడం చాలా శోచనీయం. ఒకసారి, ప్రభుత్వము Engineers ను పంపించటం జరిగింది. కాని లాభంలేకపోయింది. అటు పిమ్మట, యిదివరలో మెంబరుగా వున్నప్పుడు మన joint state లో వున్నప్పుడు, irrigation మంత్రిగారిని తీసుకుపోవటం జరిగింది. అప్పుడు ఆ రైతుల తరఫున, ప్రభుత్వానికి అయ్యే estimated ఖర్చులలో సగము ఖర్చు భరిస్తాము, ప్రభుత్వము సగము ఖర్చుపెట్టండి అని చెప్పి, పనిని పూర్తిచేయడానికి మేము సిద్ధంగా వున్నామని విజ్ఞప్తి ద్వారా తెలియజేసినప్పటికీ, అందులకు ప్రభుత్వము ముందుకు రాలేదు.

అదే రీతిగా కొన్ని పంచాయతీబోర్డు గ్రామాల్లో ప్రజలు స్కీములక్రింద సగము ఖర్చు labour, meterial రూపంలో భరిస్తామని ప్రభుత్వమునకు విజ్ఞప్తులు పంపించుకొంటే, అటువంటిది యిప్పటికిగూడా ప్రభుత్వము ముందుకు రాకపోవడం చాల శోచనీయము.

అయితే, యీనాడు development schemes దేశం అంతట నడిపిస్తామనీ ఒకవైపున చెబుతూ, ప్రజల ప్రోత్సాహమువున్నది అంటూ

18th March 1954] [Sri D. Sanjivayya

ఈ demand కు relavant గా వుందో లేదో అన్న విషయం మీరే నిర్ణయించాలని చెప్పి మిమ్ములను నేను కోరుతున్నాను.

Sri G. C. KONDAIAH:— వారు చెప్పినది నిజమని అనుకొంటున్నాను. వారు చెప్పినది సరే. వారు యిష్టం వచ్చినట్టుల community project ప్రాంతమనే కాకుండా దేశంలో ఎక్కడనుంచి వచ్చినాసరే, ఏవైపునుండి వచ్చినాసరే, అక్కడినుండి వచ్చిన తర్వాత ప్రభుత్వము యింత సహాయం యివ్వాలని నిశ్చయంచేసుకొన్నపుడు, అది community projects areas నుండి రానివ్వండి. రాకపోనివ్వండి, అటువంటి వైపున కూడా యీ community project areas ను develop చేయాలని, ప్రజల సహకారమును కేంద్రీకరించాలని, అందులకు ప్రభుత్వం పూనుకొంటుందని నేను ఆశిస్తున్నాను. అందుచేత, దానికీ, దీనికీ సంబంధం వుంటుందనే నేను భావిస్తున్నాను. అక్కడ ప్రజలకై నీటివసతులమీద ఖర్చుచేసే డబ్బు, యేకారణంచేతనో అక్కడ ఆఫీసర్లకే డబ్బు ఎక్కువగా అవుతున్నది. Projects కని ప్రత్యేకంగా reserve చేసిన డబ్బు అయినందువల్ల ప్రజలు వారి వుపయోగాలకు ప్రభుత్వంపై యీవిధంగా ఆధారపడివున్నారు. అటువంటి దానిని ప్రభుత్వము సరిదిద్దుకోకుండా, దానికై కేటాయించబడ్డ డబ్బును administrative purposes కొరకే ఖర్చుపెడితే, ఈ schemes వల్ల ప్రజలకు ఏమి వుపయోగం కల్గుతుంది? అందువల్ల, ఈ community projects వల్ల ప్రజలకు యేమాత్రమూ వుపయోగం చాలతక్కువ వుందని, అది కేవలం ప్రజలయొక్క డబ్బును దుబారాగా ఖర్చుచేయుటయేగాని, వేరొక ప్రయోజనము లేదని తెలియజేస్తూ, యికనైనా ప్రభుత్వం దీనికి సక్రమంగా ఖర్చుచేయాలని కోరుతూ. యింతటితో విరమిస్తున్నాను.

Sri G. SIVASANKARA REDDI:— Point of order, Sri, ఈ రోజు ఎజండాలో supplimentary demands for 1953-54 అని మాత్రమే ఉంది. కాని మనం ఇప్పుడు ఈ demands చర్చిస్తున్నాం. ఇది ఎలా సభవారు అధ్యక్షులు శలవిస్తారా?

Mr. CHAIRMAN: (Sri G. NAGABHUSHANAM). It may be decided afterwards, not now.

18th March 1954]

Sri K. RAMAYYA CHOWDARY:- అధ్యక్షా! నాకంటె ముందుగా గౌరవనీయులైన సభ్యులు మాట్లాడినప్పుడు గౌరవనీయులైన మంత్రిగారు ఇది నా డిమాండుకు సంబంధించినటువంటిది కాదని చెప్పారు. ఈ రోజున ప్రభుత్వం చేసేది ఏదిచూచినా ఒక ఓటి శబ్దం వినిపిస్తోంది. కాని గట్టి శబ్దం ఎక్కడా వినిపించడంలేదు. ఈ కమ్యూనిటి ప్రాజెక్టులు అనే పేరుమటుకు ఎంతో కమ్మగా ఆశగా వున్నాయి. కాని ఆ ఆచరణలో చూద్దామంటే నేతిబీరకాయ మాదిరిగా కనిపిస్తున్నది. మద్యపాన నిషేధం విషయం ఆలోచించితే ఇది చాలా మంచి చట్టం. ప్రతి మనుష్యుడు బాగుపడటానికి కల్పించ బడేదే. కాని ఆచరణలో పతనమయ్యేందుకు దారితీసేటట్టు కన్పిస్తున్నది. ఆలాగే యీ కమ్యూనిటీ ప్రాజెక్టు అనేది ఎంతో అభివృద్ధికి తోడ్పడేట్టు కన్పిస్తున్నది. కాబట్టి నేను ప్రత్యేకంగా ఆ మంత్రిగారిని కోరేదేమంటే పనులన్నీ కట్టుదిట్టంగా ప్రజా సహకారంతో ప్రజలు బాగుపడేట్టుచేయడానికి ప్రూనుకోమని చెప్తున్నాను. వీటిని ఇప్పుడు select చేసినంతవరకు చాలా ముఖ్యమైన ప్రదేశాలలోనే పెట్టారు. కాని ఇప్పుడు పెట్టిన ప్రదేశాలకంటే కూడా చాల వెనుకబడిన ప్రదేశాలు లేకపోలేదు. మా నెల్లూరుజిల్లాలోకూడ కనిగిరి, పొదిలి, దర్శి తాలూకాలు చాలా వెనుకబడి ఉన్నాయి. కాని నెల్లూరుజిల్లా అంటే చాలా పెద్దనాయకులు పుట్టిన ప్రదేశం పైగా విలువగల మైకా గనులుగల ప్రదేశం అంటారు. పైగా నెల్లూరుకు నెల్ అంటే ధాన్యం అని కూడా ఒక అర్థం చెప్పారు. ఈమధ్య శ్రీ త్రివేదిగారు ఏమనిచెప్పారంటే నెల్లూరంటే ఆంధ్రదేశాములోకి అభివృద్ధి చెందిన పట్నం అని చెప్పారు. కాని most backward and most developed areas కూడా ఉన్నాయి. ఇటువంటి backward తాలూకాలు చాల ఉన్నాయి. అందుచేత ఇటువంటి వికాశ కేంద్రాలు ఇంకా పెడుతుంటే ప్రజలు చాలా సంతోషిస్తారు. ఈ రోజున చేసుకోడానికి పనులు లేక ప్రజలు కృష్ణా, గోదావరి జిల్లాలకు పోతున్నారు. అందుచేత ఈ కమ్యూనిటీ ప్రాజక్టులను అక్కడ పెట్టడం ఎంతో అవసరం. ఆ వెనుకబడ్డ ప్రజల సహకారం తీసుకొని వాళ్ళకు ఒక రకమైన ఆశ కల్పించి మేము ఈపని చేస్తున్నాం అని వారికి చెప్పి ఆ విధంగా వారిని అభివృద్ధిలోనికి తీసుకొని రావడానికి ఎన్నో అవకాశాలున్నాయి. మాకు ఈ 3 తాలూకాలకు

సంబంధించి ఒక cattle farm అనేది ఉంది. పేరుకు cattle farm అనేది ఒకటి వుందే కాని దానిలో పనేమీ కన్పించడంలేదు. అందుచేత ఈ cattle farm అనే మాటను agriculture farm క్రింద convert చేసి నెలకో రెండు నెల్లకో లేక 4 నెల్లకో ఒకసారి నూతన పద్ధతులమీద వ్యవసాయాన్ని అభివృద్ధిచేసే విధానాలను నాళ్ళకు చెప్పి develop చేస్తే మేము అభివృద్ధిలోకివస్తాం అని చెపుతున్నాను. చింతల దేవులో ఉన్నటువంటి cattle farms ను community project area గా మార్చి డెవలప్ చేయాలని కోరుతున్నాను.

Sri A. NEELADRI RAO REDDI:— అధ్యక్షా! ఈ కమ్యూనిటీ ప్రాజెక్టుల డిమాండును బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్ప వలసిఉంది. మా ఇచ్ఛాపురం పేరుపెట్టి ఒక కమ్యూనిటి బ్లాకు యిచ్చి నందుకు గవర్నమెంటును నేను అభినందిస్తున్నాను. మిత్రులు పుండరీ కాక్షాచార్యులుగారికి ఇచ్ఛాపురానికి కమ్యూనిటీ ప్రాజెక్టుబ్లాకు ఎందుకు ఇచ్చారనే అనుమానం వచ్చింది. ఈ తాలూకాయందు వారికట్టి అసూయత ఎందుకో అక్కడవున్న ప్రదేశంలో ఇచ్ఛాపురం చాలా వెనుకబడ్డ ప్రదేశం అని అందరకు తెలుసు. అది ఒరిస్సా బార్డరులోఉంది. అది ఏ విషయంలోను అభివృద్ధి చెందలేదు. గనుక పుండరీకాక్షాచారి గారలు యిది గుర్తించవలసిందని నా కోరిక. ఒక కమ్యూనిటీ ప్రాజెక్టు ఇచ్చినందుకు ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. కాని దీన్ని అమలు జరపడంలో చాలాచిక్కులు ఉన్నాయి. అక్కడ వున్నవారందరు వెనుక బడ్డవారు కాబట్టి ఈ ½ వంతు కంట్రిబ్యూషన్ ఇవ్వడం చాలా కష్టము అవుతుంది. సరైనవారిని ప్రచారానికి నియమించి ఈ పనులు చేయించ మని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

Sri T. NAGI REDDI:— అధ్యక్షా! రామయ్యగారు మాట్లాడుతూ కమ్యూనిటీ ప్రాజెక్టులపేరు చాలా అద్భుతంగా ఉంది. అది ప్రారంభంలో చాలా ఆశాజనకంగా ఉంటుందని అనుకున్నాం తీరా చూచేప్పటికి అది చాలా నిరాశాజనకంగా ఉందని చెప్పారు. అసలు ఈ కమ్యూనిటీ ప్రాజెక్టులు ప్రారంభమై ఇది ఏదో గొప్ప విప్లవం తీసుకో రాబోతుందని దేశం మొత్తంమీద టాం టాం వేశారు.

Sri K. VARADACHARI:— ఇందాకా డబ్బా కొట్టుకోవడం అంటే unparliamentary అని అన్నారు. ఇప్పుడు తారంగం అనేది బాగుందా?

Sri T. NAGI REDDI:— అది ఎలా అర్థం చేసుకుంటే అలా వస్తుంది.

రేడియోలన్నీ కూడా దాన్ని తప్ప మరొకదాన్ని గురించి ఆరోజుల్లో మాట్లాడలేదు. పత్రికలు అన్నికూడా నిండిపోయాయి, అందరు అనుకొన్నది ఏమంటే ప్రభుత్వం ఈ కమ్యూనిటీ ప్రాజెక్టులు అనేదేదో ఒక కొత్తదానిని కనుగొన్నది అనుకొన్నారు. ఏ ఆరు నెల్లలోనో, 4 నెల్లలోనో ఈ కమ్యూనిటీ ప్రాజెక్టు పెట్టినచోట బ్రహ్మాండమైన మార్పులు కలుగుతాయని, కలుగబోతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో కలిగింది. అమెరికావారు ప్రచారంలో సిద్ధహస్తులనేవారు వాళ్ళ టెక్నికల్ ఎయిడ్ తో ప్రారంభమైన కమ్యూనిటీ ప్రాజెక్టులు అనేది ప్రచారంలోనే నిలచి పోయాయనే విషయాన్ని ప్రభుత్వం చాలా జాగ్రత్తగా గమనించాలి.

ఈ కమ్యూనిటీ ప్రాజెక్టులు ఎందుకు ప్రారంభించారో బడ్జెటు మెమోరాండంలో వ్రాస్తూ The purpose of the community development projects is to secure for the people covered by each project area the right to live.

'Right to live' అనే మాటలు ప్రభుత్వంవారు inverted comas లో పెట్టి capital letter తో ప్రారంభించారు. 'Right to live అన్నదే మన దేశాన్ని ఆవరించుకున్న పెద్ద సమస్య. ప్రతి వాడూ సక్రమమైన సమానావకాశాలున్న జీవితాన్ని అనుభవించడానికి కావలసిన సమాజ నిర్మాణమే ఈకమ్యూనిటీ ప్రాజెక్టుల ఆశయమని చెప్పారు. ఆశయాలు చెప్పడం చాలాసులభం. ఇప్పటికి ఒక సంవత్సరం అయిన తర్వాత కమ్యూనిటీ ప్రాజెక్టులు యేర్పరచిన ప్రదేశాలలో ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు యిచ్చారో, తిండిలేని వాళ్ళకు తిండి కల్పించారో, పని చేసి ఉత్పత్తి చేసిన సరుకులను అమ్మించగలిగారో ప్రజల కొనుగోలు శక్తి ఎంతవరకు అభివృద్ధి చెయ్యగలిగారో వాటికి

ఈ కమ్యూనిటీ ప్రాజెక్టులు ఏమాత్రం తోడ్పడగలిగాయో లెక్కలు తయారుచేసి ప్రభుత్వం యివ్వలేదు. అక్కడ ఒక బావి త్రవ్వించామని, ఇక్కడ ఒక రోడ్డు వేయించామని, మరొక చోట ఆసుపత్రి రిపేరు చేయించామని వ్రాసుకున్నారు. ఒక చోట ఒకబావి పాడైపోతే కమ్యూనిటీ ప్రాజెక్టువాళ్లు తమ పేర వ్రాయించుకుని కొన్ని రిపేర్లుచేసి దానిని మేమే త్రవ్వించామని ఒక రిపోర్టు తయారుచేశారు. ఎక్కడో వున్న దేవాలయానికి అక్కడక్కడ కొంత సిమెంటు పూసి అక్కడ పెద్ద developmet చేశామంటున్నారు. ఇటువంటి పనులవల్ల వీరు ప్రజలలో ప్రభుత్వ డెవలెప్‌మెంటు స్కీములు ఇట్లాగే వుంటాయనే సంగతిని డెవలెప్ చేస్తున్నారు.

ప్రభుత్వానికి డిపార్టుమెంట్లు చాలా వున్నాయి. Demands for grants చూస్తే గ్రామాలకుగాను ఎంత ఖర్చుపెడుతున్నారో కనపడు తుంది Rural welfare, Harijan welfare, Village reconstruction అని కొత్త కొత్త డిపార్టుమెంటు వచ్చాయి. ఈ మూడింటికి అయేఖర్చులు తీసిచూస్తే ఈప్రభుత్వం గ్రామాలలో ప్రజాసామాన్యాని కని ఖర్చుపెట్టే పద్దులు ప్రతి డిపార్టుమెంటులోను దిక్కులేనన్ని కనిపి స్తాయి. ఏదిచూచినా పల్లెలుపల్లెలు అని తప్పితే మరొకటి కనిపించదు. Rural welfare Department ఏమిచేస్తున్నదీ, Harijan welfare Department ఏమిచేస్తున్నదీ, Rural Reconstruction Department ఏమిచేస్తున్నదీ community projects Department ఏమి చేస్తున్నదీ యెవరికితెలియదు. ఇవి వేరువేరుగా ఏమీచెయ్యడంలేదుగాని జీతాలుమాత్రం వేరువేరుగాతీసుకుంటున్నారు. ఎన్ని ఎక్కువడిపార్టుమెంట్లు పెడితే ప్రజలంత ఎక్కువ అభివృద్ధి పొందుతున్నారని ప్రభుత్వం అనుకుం టోంది. మనమంత్రులు కొత్తగా వచ్చినప్పుడు వీటిఅభివృద్ధి ఎంతవరకు అయిందో చూడడానికి వారానికొకసారి గ్రామాలకు పోతూవుండేవారు.

The Hon. Sri D. SANJIVAYYAA:—వాటిని అభివృద్ధి చేద్దామనే ఆశతోనే పోయాముగాని అవి అంతకుముందు అభివృద్ధి ఎంతవరకు అయ్యాయో చూడటానికికాదు.

[18th March 1954

Sri T. NAGI REDDI:— కమ్యూనిటీ ప్రాజెక్టులద్వారా గ్రామాలు ఎంతో అభివృద్ధిఅవుతాయని సిద్ధాంతీకరించారని నేను మొదటే చెప్పాను. బ్రహ్మాండమైన ప్రచారసాధనాలతో కాంగ్రెస్‌ప్రభుత్వ ఎలుకను పట్టిన సామెతగా వుంది ఈ కమ్యూనిటీ ప్రాజెక్టు విషయం. అయితే ఇవి అసలు ఏమీ చేయడంలేదా అని ప్రశ్నించవచ్చు. దానికి peculiarity లేదా అనవచ్చు. వుంది దానికి రెండు peculiarities వున్నాయి. (1) తమకు అనుకూలంగా వుండేవాళ్ళకు కొత్తగా ఎన్నికలు అయిపోయాక పాత పద్ధతులద్వారా సహాయము చెయ్యడం మానేశారు. యెన్నికలకు పూర్వం మేము అప్పుడప్పుడు స్వతంత్ర పోరాటంలో ఆ పనిచేశాము, ఈ పనిచేశాము, మాకు ఏదోవిధంగా భూములివ్వాలి, అదివ్వాలి, ఇదివ్వాలి అని వుండేది. కొత్తఎన్నికలు అయ్యాక ఈ పద్ధతిని రద్దు చేసింది. దానికి కారణం ఈ వైపుకు మాలాంటివాళ్ళువచ్చి విమర్శిస్తారని కాబోలు. శ్రీ రాజగోపాలాచారి గారు క్రొత్తపథకాన్ని ఆలోచించి ఆలోచించి community development projects పథకము పెట్టారు. వాటిలో నిరుద్యోగులైన తమ పార్టీవారికి కొన్ని వుద్యోగాలిచ్చిన విషయం మంత్రిగారికి తెలియక పోలేదు.

Sri K. VARADA CHARY:—యెన్నికలలో ఓడిపోయిన వాళ్ళను ... ...

Sri T. NAGI REDDI:— అవును. అటువంటి వాళ్ళకుకూడా యిచ్చారు. శ్రీవరదాచారిగారి భయం తానుకూడా ఓడిపోతానేమోనని ఈ community development projectఒకరకమైన community ని develop చేశాయి. అదిఏమంటే ఈ దినం ప్రజలలో పలుకుబడి పోయినవాళ్ళు ప్రభుత్వపక్షంవాళ్ళు వీటిని ఆక్రమించుకున్నారు. ఈ సంగతి అందరికి తెలుసు. మనకి technical aid ఎప్పుడు కావాలి. ఒక development project కట్టుకోడానికి మనకి technical expert కావాలి. కాని ఈ community development projects కు మనదేశంలో వీటికి experts దొరకలేదట పాపం. అమెరికా నుంచి తెచ్చుకున్నారు. అమెరికా దేశం ఏయే దేశాలలో

technical aid పేరుతో అసలు పెడితే ఆయా దేశాలలో అంతకుముందు ఉన్న అభివృద్ధిని అరికట్టడానికి పూనుకుంది. అది అడుగుపెట్టిన ప్రతిదేశము ఒక మిలిటరీ కేంద్రముగా తయారయింది. ప్రపంచములో అమెరికాకువున్నన్ని మిలటరీ కేంద్రాలు మరే దేశానికి లేవు. ఆదేశం మనగ్రామాలకు అభివృద్ధిచెయ్యడానికి technical aid యిస్తుందిట! గాంధీగారి నాయకత్వంక్రింద పనిచేసి గ్రామాభివృద్ధి పథకాలను అమలుచేసుకోలేక వాటిని అమెరికా వాళ్ళ నాయకత్వంలో పెట్టి అమెరికానుంచి technicians ను పిలిపించుకుంటున్నారంటే చాలా హాస్యాస్పదము. మనదేశం ప్రక్కను జరుగుతున్న పరిస్థితుల దృష్ట్యా మన గ్రామాలలో వారిని తిరగనివ్వడంవల్ల మన గ్రామాలలో ప్రజా వ్యతిరేకతను రెచ్చగొట్టడము జరుగుతోంది. అదిఏమాత్రము మంచిది కాదు. అమెరికావాండ్లు దేశంలో tour చేస్తున్నారు. కృష్ణాజిల్లాలో కొంతమంది అమెరికావాళ్ళు ఒక గ్రామానికివెళ్ళి community projects ను గురించి ఇతరత్రా ఉపన్యాసలివ్వడంలో 'అమెరికా అంటే మీరు తెలుసా, అక్కడ ప్రజలు అట్లావుంటారు, ఇట్లావుంటారు— మీ పున్నయ్య మాకు ద్రోహం చేస్తున్నాడని మీకు తెలుసా? ఈ విధంగా ప్రారంభించారు. అమెరికా దేశస్థులకు ఇక్కడి ప్రజాదృష్టిమీాస్తే వాళ్ళ భయం. ఇంకొకచోట ఒక స్త్రీ "ఇదంతా ఎవరు కట్టించారో తెలుసా" అని ప్రజలను అడిగిందట. ఇది ఫలానావారు కట్టించారని ఆయనపేరు చెప్పారట ప్రజలు. ఆమెకు అందుమీాదట కోపమువచ్చి "ఇది అమెరికా వాళ్లు కట్టించారని మీరు చెప్పలేదా అని అక్కడి ఆయనను దబాయించిందట. ఈ విధమైన అధికారం అమెరికా చలాయించడానికి community development projects ఉపయోగపడుతున్నాయి. 'Right to live' అని ప్రభుత్వము చెప్పుకునే విషయం అందులో యే మాత్రమూలేదు. వీటిని అమలుపెట్టిన ప్రదేశాలలో వీటిద్వారా ప్రజలలో కలిగిన మార్పేమిటి? 'Right to live' అన్నదానికి ఎటువంటి అధికారం వారికి వచ్చింది?

ఈ community development projects కు ఎన్నికలలో ఓడిపోయినవారిని పెద్దపెద్ద జీతాలిచ్చి వాని నిర్వహణాధికారులుగా నియ

Sri T. Nagi Reddi] [18th March 1954

ఉన్నారు. వారికోసమే ఈ community development schemes ఏర్పాటు చేయబడ్డాయా అన్నట్లుంది. వాటివల్ల ఎన్నికలలో ఓడిపోయిన కాంగ్రెసువారు మాత్రమే లాభం పొందుతున్నారు. ఇపుడు మనదేశంలో community development అని, National development అని, Firka development అనిలన్నిఉన్నాయి. అవన్నీ ఇలా విడివిడిగా ఉండడంవల్ల హెచ్చు ఖర్చు అవుతున్నది. వాటి మధ్య co-ordination ఉండడంలేదు. అనే యిబ్బందులు కలుగుతున్నాయి. అందుచేత వాటినన్నింటిని కలిపినట్లయితే అంత ఖర్చు ఉండదు. చివరకు ఇవన్నీ సరిగా నడవక, రద్దుచేయవలసి వస్తుందేమో! అని ప్రభుత్వానికి గుర్తుచేస్తున్నాను. ఈ schemes అన్నింటిని కలిపి, వీటికి వేర్వేరుగా కొంత ఖర్చును కేటాయించినట్లయితే అభివృద్ధి పనులు సక్రమంగా జరుగుతాయి, అన్నిటి కలిపితే వాటి నిర్వహణను విడివిడిగా అయ్యేఖర్చు తగ్గుతుంది. ఇవన్ని విడివిడిగా ఉండటంవల్ల, [illegible] అభివృద్ధి పథకములలోని పని జరగక చివరకు రద్దుకావలసి [illegible] వీటిని రద్దు కానిచ్చి, ప్రభుత్వాన్నికూడా రద్దుచేసుకోవలసి, హెచ్చరికచేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను,

Mr. Speaker reserved the chair.

The Hon. Sri D. SANJIVAIAH: - అధ్యక్షా, ఈ demand మీద దాదాపు 12 మంది గౌరవనీయ సభ్యులు చర్చలో పాల్గొన్నారు. వారంతా చాలా ప్రయోజనకరమైన, చాలా విలువైన సూచనలను చేశారు. ఆ సూచనలను ఆచరణలో పెట్టడానికి మేము ప్రయత్నిస్తాము. ఆ సూచనల ప్రకారం అన్ని యేర్పాట్లు చేస్తాము community project లను నడిపే విషయంలో ఇప్పటికంటే కొన్ని కావలసిన మార్పులు, కొన్ని ఏర్పాట్లు చేస్తామని మొదట హామీ యిస్తున్నాను. ముఖ్యంగా ఎన్నికలలో ఓడిపోయిన కాంగ్రెసువారినే ఈ community projects లో director లుగా వేసి, వారినే నిర్వహణాధికారిగా నియమించుచున్నారు. ఎన్నికల్లో ఓడిపోయినవారి కొరకే ఈ community development schems కల్పించబడ్డాయి. అన్నట్లుగా వుందని ప్రతిపక్షనాయకులు చెప్పారు. ఇకముందు వారిని

Sri D. Sanjivayya] [18 March 1954

4. Four acres of land for [illegible] Company gifted by Sri R. V. Subba Rao of Rayavaram valued at Rs. 10,000.

Rent-free buildings: There are 13 rent-free buildings for location of the 3 veterinary aid centres, one primary health centre and 9 maternity centres.

Contribution by the villagers and the local bodies for Valluru Subhadrapuram Road Rs. 18,408.

Villagers' contribution for the purchase of medicines for the Veterinary Aid Centres .... Rs. 1,253.

Contribution by the people for the Thulyabhaga Lift Irrigation Cooperative Society Rs. 72,000.

Contribution by the people for the Biccavolu Lingala Tank Lift Irrigation scheme Rs. 23,500

Contribution by the people for Filter-point tube wells (95) @ Rs. 500 each. (Each well is expected to irrigate Ac. 150-0) Rs. 47,500.

The villagers of Chelluru promised to contribute Rs. 45,000 for the construction of a bridge over the Coringa Canal at Chelluru.

K. C. Canal Project:

1. Communications: Out of the total cost of Rs. 59,105-5-0 towards roads, people have contributed Rs. 25,000.

2. Recreation Centres: Rs. 500 entirely borne by the people.

3. Social Education including - recreation: People's contribution Rs. 200.

Yalur Hospital total	Rs. 45,000
Public contribution	Rs. 30,000

తరువాత K. C. Canal ప్రాంతంలో యింకా కొన్ని community development blocks ను హెచ్చించిన తరువాత కొన్ని public contribution లను చదివి వినిపించుతాను.

Sri T. NAGI REDDI:— (Point of information) ఇవన్నీ డబ్బురూపకంలో యిస్తున్నారా? లేక labour రూపకంగా వచ్చిందా?

The Hon. Sri D. SANJIVAIAH:— డబ్బు రూపకంలో వచ్చింది. యాలూరు Hospital కు 45 thousand రూపాయలు ఖర్చు చేసి కట్టినారు. దానికి public contribution 35 thousand rupees. ఈ విధంగా దీనికి ప్రజాసహకారం లభిస్తోంది. మొదటి సంవత్సరంలో ఈ కార్యక్రమంక్రింద పనులు సాగా జరగలేదు. మొత్తం ఈ కార్యక్రమం 3 సంవత్సరాలలో జరగవలసియున్నది. ఈ 3 సంవత్సరాలలో ఈ community development ఎక్కడెక్కడ ఏఏ స్కీములు తీసుకోవాలి అనే దానికి ఆ స్కీములకు గవర్నమెంటు sanction కావలసియుంటుంది. సామర్లకోటలోని community development scheme మన ఆంధ్రరాష్ట్రం partition కుముందే అనగా, September నెలలో sanction చేయబడింది. నంద్యాల స్కీము December నెలలో sanction అయినది. పనులు జరుగుతున్నాయి. వచ్చే సంవత్సరానికల్లా చాల అధికంగాపనులు, మనం అనుకున్నదానికంటే ఎక్కువగా పనులు చేయగలమని నేను అనుకుంటున్నాను. 65+65,—130 లక్షలు మనం మనరాష్ట్రంలో ఖర్చు పెట్టవలసి వస్తుంది. అందులో 36 లక్షలు యిప్పటివరకు ఖర్చయింది. మొత్తంమీాద మన రాష్ట్రంలో ఈ community development కార్యక్రమం చాలా బాగా సాగుతుంది. మన దేశంలో దేనికి ఇది మాత్రం ఉండదు అని నేను మనవి చేస్తున్నాను. తరువాత అమెరికా సహాయం గురించి, నాకు తెలియదు. అది Central Government కి సంబంధించింది. వారే American Experts ను ఇచ్చుటకి పంపడం జరిగింది. నిజంగా వారు ఏపనికోసమై రప్పించబడ్డారో, ఆ పని చేసుకొనిపోవాలి కాని, వారు దుష్ప్రచారం చేస్తేమాత్రం అది బాగాలేదు. అందుచేత ఈ విషయమై మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర

Sri D. Sanjivayya] [18th March 1954

ప్రభుత్వానికి ఈవిషయాన్ని తెలియజేయవచ్చు. ... వారిపై చర్యతీసుకుంటారు. వాళ్లు చేయవలసి ... అవసర మైన ప్రచారంచేస్తే అది అనవసరమైన ... ప్రసంగం అంటారు. ఈ విషయాన్ని మనం భారత ప్రభుత్వానికి తెలియజేస్తే వారు ... టానికి తగు ఏర్పాటు చేస్తారు. ఆ పనిచేస్తూ ... చేయవలసియున్నది. ఆ పనిచేసే ... త్నము చేస్తారు. ఈ community development ... అన్ని పనులు సక్రమంగా ... ప్రయత్నించి ... మీరంతా ఈ demand పై cut motions ను withdraw చేసు కొని ఈ demand ను బలపర్చవలసినదిగా కోరుతూ విరమిస్తున్నాను.

Mr. SPEAKER:— The question is:

To reduce the allotment of Rs. 36,15,200 under Demand No. XXXII–Community Development Projects by Rs. 100.

The motion was lost.

Mr. SPEAKER:— The question is:

That Government be granted a sum not exceeding Rs. 36,15,200 under Demand XXXII – Community Development Projects.

The motion was carried and the Grant was made.

Sri C. V. K. Rao:—On a point of order.

ఇక్కడ Demands for grants for further expenditure and details of supplimental grant అని ... 1954 second half year కు సంబంధించిన subject ఇప్పుడు రావలసి యున్నది. అట్లా కాకుండా మరొకా demand తీసుకురావడం జరిగింది. ఇది ఎట్లా సమర్థనీయమో ఆర్థికమంత్రిగారు చెప్పగలరని కోరుచున్నాను.

Mr. SPEAKER: — For the sake of convenience, as one Demand was ... debated yesterday, it was continued to-day immediately after Question hour. Now, the Hon. Finance Minister will move his motion.

II. SUPPLEMENTARY DEMANDS FOR 1953-54.

The Hon. Sri T. VISWANATHAM:— Mr. Speaker, Sir,

(I present the Supplementary Demands for 1953-54)

DEMAND No. XXI Industries.

The Hon. Sri S. B. P. PATTABHI RAMARAO:— Sir, On the recommendation of the Governor, I move:

"That the Government be granted a sum not exceeding Rs. 50,41,200, under Demand XXI-Industries".

ఈ demand ను move చేస్తూ కొన్నివిషయాలు సంగ్రహంగా industries గురించి చెప్పదలచుకున్నాను. మన దేశంలో వ్యవసాయమే పెద్ద industry అని అందరికి తెలిసిన సంగతే. వ్యవసాయమే కాకుండా పరిశ్రమలుకూడా అభివృద్ధి అయినవంటే ఏ ప్రదేశంలోనైనా ఆర్థికంగా కొంతవరకు మంచి కలుగుతుంది. ఆనాడే ఆ ప్రదేశం ముందుకు వెళ్ళినట్లు లెఖలోకి వస్తుంది. ఈ ప్రభుత్వం పాలసీకూడా industries department ను organise చేసి పారిశ్రామికంగా వెనుకబడిన మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకురావలనే అభిప్రాయంతోనే ఏర్పాట్లు చేస్తున్నాము. ఈ department కు ఒక డైరెక్టరును వేసాము. ఆయన క్రింద ఒక department నడుస్తుంది. సాధ్యమైనంత తొందరలోనే రాష్ట్రంలో పరిశ్రమలను అభివృద్ధి చేయాలనే మేమూ ఆశిస్తున్నాము. మన రాష్ట్రంలో వృత్తి వ్యవసాయం అయినప్పటికి, పారిశ్రామికంగా మనం వృద్ధిచెంది ఇతర రాష్ట్రాలతోబాటు సమాన స్థాయికివచ్చే అవకాశాలు హెచ్చుగానే వున్నాయనే నమ్మకం ప్రభుత్వానికివుంది. మన రాష్ట్ర ఖనిజ సంపత్తిని తనిఖీచేసి, ఏ ఏ ఖనిజాలు హెచ్చుగా వున్నవో తెలుసుకోడానికి ఇండియాగవర్నమెంటువారిచేత Geological survey చేయించడానికి ఏర్పాట్లు చేస్తున్నాము. ఆంధ్ర విశ్వ విద్యాలయంలో భూగర్భశాస్త్రం ఎక్కువ అభివృద్ధి చెందివున్నది. అక్కడ వుండే ప్రొఫెసర్లు, విద్యార్థుల సహాయం తీసుకుని, పరీక్షలు చేయించి, కొన్ని results ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నాము. అయితే తనకు

Sri S. B. P. Pattabhi Ramarao] [18th March 1954

దానుగా పరిశ్రమలను ప్రారంభించి private enterprise తో competition చేసే స్థితిలో ఆర్థికంగా కాని, technical గా గాని ప్రభుత్వము లేదు. అయితే కొన్ని పరిశ్రమలను ప్రజలు సక్రమంగా నడపలేని కారణంవల్ల ప్రభుత్వం నడుపుతోంది. రాజమండ్రి పేపరుమిల్లు, గూడూరు సిరమిక్ ఫ్యాక్టరీ అట్లాంటివి. పరిశ్రమలను అభివృద్ధి చేయాలంటే మనకు technical personel ముఖ్యంగా అవసరం. అందుకోసము రెండు poly technical institutions నడుపుతున్నాము. ఈ రెండు మనకు ఉమ్మడి రాష్ట్రంనుంచి విడిపోయేటప్పుడు మన వాటాకు వచ్చినాయి. వుయ్యూరులో ఒకటి, కాకినాడలో ఒకటి వున్నాయి. కాకినాడ లో నడిపేదానికి industrial school section కూడా attach చేసినాము. కొంతమంది విద్యార్థులకు technical education నేర్చుకొనే నిమిత్తం స్కాలర్ షిప్పులు కూడా యిచ్చినాము. Provincial Broad Casting System లో తర్ఫీదు యివ్వడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాతి ప్రదేశంలో నూతులు త్రవ్వడానికి ఉపయోగించే blashing unit ఒకటి ఉన్నది, ముఖ్యంగా రెండు సూచనలమీద Industries department నడుస్తోంది. ఒకటి direction; రెండవది district executive establishment. డైరెక్టరు ఒకాయనవున్నాడు.

ఆయనకాక వేరే Joint Director ఒకాయన వున్నాడు. ఆయన Poly technic institutions, industrial and engineering section ఆయన చూస్తాడు. ఈ యిద్దరు ఆఫీసర్లు పైనవుంటే వారిక్రింద గెజిటెడ్. నాన్ గెజిటెడ్ ఉద్యోగస్తులు పనిచేస్తున్నారు. రాజమండ్రి పేపరుమిల్లులో ప్రస్తుతం unbleached paper తయారు అవుతోంది. దానిని తెలుపుజేయడానికి అవసరమైన machinary కొనడానికి ఏర్పాట్లు జరిగినాయి. Orders place చేస్తున్నాము. సిరమిక్ ఫ్యాక్టరీ ఇపుడు చక్కటివస్తువులను తయారుచేస్తోంది. ఇంకా improve చేస్తే నేకాని మార్కెట్టులో competition కు నిలబడలేము. ఖర్చు అవకుండా నిలవగా వుండిపోయింది కొంతసరకు. వీటికి marketing side కూడా యోచనచేస్తున్నాము. ఇంతవరకు heavy industries గురించి చెప్పాను, కొన్ని cottage industries కూడా వున్నాయి. కాళహస్తిలో గాజులు, పూసలు తయారుచేసే ఫ్యాక్టరీ ఒకటి వున్నది. అది

కూడా బాగానే నడుస్తోంది. గూడూరులో Glass black industry ఒకటివున్నది.

గూడూరులో glass black తయారుచేయడానికి అవకాశంవుంది. Aid to Industries విధానంక్రింద ప్రైవేటు వ్యక్తులకు సహాయం ప్రభుత్వం చేస్తుంది. మన ఆంధ్రలో పోలిటెక్నిక్కులు చాలాబాగా పని చేస్తున్నవి. కొంతమంది విద్యార్థులకు స్టయిఫండ్సు, స్కాలరు షిప్పులు, ప్రభుత్వం యిస్తున్నది.

ఇక గృహపరిశ్రమలు (cottage industries) అనగా టానింగు బొమ్మలు, పాటరా, కార్పెంట్రీ, హేండుమేడు పేపరు, మొదలైన వాటికి స్టయిఫండ్సు ఇచ్చి విద్యార్థులను తయారు చేస్తున్నాము.

ఇదిగాక ఇంటెన్సివ్, ఎక్స్టెన్సివ్ ఖాది పరిశ్రమలను నడుపుతున్నాము. 4 ఇంటెన్సివ్ 10 ఎక్స్టెన్సివ్ సెంటరులు నడుపుతున్నాము. అన్నివిధముల గృహపరిశ్రమలకు తగినంత ప్రాధాన్యము ఇస్తున్నాము.

చేనేతవారికి ప్రోత్సాహము ఇస్తున్నసంగతి సభ్యులకు తెలిసిన విషయమే. నేను ఎక్కువగా చెప్పవలసినదిలేదు.

సెరికల్చరు (పట్టుపురుగులు) పరిశ్రమకు కూడా ప్రోత్సాహము యిస్తున్నాము.- వివరములులేవు కొన్ని ప్రదేశాలలో మాత్రంవుంది. ఐక్య మద్రాసు రాష్ట్రంలో వుండగా వున్నవి కంటిన్యూ చేస్తున్నాము. ఆయిలు టెక్నికలు ఇన్స్టిట్యూటు అనంతపురంలో పనిచేస్తున్నది. తగినంత మిషనరీలేదు. ఉన్నదానితో పనిచేస్తున్నాము. ఎంతమంది స్టూడెంట్సువున్నారో నేను సరిగా చెప్పలేను. మనకు వుపయోగం ఎంత వరకు వుంటుందంటే చెప్పలేము. ఆనర్సుకోర్సులో 5, 10 మంది కంటే ఎక్కువ వుండరుగాని నిపుణులను తయారుచేస్తున్నామన్నమాట. స్పెషలైజు చేస్తున్నాడన్నమాట. కాబట్టి ఖర్చు యింత అయిందన్న సంగతి మనము చూడవలసినదికాదు. ఎంతవరకు ఆంధ్రులకు వుపయోగముగా ఉంటుందో చూస్తున్నాము. క్రొత్తరాష్ట్రము వచ్చినప్పుడు పరిశ్రమల అభివృద్ధికిగాను ప్రత్యేక డైరెక్టరును వేసి పనిచేస్తున్నాము. కాబట్టి

ఈ డిమాండు క్రింద కోరబడిన 50 లక్షల 41 వేల 200 వందల రూపాయలు అంత హెచ్చుమొత్తముకాదు కూడాను. ఏకగ్రీవముగా ఆమోదిస్తారని కోరుచున్నాను.

Mr. SPEAKER:—The motion is:

That Government be granted a sum not exceeding Rs. 50,41,200 under Demand XXI-Industries.

Among the cut motions given notice of, I am taking the cut motion of Sri Pragada Kotaiah. He will move his cut motion and initiate the debate. The other cut motions shall be deemed to have been moved. I shall fix the time of each member afterwards.

Sri PRAGADA KOTAIAH:— Mr. Speaker, Sir, I beg to move ;

To reduce the allotment of Rs. 50,41,200 under Demand XXI – Industries by Rs. 100..

Sri P. KOTAYYA:— అధ్యక్షా, నా పేరుతో వున్నటువంటి కటుమోషను నేను ప్రతిపాదిస్తున్నాను. ముఖ్యముగా సమంత్రిగారు చాలా క్లుప్తముగా ఆంధ్రదేశముయొక్క పారిశ్రామిక విధానము గురించి చెప్పారు. గాని వారి విధానము స్పష్టముగా చెప్పలేదు అని మాత్రము మనవిచేస్తున్నాను. అందుచేత నేడు ఆంధ్రదేశములో ఏఏ పరిశ్రమలను ఏవిధముగా అభివృద్ధి చేస్తారన్న విషయము స్పష్టముగా చెప్పలేదు. ఎందుచేతనంటే ఇంతకుముందు ప్రశ్నల కాలంలో నేను ఒక ప్రశ్న వేస్తే వారు తప్పుకొని సమాధానము చెప్పారు. గ్రామాలలో ప్రజలకు వృత్తి కల్పించే పరిశ్రమలను వృద్ధిచెయ్యడంలేదు. ప్రభుత్వం పెద్ద పరిశ్రమలకు మాత్రం ప్రోత్సాహం ఇస్తున్నదని అంటే "దీనికి ఇది", "దానికి అది" అని మంత్రిగారు శలవిచ్చారు. ఈ వాదం ఈ ప్రభుత్వం మాత్రమేకాదు, కేంద్ర ప్రభుత్వంకూడా చెబుతున్నది. దీనిని ఆపవలసిందని నేను మనవి చేస్తున్నాను. ఆంధ్రదేశములోవున్న గ్రామ పరిశ్రమలను వృద్ధిపరచి ఆ ప్రజలకు వృత్తికల్పించవలెను. సిగరెట్టులు, బీడీలు, రేడియోలు, కలాలు, పెన్సిళ్ళు, సోడా ఆష్, ఇనుము, పంచదార మొదలైన వాటినిగురించి

ఒకటి రెండు విషయాలు నేనుచెబుతాను. సోడాఆషు రంగులకు రసాయనాలకు ఉపయోగ పడుతోంది. ఇండియా ప్రభుత్వం వుప్పుపన్ను తీసివేసిన తరువాత అనేక ప్రాంతాల్లో వుప్పు పండించుతున్నారు. ఈ సోడా ఆషుకు ఉప్పు ముడివస్తువుగా వుపయోగిస్తుంది. చీరాల ప్రాంతాలలో ఉప్పు ఎక్కువగా తయారు అగుతోంది. అక్కడ సోడాఆషు ఫ్యాక్టరి నిర్మించాలని కోరుచున్నాను.

జిప్సము కూడా కావలసినంత తయారుచెయ్యడానికి అవకాశములు వున్నాయి. సోడాఆషు యిప్పుడు విదేశాలనుండి వస్తుంది. అద్దకాలకు, చలవ పరిశ్రమలలో కోట్లకొలది రూపాయల సోడాఆషు ఉపయోగపడుతుంది. ఈ విషయములో ఆంధ్ర ప్రభుత్వం శ్రద్ధ తీసుకో వలయును.

సోపులు, టాయిలెటు వస్తువుల, విషయములో మనకు ఏమి మిగల లేదు. కేరళ ఫ్యాక్టరీ మద్రాసులో వుండిపోయినది. సోపులకు కొన్ని లక్షల రూపాయలు ప్రజలు ఖర్చు పెడుతున్నారు. అన్నిటికి పెట్టు బడి దారులు ముందుకు రాకుండా వున్నారనడం సబబుకాదు.

ఆలాగే రంగులు రసాయనాల గురించి ప్రస్తుతం అమెరికా ఇంగ్లండుల నుండి తెప్పించుకొను చున్నాము. I. C. I. కంపెనీకి యీసొమ్ము పోతున్నది, జర్మనీకూడా సప్లయిచేస్తున్నది దేశం మొత్తము మీద ఎన్ని కోట్లరూపాయలు రంగులు దిగుమతి చేస్తున్నామో చెప్పలేము. ఆంధ్రలో 10, 12 కోట్ల రూపాయలు సరకు దిగుమతి అగుచున్నది. ఎరువులు, రసాయినాలు గురించి భారతప్రభుత్వం శ్రద్ధతీసుకొంటుంది. చేనేతవారికి కావలసిన రంగుల గురించి, తగుశ్రద్ధ తీసుకోలేదు. మిల్లు గుడ్డల సెస్సు ఫండులోనుంచి అయినా డబ్బు తీసుకొని ఈపరిశ్రమను స్థాపించుటకు ప్రభుత్వం ప్రయత్నం చెయ్యవలయును. మద్రాసు రాష్ట్రములో వుండగా ఈ విషయమై చేసిన ప్రయత్నం ఫలించలేదు.

పోతే యిప్పుడు ఏవో గృహపరిశ్రమల గురించి చెప్పారు. Director of Industries అన్ని పరిశ్రమలను చూస్తూవుంటారన్నారు. వారు ముఖ్యంగా భారీ పరిశ్రమలకుగాను నియమించబడినందున కుటీర పరిశ్రమలను బాగుగా చూస్తారని భావించడానికి వీలులేదు. పెట్టుబడి దార్లు, కోటీశ్వర్లు, నడిపే భారీ పరిశ్రమల అభివృద్ధికే చూస్తాడు కాని.

Sri Pragada Kotaiah] [18th March 1954

కుటీర పరిశ్రమల అభివృద్ధికి Director of Industries ఎప్పుడు పాటు పడడు. ప్రత్యేకముగా కోటీశ్వరుల లాభాలకొరకు కాకుండా కుటీర పరిశ్రమల అభివృద్ధిచేసినట్లయితే దేశములో నిరుద్యోగమును కొంతవరకు తొలగించడానికి వీలుంటుంది. కుటీర పరిశ్రమల అభివృద్ధికిగాను, ప్రత్యేకముగా ఒక Director of Cottage Industries ను ఎందుకు appoint చేయలేదు? భారీ పరిశ్రమలలో పనిచేసే కూలీల సంఖ్యకూడా అతి స్వల్పంగా వుంటుంది. Tanning విషయము తీసుకోండి. చెప్పులు కుట్టేవాండ్లు ప్రభుత్వ అవసరాలకు కావలసి చెప్పులను తయారుచేస్తారు. యీ చర్మవృత్తిని బాగా ముందుకు తీసుకొనిపొయ్యే అవకాశముంది. వాండకు తక్కువధరలకు తోళ్ళనిప్పించి వాండ్లదగ్గర చెప్పులుకుట్టించడానికి ప్రభుత్వము పూనుకోవలసియున్నది. వాండ్లకు co-operative సంఘాలు ఏర్పాటుచేసి వాటికి కావలసిన పెట్టుబడిని యిచ్చి యీ కుటీరశ్రమను ప్రోత్సహించడానికి ప్రభుత్వం పూనుకోవాలి. కొయ్యకోత పరిశ్రమ వుంది, కొయ్యకోసే యంత్రాలను తీసుకరావడమువల్ల గ్రామాలలో వందలమంది కోసేవాండ్లకు వృత్తి పోతున్నది. ఈయంత్రాలకు లైసెన్సులు ఇస్తున్నారు. ఇట్లు యివ్వడంవల్ల వందల కుటుంబాలకు వృత్తి పోతున్నది. మా నిడుబ్రోలులో కలప పరిశ్రమలలో కొయ్యకోయడానికి ఇటీవల 2-3 యంత్రాలను తెచ్చిపెట్టినారు, కోతలుకోసే వాండ్లకు వృత్తి పోయింది. ఆఖరుకు వాటికెవరో petrol పోసి తగులబెట్టారు. పోలీసు వాండ్లు కొందరిని అరెస్టు చేశారు. అరెస్టు చేయడమేకాని యీ రెండు వందల కుటుంబాలకేమైన వృత్తికల్గించడానికి ప్రభుత్వం ఆలోచించిందా? చేనేత వారి శ్రమనుగురించి చెప్పారు. చాలా సంతోషము. చేనేత పరిశ్రమ అభివృద్ధికిగాను ప్రభుత్వము చాలా వుత్సాహము చూపిస్తున్నది. చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వము అప్పులిస్తున్నారు. చేనేత గుడ్డపైన అమ్మకపు పన్నుకూడా మినహాయిస్తున్నారు. ఈ చేనేతగుడ్డను పోలీసు శాఖతప్ప మిగతశాఖలు తమఅవసరాలకుగాను కొనడానికి అభ్యంతరము లేదన్నారు. ఆనాడు manchester నుండి పోలీసుల dress కు గాను కాకీని తెప్పించుకొంటున్నారు. చేనేతవారు కాకీగుడ్డను యివ్వజాలరని Police I. G. అంటారు. మేము యివ్వగల కాకీ B and C యివ్వగలదా అని మేము ప్రశ్న వేస్తున్నాను. రంగులద్దేటప్పుడు కొంచెము starch వేస్తే stiff గా వుంటుంది. ప్రభుత్వం చేనేత పరిశ్రమకు

సహాయం చేయదలచినప్పుడు అధికారులు ఈలా ఆటంకాలు పెట్టితే ప్రజల సానుభూతి సహకారాలకు అవకాశంలేకుండా పోతుంది. చేనేత పరిశ్రమను గురించి textile mills ఆలోచన వచ్చినప్పుడు మేము 5 mills పెట్టుటకు అనుమతి యిస్తామంటున్నారు. Textile mills బట్టల యంత్రాలా? లేక నూలు యంత్రాలా అని స్పష్టంగా చెప్పితే అర్థమౌతుంది. అసలు యిప్పుడు దేశ మొత్తముమీద బట్టలపరిశ్రమ చాలా ప్రమాదకర పరిస్థితిలో వున్నది, ఇప్పుడు దేశములో ఒకకోటి 10 లక్షల మరకదుళ్ళు పనిచేస్తున్నవి. రెండు లక్షల power మగ్గాలు న్నాయి. ఒకకోటి కదుళ్లు సంవత్సరం పొడవునా పనిచేస్తే 300కోట్ల పౌనుల నూను తయారవుతుంది. అప్పుడు 1400 లేక 1500 కోట్లు గజాలగుడ్డ ఉత్పత్తి అవుతుంది. భారతదేశ వినియోగం సాలుకు 600 కోట్లగజాలకు మించదు. అయినప్పుడు మిగతా 900 కోట్ల గజాలగుడ్డ ఎగుమతికావాలి. హద్దూపద్దూ లేకుండగా మిల్లులను పెంచుకోవడం క్షేమంకాదు. చేనేత పరిశ్రమవల్ల 2 కోట్లమంది జీవనము చేసుకుంటున్నప్పుడు, ఈ పరిశ్రమకు న్యాయము చేయాలనే నోటిమాటలు కాకుండ యేవిధంగా కాపాడాలనే విషయాన్ని గురించి ఆలోచించినట్లయితే దానివల్ల చాల లాభము వుంటుందని నేను మనవి చేస్తున్నాను. ఇప్పుడు గ్రామాలలో నిరుద్యోగము చాల విపరీతముగా పెరుగుతుంది. చేనేత పరిశ్రమను యితర చేతివృత్తులను ప్రోత్సహించకపోతే దేశములో నిరుద్యోగము పెరిగి చాలా ప్రమాదానికి గురిఔతాము. ఖద్దరును గురించి చెప్పాలి. యీ ఖద్దరు extension schemes ను అధికారులు సరిగా నిర్వహించలేక పోతున్నారు. వాటికి ప్రభుత్వం Co-oparative socieies ఏర్పారచడానికి పూనుకుంటే ఖద్దరు పరిశ్రమను అభివృద్ధి చేయడానికి వీలువుంటుంది. ఆ విషయంలో ప్రభుత్వం యింతవరకు ఆలోచించలేదు. చేనేత college ఆంధ్ర దేశంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

Mr. SPEAKER:— The motion is:

To reduce the allotment of Rs. 50,41,200 uuder Demand XXI-Industries by Rs. 100.

I fix five minutes for each hon. Member.

[18th March 1954

Sri. M. R. APPA RAO:—అధ్యక్షా, ఇప్పుడు మనమంత్రిగారు Director గారు industries ను manage చేస్తారన్నారు. యీ Director గారు పెద్దపెద్ద పరిశ్రమలను బాగుచేయడానికి అవకాశం వుండదు. State Industries Managing Board ను ఏర్పాటుచేసి అందులో కొందరు M. L. As. సభ్యులుగావుంటే, ఆ బోర్డు బాగుగా పనిచేయడానికి వీలువుంటుంది. తర్వాత మన paper mill లో white-peper తయారుకాబోతుందని అనుకున్నాను. కాని brown paper మాత్రమే తయారవుతుంది. ఇప్పుడు Inexperience వాండ్లు వుండడమువల్ల పరిశ్రమలు బాగా అభివృద్ధిచెందడములేదు. ఇతర దేశములనుంచి exports ను రప్పించుకోవాలి. Glass work విషయములో జపాన్‌లోనుంచి experts వున్నారని తెలిసింది. Industries ను స్థాపించినచోట కొంతమందికి training యివ్వటం అవసరం. ఈ training లో వున్నవారిని Japan కు పంపితే జపాన్‌లో మంచి ఇండస్ట్రీస్ వున్నాయి కాబట్టి అక్కడ ట్రయినింగు అయివస్తారు. ఇందువల్ల యీ ఇండస్ట్రీలు అభివృద్ధిఅవటానికి అవకాశాలు వుంటాయి. మా తాలూకా అయిన నూజివీడులో నీరాకు పర్మిషన్ యిచ్చారు. ఈ నీరానుండి తాటి బెల్లం తయారుచేస్తున్నారు. ఈ బెల్లంలోనుంచి sugar కూడ తయారుచేయవచ్చును. అందుచేత అక్కడ ఒక sugar factory పెట్టితే, పశ్చిమ గోదావరి, కృష్ణా, జిల్లాలకు చాలా లాభముగా వుంటుంది. ప్రొహిబిషన్‌ను ఎట్లాగు అమలుపర్చుకోదలిచాము గాబట్టి యీ sugar factory పెట్టితే చాలా అవకాశంగా వుంటుంది. నీరానుంచి తాటిబెల్లం, దానినుంచి sugar తయారుచేయించటం చాలా మంచిది. ఫ్రూట్‌కానింగ్ ఏర్పాటుచేయటం, చాలా అవసరం. మా తాలూకాలో మామిడిపండ్లు ఎక్కువగా వుంటవి. అవి 20 రోజుల్లోనే కుళ్ళిపోవటం, జరుగుతుంటుంది, కనుక ఇటువంటిచోట్ల ఫ్రూట్‌కానింగ్ చాలా అవసరం ఇండస్ట్రీస్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ వారుగూడ, ఎక్కువ ఆ capital తో అనులుపర్చవలసి వున్నది. బుల్‌డోజర్‌ను సప్లయిచేయటం చాలాఅవసరం. కాబట్టి, వాటిని సప్లయిచేసే అవకాశం జరగాలి. నూతులు త్రవ్వటం చాలా అవసరం అందువల్ల కృష్ణాజిల్లాలో ఈ బావులు (నూతులు) త్రవ్వటానికి అవకాశాలు కల్పిస్తే రయితులకు చాలా వుపయోగంగా వుంటుంటుంది. ఇందుకుగాను రయితులవద్ద కొద్ది

పాటి పన్నులను వసూలు చేయవచ్చును. ఎకరానికి రు. 4 లు చొప్పున వసూలుచేస్తే- బాగుంటుందని నా సలహా యిస్తున్నాను.

Sri B. SANKARAIAH:— ఇప్పుడు ఈ పరిశ్రమలను గురించి, ప్రభుత్వం ప్రవేశపెట్టిన దాంట్లో అసలు, ఈ Industries ఎంతెంత ఖర్చులు అవుతున్నదీ, లెక్కల వివరాలు ఏమీ యివ్వలేదు. ఈ పరిశ్రమల విషయములో, ప్రభుత్వం, సమగ్రంగా పరిశీలించి, మన ఆంధ్ర దేశానికి, ఏపద్ధతులు అవలంభించాలో, అన్న సంగతి, ఆర్థికమంత్రి గారి ఉపన్యాసములోగాని, పరిశ్రమలశాఖా మంత్రిగారి ఉపన్యాసములో గాని, ఎక్కడా చెప్పబడలేదు. ఈ పరిశ్రమలమీద వచ్చే ఆదాయము ఎక్కడ ఎంతవస్తున్నదీ లెఖలలో చూపబడి యుండలేదు. పెద్ద ఫ్యాక్టరీలు రెండు వున్నాయనీ అన్నారు. ఈ ఫ్యాక్టరీలవల్ల ఎంత ఆదాయం వస్తున్నదని చెప్పితే బాగుండేది అదేమీ లేదు. ఖర్చులు విషయంచూస్తే- ఆఫీసర్లకు ఖర్చుపెట్టడం తప్పితే- పరిశ్రమ అభివృద్ధి చేయటానికి యే మాత్రము చూపబడలేదు. ఒకవిషయం చెప్పుతాను. Establishment ఖర్చులు, T. A. పద్దులు గురించి, వివరంగా చెప్పబడ్డాయి. కాటేజి industriesలోని శిబ్బంది ఖర్చులను గురించి చూపబడింది. అందులో other charges అని చెప్పారు Other charges అంటే ఏమిటి? ఖాదినిగురించి శ్రీ ప్రగడ కోటయ్యగారు చెప్పినది డబ్బు తినివేయటానికే పనికొస్తున్నది. ఖాదీని అభివృద్ధిచేయటం గురించి, శిబ్బంది ఖర్చులు మాత్రం చూపారు. ఈఖాదికి ఏమి చేస్తున్నారో, తెలియదు. యీ ప్రభుత్వం తనతాబేదార్లకు ఖర్చుపెట్టుచూ ప్రజల డబ్బును దుర్వినియోగం చేయటం మంచిదిగాదు. ముఖ్యంగా వీటినన్నింటిని పరిశీలించి ఏ ఏ industries ఎక్కడ డెవలప్ చెయ్యాలో ఆర్థికమంత్రిగారు చెప్పి యుండలేదు. ఆంధ్ర దేశములో 100కి 90 పాళ్లు వర్జీనియా పొగాకు వేస్తున్నారు. దీనిని ఇతర చోట్లకు విదేశాలకు ఎగుమతిచేసి, మనకు కావలసిన, సిగరెట్లు వగయిరాలు తెప్పించుకుంటున్నాము. సిగరెట్ల పరిశ్రమ అభివృద్ధి చేయకూడదా? క్యూరింగు పరిశ్రమలలో కొన్నివేల మంది ప్రజలు జీవిస్తున్నారు. ఇప్పుడు ఆ పరిశ్రమలు క్షీణించిపోతున్నవి. దానిని అభివృద్ధిచేయటానికి ప్రభుత్వం ఏమిచేయలేదు. బ్రిటిష్‌వారు పెట్టుబడి గుజరాతివారి పెట్టుబడితో ఆంధ్రలో ముఖ్యపరిశ్రమలున్నాయి. ప్రభుత్వం, కొద్దిపాటి షేర్లతో, ఆంధ్రలో పెట్టుపడితే పరిశ్రమను

Sri B. Sankaraiah] [18th March 1954

అభివృద్ధి చేయడానికి, సూచనలు budget లో చూపబడ లేదు. అటువంటి ఆలోచనే ప్రభుత్వమునకు లేదు.

మైకా పరిశ్రమ వున్నది. దీనిమీద ఎన్నో లక్షలు వచ్చే అవకాశ మున్నది. మైకా సిటి పౌడరు దీనికి పెద్ద పెట్టుబడి అవసరంలేదు. యీ పరిశ్రమలకు ఎన్నో లక్షలు ఖర్చుపెట్టే పెట్టుబడిదార్లు వున్నారు. కాని ప్రభుత్వ ప్రోత్సాహమున్నదా? రాయలసీమలో ఏమి అభివృద్ధి చేస్తున్నారు? కడపలో పరిశోధనచేసి, రాతినార తయారుచేశారు. ఆ పరిశ్రమ ఏమైంది? అనంతపురంలో బంగారం - (స్పీకరు బెల్లుకొట్టారు.) 10 నిమిషాలుగూడ టైం ఇవ్వకపోతే ఎట్లా? చెప్పదలచుకొన్నది చాలా వున్నది. 10 నిమిషాలయినా యివ్వండే, ఏమి చెబుతాను.

Mr. SPEAKER:— ఇతర సభ్యులు మాట్లాడే time తగ్గించుకుంటామంటే, అట్లాగే యిస్తాను. లేకపోతే దానికి నేను ఏమిచేస్తాను.

Sri B. SANKARAIAH:— రాయలసీమలో వ్యవసాయాభివృద్ధికి, పరిశ్రమాభివృద్ధికి, ప్రభుత్వం ఏమీ చెయ్యటం లేదు. మా జిల్లాలో కెనాగిరాయి, పొదిలిలో పలక పరిశ్రమ అభివృద్ధి చేయలేదు. పలక పరిశ్రమ అభివృద్ధి జరగటం చాలా అవసరం. బొగ్గు పరిశ్రమగురించి, తగుచర్య ప్రభుత్వం తీసుకొనలేదు. శ్రీ విశ్వేశ్వరయ్యగారు రిపోర్టుద్వారా సలహాలుయిచ్చారు. వీటిని గురించి ప్రభుత్వం ఏమి చర్య తీసుకొనలేదు. ఇంకా చేతి పరిశ్రమలువున్నాయి. ఇటువంటి వాటిని ప్రభుత్వం ప్రోత్సహించాలి. ప్రగడ కోటయ్యగారు చెప్పినట్లు చేనేత పారిశ్రామికులు శాశ్వతంగా ఆ వృత్తే కావాలని కోరడంలేదు. వారికి తగిన జీతాలిచ్చి పనికి గ్యారంటి వుంటే ఇతర పరిశ్రమలలో పని చేయడానికి సిద్ధంగావున్నారు.

ఈ వేళ cottage industries కేమైనా ప్రోత్సాహమిచ్చి, వాటిని అభివృద్ధి పరుస్తారా అంటే అదేమిలేదు. ప్రజలడబ్బు ఖర్చు పెట్టడము తప్పితే మరేమి చేసేదిలేదు. ఈ ప్రభుత్వము చేనేత పరిశ్రమనుగురించి ఏమేమో చేస్తున్నామని చెప్తూతారు. నిజంగా చేనేత పరిశ్రమకు రక్షణ ఇవ్వాలంటే నూలు ధరలను తగ్గించి, మన

ఆంధ్రదేశంలో ధోవతులు, చీరెలు చేనేతగుడ్డకే ప్రోత్సాహమిచ్చి, చేనేత పరిశ్రమకు తోడ్పడవలసియుంటుంది. నూలు మిల్లులను అభివృద్ధి పరచి, నూలు ధరలు తగ్గించి, చేనేత పరిశ్రమకు సంబంధించినంతవరకు, ముఖ్యంగా చీరలు, ధోవతులకు ఎక్కువ ప్రోత్సాహ మివ్వవలసి యుంటుంది. మన రాష్ట్రంలో ప్రత్యేకంగా, విదేశీ బట్టలకు ఎక్కువ పన్నులు వేయవచ్చు. వీరికి సహాయం చేసే నిమిత్తం కేంద్ర ప్రభుత్వాన్ని అర్థించవచ్చు. ముఖ్యంగా వీరికి తక్కువ ధరకు నూలు అంద జేసినట్లయితేనే, చేనేతకు కొంత రక్షణ కలిగే అవకాశముంటుంది.

Mr. SPEAKER:— కొంచెము నిదానంగా మాట్లాడండి.

S i B. SANKARIAH:— ఆ విధంగా చేసినట్లయితే, కొంత వరకు చేనేత రక్షణ కలుగుతుంది. దానికలన నిరుద్యోగము పోతుంది. ఈవేళ నిరుద్యోగం పోవడానికి ఒక పెద్ద ప్రణాళిక తయారు చేశామని విశ్వనాథంగారు తెలియచేశారు. పట్టాభిరామారావుగారుకూడ అదేవిధముగా పాలసీగురించి చెప్పారు. కాని ఈ ప్రణాళికద్వారా చేనేత పారిశ్రామికులకు నిరుద్యోగం పోయినట్లు, ఏ ఒక్క centre లో అయినా, నెల్లూరులోగాని, వెంకటగిరిలోగాని చూపించగలరా? ఈప్రణాళిక వచ్చి 5, 6 నెలలు అయిందన్నారు. కాని ఇది అమలు పెట్టడానికి ఏమి చేశారో, ఎక్కడ అమలులో ఉందో తెలియదు. ఆఫీసర్లకు డబ్బు ఖర్చు పెట్టడం తప్పితే, మరేమి కన్పించదు. నెల్లూరు టవున్‌లో చాలామంది మమ్ములను ఈ సొసైటీ లల్లో చేర్చుకొండని అడిగారు, అర్జీలు పెట్టుకొన్నారు, deputation వెళ్ళారు. కాని అటువంటివారిని సొసైటీలలో చేర్చుకోలేదు. వీళ్ళుచేసే సహాయం ఇదేనా అని అడుగుచున్నాను. ఆర్థికమంత్రి నిరుద్యోగానికి అవకాశము లేనట్లుగా ఒక పెద్ద ప్రణాళిక తయారు చేశామని చెప్పారు. అదేమిచేశారో వారికే తెలియాలి. చేనేత పరిశ్రమలో ఇపుడు నిరుద్యోగం లేదని ఎవరయినా చెప్పగలరా? మన దేశంలో దీనితోపాటు ఇంకా ఇతర పరిశ్రమలనుకూడ ఎక్కువ చేసినప్పుడు నిరుద్యోగం పోయే అవకాశముంటుంది గాని అంతవరకురాదు. ఈ చేనేత పరిశ్రమకు కొన్నిలక్షలు ఖర్చుపెట్టామని, ప్రచారం చేసినంత

మాత్రమున, సమస్య పరిష్కారమవుతుందని అనుకోడానికి వీలులేదు. నిరుద్యోగం తొలగాలంటే 10 సంవత్సరముల వరకైనా అంటే ఇతర industries develop అయ్యేవరకు, ఇతర పరిశ్రమలలో కొంతమందికి పనులు దొరికేంతవరకు, చేనేత పరిశ్రమకు తగిన రక్షణ యివ్వవలసి యుంటుంది. ఇటువంటి ఖచ్చితమైన ప్రణాళిక ప్రభుత్వానికి లేనంతవరకు ఈ సమస్య ఇదేవిధంగా ఉంటుంది. మనదేశంలో పరిశ్రమలకు కావలసినంత అవకాశముంది. అటువంటి యితర పరిశ్రమలు చూపించినట్లయితే ఈ మగ్గమువల్లనే మేము బ్రతుకుతాము, మా పెద్దలకాలమునుంచి ఈ వృత్తి వచ్చినది, మాకు దీంట్లోవచ్చే 20 రూపాయలేచాలు అనేవాళ్ళెవరయినా వున్నారా? ఇతర పరిశ్రమలలో ఇంతకన్నా అధికంగా నెలకు వందరూపాయలు సులభంగా సంపాదించుకొనే అవకాశముంటే, ఎవరైన వదలిపెడతారా! అటువంటి ఇతర పరిశ్రమలను చూపగలిగినట్లయితే వాటిని స్వీకరించడానికి చేనేత పారిశ్రామికులు సిద్ధముగానున్నారు కనుక అటువంటి ప్రణాళికేమైన ప్రభుత్వానికి ఉన్నదా? ఆంధ్రదేశములో ఇతర పరిశ్రమలకు ఎంతో అవకాశమున్నదని వాటిని స్థాపించవలసినదని, గత బడ్జెటులో అడిగితే ఇంకా ఆంధ్రరాష్ట్రము ఏర్పడి 1, 2, నెలలుమాత్రం అయినది, ఇంకా ఆవిషయముగురించి ఆలోచించలేదు అని అన్నారు. కాని ఈ బడ్జెటులో అయినా అటువంటి ఏర్పాట్లు చేయడానికి పూనుకొన్నారా అంటే లేదు. ప్రజల డబ్బు అంతా తమ తాబేదార్లకు ఖర్చుపెట్టడంజరుగుతున్నది తప్ప మరేమీలేదు. కనుక ఈవిషయములో ప్రభుత్వ విధానాన్ని విమర్శిస్తూ, ఈ కోత తీర్మానాన్ని బలపరచాలని కోరుతూ విరమిస్తున్నాను.

Sri P. PUNDARIKAKSHACHARYULU:—అధ్యక్షా! ఈ పద్దుపైన కోత తీర్మానాన్ని బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్ప దలచుకొన్నాను. ముఖ్యంగా చేనేత పరిశ్రమగురించి ఈ ప్రభుత్వము ఏదేదో చేశామని చెప్పుకొంటూవుంటారు. కాని గంజికేంద్రాలుఅక్కడక్కడ పెట్టడంతప్పితే, ఈ ప్రభుత్వము దానితాలూకు ఖజానాడబ్బునుంచి ఏమి చేసిందని ప్రశ్నిస్తున్నాను అదికూడ కేంద్రప్రభుత్వం యిస్తున్నటువంటి grants ను ఏదో subsidy మూలకంగా ఇస్తున్నదేగాని, నిజంగా ఈ ప్రభుత్వము చేసిందేమిలేదు. అందుచేత నేను ప్రభుత్వమును ప్రత్యేకంగా

కోరుతున్నది ఏమిటంటే, చేనేతగుడ్డమీద ఉండే sales tax ను వదులు కొమ్మని మనవిచేస్తున్నాను.

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:— ఇప్పుడు దానిమీద sales tax తీసివేశాము.

Sri P. PUNDARIKAKSHACHARYULU:— తీసివేయుటకు నిర్ణయము చేసినందుకు సంతోషం. కాని ఆ నిర్ణయాన్ని తప్పక అమలులో పెట్టవలసిందని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను.

తరువాత cottage industries విషయంలో కాంగ్రెసువారంతా కూడా ముఖ్యంగా వాటిని బలపర్చడానికి, పెంపొందించడానికి ప్రయత్నంచేస్తున్నామని అంటున్నారు. ఈ ఆంధ్రదేశములో మన వ్యవసాయ కూలీలవలెను, చేనేత పారిశ్రామికులవలెను అందరికి అవసరమైనటువంటి కళాకారులు, శిల్పకారులు ఉన్నారు. వీరిలో 5 తెగలు ఉన్నారు. వడ్రంగి, కంసాలి, కమ్మరి, కంచరి, తాపి అను పంచ శిల్పకారులున్నారు. వీరు ఈరోజున ఏ పెట్టుబడుదార్ల చేతుల్లోనో పడిపోయి వారు తయారుచేసిన వస్తువులకు తగిన ప్రతిఫలం పొందే అవకాశము లేకుండా వారి పనులకు ఏలాటి ప్రోత్సహం లేకుండా అనేక విధాలుగా బాధపడుతున్నారు. ఇటువంటివారు ముఖ్యంగా శ్రీకాకుళం, బొబ్బిలిరాజా, పార్వతీపురం, విజయనగరం ప్రాంతాలలో హెచ్చు జనాభా ఉంటున్నారు. కొన్ని గ్రామాల్లో ఈ తాపీ పనివాళ్ళు చాలా మారివున్నారు. వీరందరు ఉన్నందువల్లనే, ఇలాంటి భవనాలను నిర్మించుకోగల అవకాశాలున్నాయి. ఈ శిల్పకారులకు నేడు ఏలాటి ప్రోత్సాహము లేకపోవడం శోచనీయంగా ఉన్నది. కనుక వాళ్ళను గురించి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని ఆశిస్తున్నాను.

Fishermen Co-operative Societies, Cobblers Co-operative Societies, ఉన్నాయిగాని, వీరికిమాత్రము లేవు. కనుక వీరికి Societies ద్వారా కొంతవరకు సహాయం చేయడానికి, వీరికికూడ Co-operative Society లు ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను.

తరువాత మా శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో, mining industries ముఖ్యమైనవి. Manganese చీపురుపల్లి, రాజాము ప్రాంతాలలో ఉన్నది. ఈ mines అన్నికూడ పెద్దవాళ్ళ చేతులలో మధ్యవర్తుల చేతులలో ఉండడంవల్ల వారు ఆపనిలో శ్రద్ధవహించడంలేదు. వారికి గిట్టినప్పుడు, ఉండకపోతే మూసివేస్తారు. ఇవి చాలాచోట్ల మూసివేయబడినవి. కనుక ఈ mining industries ఆంధ్రప్రజలకు జీవనభృతిగా ఉండుటకు వీలుగా mines ను ప్రభుత్వమే తీసుకొని నడిపించాలని కోరుతున్నాను. Mica mines కూడ అక్కడక్కడ ఉన్నాయి. వాటినికూడ ప్రభుత్వం తీసుకొని నడిపించవలెను. క్రిందటి బడ్జెటు సందర్భంలో, విశ్వనాథంగారు మన రాష్ట్రంలో, ఈ భూగర్భ పరిశోధన చేయడానికి ప్రత్యేకంగా ఒక Geological department ను ఏర్పాటుచేస్తామని చెప్పారు. ఆ ఏర్పాటు ఎప్పుడుచేస్తారో తెలియదు. అది తప్పకుండా ఏర్పాటు చేస్తారని నేను ఆశిస్తున్నాను. తరువాత మా జిల్లాలో sugarcane cultivation, groundnut cultivation, jute cultivation ఉన్నాయి. ఈ పంటలు విదేశాలకు ఎగుమతి అవుతూ ఉన్నాయి. ముఖ్యంగా మా ప్రాంతంలో sugarcane ఎక్కువగా పండుతుంది. దీనికి కావలసిన sugarcane factories ని ఎక్కువగా నిర్మించవలెనని నిర్ణయించినట్లు తెలుస్తున్నది. కనుక పాలకొండ, చీపురపల్లి, శ్రీకాకుళంలో, ఆముదాల వలస, sugarcane factories ను నిర్మించవలెనని కోరుతున్నాను. మిగిలిన పంటలకు కూడా factories నిర్మించాలని కోరుతున్నాను.

Sri G. Nagabhushanam (At this stage occupied the Chair.)

Sri P. GUNNAYYA:— ఉపాధ్యక్షా! ప్రభుత్వంవారు ప్రతిపాదించిన industries పద్దును నేను హృదయపూర్వకముగా, బలపరుస్తున్నాను. నా మిత్రుడు పుండరీకాక్షాచార్యులుగారు చెప్పినదంతా ప్రభుత్వం చేయలేదని నా అభిప్రాయము. Industries departmentలో మన ఆంధ్రదేశములోను, మనం పున్నాడి మద్రాసురాష్ట్రంలో వున్నప్పుడుకూడా ప్రభుత్వమువారు చేనేత పారిశ్రామికులకు, తదితర

లేబరుకు కావలసినంత సహాయము చేస్తూ వచ్చారు. యిక ముందు గూడా ఆంధ్ర ప్రభుత్వము తగినంత సహాయము చేస్తారని నా నమ్మకము. మంత్రిగారు కూడా చాలా ఉత్సాహముతో నీరందరికి తగిన సహాయము చేస్తున్నారు, చేస్తారుకూడా. పుండరీకాక్షాచార్యులుగారు చెప్పినట్లు యీ శిల్ప పారిశ్రామికుల విషయంలో ప్రభుత్వం సహాయించక పోవడము నేను చాలా విచారపడుతున్నాను. ఈ రోజులలో ప్రభుత్వమువారు సినిమాలకు చాలా ప్రాముఖ్యత యిస్తున్నారు. సినిమాల ద్వారా దేశములోని ప్రజలలో అనాగరికతపోయి, నాగరికత హెచ్చు అవుతున్నది. అదేవిధంగా ఈ శిల్పపారిశ్రామికుల విషయంలోగూడా ప్రభుత్వము ప్రాముఖ్యము యిస్తారని ఆశిస్తున్నాను. దేశములో శిల్ప వృత్తి చాలా ముఖ్యమైనది. ఇది అందరికి అవసరమైన industry అని అంటున్నాను. బ్రహ్మంగారి చరిత్ర గూడా శిల్పవృత్తి ఎంత గొప్పదో, దీనికి వున్న ప్రాముఖ్యము ఎటువంటిదో రుజువుచేయగలదు. అందుకనే ఈవృత్తిని గురించి వారు అధికముగా వ్రాశారు. బ్రహ్మంగారు గూడా శిల్పవృత్తి పడిపోయిందని చెప్పారు. ఇదంతా వారి చరిత్రయే రుజువు చేస్తున్నది. ఈ వృత్తి పడిపోవటానికి కారణము సినిమాలే అంటున్నారు. అందువల్ల ఈ సినిమాలను ప్రభుత్వమువారు ఎట్లు ప్రోత్సహిస్తున్నారో, అదేవిధంగా ఈ శిల్ప పారిశ్రామికులనుగూడ ప్రభుత్వమువారు ప్రోత్సహించి, ఈ పారిశ్రామికులకు తగిన చేయూత నిచ్చి ముందుకు తీసుకొని రావలసిందిగా కోరుతున్నాను. ఈశిల్పవృత్తి మన ఆంధ్రదేశములో కాకుండా, యావద్భారతదేశమందంతటను వున్నది. ఈ వృత్తిని ప్రోత్సహించక పోవడమువల్ల దేశములో ఈ పారిశ్రామికులు తగ్గిపోతున్నారు. మనకందరికి ఈ శిల్పము అనేది చాలా అవసరము అని అంటున్నాను. దీనియొక్క అవసరమును ప్రభుత్వము గుర్తించి ఈ వృత్తి పడిపోకుండా చూడాలని అంటున్నాను. ఈ వృత్తి నవలంబించేవారు బంగారము, ఇనుము, రాగి, ఇత్తడి, ముఖ్యంగా రాయి వీటితో వస్తువులను తయారుచేస్తారు కాబట్టి ఈ శిల్పవృత్తియొక్క ప్రాముఖ్యత ఎటువంటిదో గుర్తించవచ్చు. ఈవస్తువులన్ని machinery తో కూడా తయారగుచున్నవి. దీనికి తగిన machinery కావలసివుంటుంది. బంగారముతోను నగలు, వెండిసామానులు చేయుటకు తగిన machinery ప్రతి తాలూకాలోను సొసైటీలు ద్వారా ప్రభుత్వము

Sri P. Gunnayya] [18th March 1954

తగిన ధనసహాయముచేసి సౌకర్యాలు ఏర్పాటుచేయాలి. ఇదేవిధంగా కలప, రాయితో తయారుచేసినవస్తువులు ఈశిల్పవృత్తిగల పారిశ్రామికుల వల్లనే తయారగుచున్నవి. మా జిల్లాలో రాయిగడలో ఒక factory కూడా నిర్మించారు. అక్కడ కలపతో ఒక పెద్ద క్రొత machinery తో వస్తువులు తయారుచేస్తున్నారు. ఇదేవిధంగా ప్రతి తాలూకాలోను పెట్టించి, తగిన material యిచ్చి వస్తువులను తయారు చేయించి అమ్మిస్తే, ప్రభుత్వమునకు ఎంతో రాబడి రాగలదు. ఈ విధంగా ప్రభుత్వం సహాయంచేస్తే ఈ పారిశ్రామికులకు ప్రభుత్వం పనికల్పించిన వారగుదురు. ప్రజలకు కావలసిన drawers, కుర్చీలు వగయిరా సామానులన్నియు తయారు చేయటానికి వీలగుతుంది. ఈ పని అంతయు industries department ద్వారా ఒక కమిటీని ఏర్పాటుచేసి, జరిపించాలి. ముందు దీనికి ఒక enquiry కమిటీని వేయించి, దీని ఖర్చులు తీసి, దీనియొక్క ఉపయోగము తెలుసుకోవాలి. బాగాచదువుకున్న పెద్దమనుష్యులను వేయాలి.

ఇంతే కాకుండా మాజిల్లాలోని చీపురుపల్లి తాలూకాలో పెద్ద పెద్ద యినుపగనులున్నవి. ఇతర దేశాలవారు వచ్చి, యీ గనులున్న భూములుగల రయితులను మభ్యపెట్టి, 70 వేల రూపాయలు ఖరీదుచేసే గనులను 5 వేలకు. అంతకు తక్కువకు కొని అంతా తీసుకొని పోతున్నారు. ఈ గనులయొక్క విలువ యింత అని తెలియక ఆ రైతులు యీ గనులను అమ్ముకోవడం జరుగుచున్నది. ఆ గని ఎలాంటిదో ప్రజలకు తెలియదు. అలాంటి గనులు ఎంత ప్రశస్తమైనవో ప్రభుత్వం పరిశీలన చేయించి, లేక ప్రజలకే ధనసహాయ్యము చేసి, లేక ప్రభుత్వమే ఈ గనులను స్వాధీనము చేసుకొని, ఈ గనుల విషయములో తగిన దర్యాప్తుచేయించి, వీటివల్ల వచ్చే ప్రయోజనమేమో ప్రభుత్వము గుర్తించి తగినచర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మరొకసారి ఈ శిల్పపారిశ్రామికుల విషయము చెబుతున్నాను. వీరు ఎట్టి సహాయము లేనివారు, వీరందరికిని యీ industries department ద్వారా, సొసైటీలద్వారా పనులు కల్పించి యీ వృత్తిని ముందుకు తెమ్మని కోరుతూ, యింతటితో విరమిస్తున్నాను. మంత్రి గారు

నా ప్రసంగ్యాసమునకు తగిన సమాధానము యిచ్చి శిల్ప పారిశ్రామి కులను తృప్తిపరుస్తారని ఆశిస్తున్నాను.

Sri K. RAMAIAH CHOWDARY:- అధ్యక్షా ! ఈ పరిశ్రమల విషయములో ప్రభుత్వ దృష్టికి నేనొక విషయము తెస్తున్నాను. చేనేత పారిశ్రామికులను గురించి సభ్యులు పుష్కలంగా చర్చలు జరుపుతున్నారు. ఆ విషయము ఈ బడ్జటు లో యొక్కడా కన్పించదు. ప్రభుత్వము వారి ధోరణి అంతా చూస్తే ఈ పారి శ్రామికులను ముందుకు తెచ్చేదిగా కన్పించడము లేదు. పచ్చ తోరణాల తో, శోభాయిమానంగా వెలసిల్లుతూ, ప్రతివారి మెడలో బంగారపు గొలుసులు కన్పిస్తూ వుండవలసింది. ఎందుకంటే మన ఆంధ్రరాష్ట్రంలో బంగారము దొరకేటటువంటి ప్రదేశాలు వున్నవి. అనంతపురం జిల్లాలో మైసూరు సరిహద్దులలో వజ్రకరూరు అనే గ్రామములోను చుట్టుపట్ల లోను వజ్రాలు పుష్కలంగా దొరుకుచున్నవి. విదేశీయులు, వ్యాపారస్తులు ఎక్కడనుంచో వచ్చి ఈ వజ్రాలను ఎత్తుకొని పోతున్నారు. ఇది అందరికి తెలిసిన విషయమే. రాష్ట్రములో ఇంకా అనేక ప్రదేశాలలో యినుము, బొగ్గు, రాగి, యిత్తడి, రకరకాల రంగులరాళ్ళు, లోహ ములు దొరుకుచున్నవి. Central Geological Department వారు research చేసినమీదట, మనరాష్ట్రములో బంగారు గనులున్నవి అని రిపోర్టు కూడా వ్రాశారు. కమూనిస్టు నాయకుడైన పుచ్చలపల్లి సుందరయ్యగారు తన విశాలాంధ్ర అనే పుస్తకములోకూడా మన దేశ ములో copper mines వగయిరాలు దొరుకునని వ్రాసియున్నారు. Central Geological department వారు మన రాష్ట్రములో వుదయగిరి కొండలలో Copper mines వున్నవని, వాటిని త్రవ్వించా లని సూచించారు. రాళ్ళలో బంగారు చారలుకూడా వున్నవని రిపోర్టు కూడా వ్రాశారు. అందువల్ల మనదేశములో చాలాచోట్ల ఈ గనులు వున్నవని తెలిసిన విషయమే. వీటిని గురించి పరిశోధనము చేయించ టము చాలా అవసరము. Industries department ద్వారా ప్రభు త్వము తగు శ్రద్ధవహిస్తారని ఆశిస్తున్నాను.

ఇక గ్రామాలలో కుటీర పరిశ్రమలు అనేక రకాలుగా వున్నవి. ప్రభుత్వమువారు తగినశ్రద్ధ, ఆర్థిక సహాయము చేయకపోయినందువల్ల

యీ పరిశ్రమలు మూలబడిపోయినవి ఏ పరిశ్రమలు ముందుకు తీసుకొని రాలేకగాని, రెండు పరిశ్రమలు మాత్రము ఎవరికి తెలియ కుండా చాలా ముందుకు వచ్చినవి. అవేవనగా కల్లు, సారాయి కాచడం లనే పరిశ్రమలు మాత్రం గ్రామాలలో పెంపొందు చున్నవి. ఆంధ్ర ప్రజానీకానికి అవసరమైన పరిశ్రమలు ప్రభుత్వ నిపుణుల చేత ముందుకు రాకపోయినప్పటికిని, యీ సారాయి పరిశ్రమ మాత్రము చాలా ముందుకు, వద్దన్నకొద్దీ వస్తున్నది. మా ఉదయగిరి కొండలలో ఒక విధమైనరాయి దొరుకుతుంది. వాటిలో బంగారం వున్నదని వదంతిగా వున్నది. ప్రభుత్వం శ్రద్ధ తీసుకోక పోవటం వల్ల, యీ రాళ్లన్నీ ఏటి పాలవుతున్నవి. ప్రభుత్వము యీ విషయము గమనించి తగుశ్రద్ధతీసుకొని ఈరాళ్ళను Geological-department వారికి పంపి వాటియొక్క విలువ కనిపెట్టవలసినదిగా కోరుచున్నాను. గౌ॥ శ్రీ విశ్వనాథంగారు మనము వుమ్మడి మద్రాసు రాష్ట్రములో వున్నప్పుడు, మా తాలూకాలో పర్యటించే సమయములో అక్కడి ప్రజలు తయారుచేసిన వస్తువులుగూడా వారికి బహూకరించడం జరిగింది. మా ఉదయగిరి కొండలలో ముష్టికాయలు, కరక్కాయలు, ఎక్కువగా దొరుకును. చరిత్రాత్మకంగా కృష్ణదేవరాయలవారి కాలం నుండి గూడా యీ కాయలు మా ఉదయగిరి కొండలలో దొరుకునని తెలుస్తున్నది. యీ సభలో 140 మంది శాసన సభ్యులున్నారు. వీరందరికి వైద్యము తదితర ప్రయోజనాలకు యీ రెండు రకాల కాయలు అవసరమని వారందరికి తెలియకపోలేదు. సభ్యులందరు యీ కాయల వృద్ధి చేయించుకొని త్రాగినవారే, పారిశ్రామికులకు ఈ కొండలవద్ద వృత్తి కల్పించ కోరుతున్నాను.

తరువాత తోళ్ళపరిశ్రమ వున్నది. తోళ్ళతో మా తాలూకాలో అనేకరకాల వస్తువులు తయారవుచున్నవి. కాబట్టి మా తాలూకాలోని కొండలవద్ద industries ను develop చేయటానికి ఎన్నోవిధాలుగా అవకాశాలున్నవి. ఇంతే కాకుండా మా తాలూకాలో కూజాలు తయారగుచున్నవి. ఉదయగిరి కూజాలు అంటే చాలా ప్రసిద్ధికెక్కినవి. నీళ్లు పోస్తే, అయిస్ water మాదిరిగా అతి చల్లగా వుండును. ఈ కూజాలు చేయడమనేదిగూడ ఒక కుటీర పరిశ్రమే నంటున్నాను. మం

గారు కూడా ఒకటి రెండు కూజాలు, యిప్పుడు వేసవికాలము ప్రవేశించింది గనుక, తెప్పించిచూస్తే వాటియొక్క విలువ తెలుస్తుందని నా అభిప్రాయము,

మా ఉదయగిరి తాలూకాలో ఖనిజసంపద యెక్కువగా వున్నది. కాని దీనికి కొన్ని లోపాలు వున్నందున ఈ పరిశ్రమ పడిపోయింది. ఇట్లా పడిపోవడానికి రెండు కారణములున్నవి. అవి ఏమిటంటే, పై మీద పొయ్యిమీద అనే కొన్ని తెలువున్నవి. ఇటువంటి చోట్లలో పేద ప్రజలకు సహాయముచేసి, యిక్కడి కార్మికులకు వృత్తులు కల్పించి, ముందుకు తెస్తేనే, అది ప్రజాస్వామ్యము అనిపించుకుంటుంది. అది కాకుండా ఒక డిపార్టుమెంటు వేశాము. Industrial Manager ను డైరెక్టరును వేశాము. వారందరు చేస్తారని చెప్పడం చాలా పొరబాటు. మా ఉదయగిరి తాలూకా చాలా వెనుకబడ్డ ప్రదేశము అటువంటి backward areas లో గ్రానైట్, మైకా గనులు చాలా వున్నవి. గనుక ఇటువంటి industry ని ప్రభుత్వము అభివృద్ధిచేసే నట్లయితే, దేశానికి ప్రజలకు అభివృద్ధికరంగా వుంటుంది. ఆంధ్రదేశములో ప్రజలు సిరిసంపదలతో తులతూగుతూ వుండగలరని ఆశిస్తూ విరమిస్తున్నాను.

Sri C. PRABHAKARA CHOWDARY:-అధ్యక్షా, యీ Industries demand లో గత budget వలె గాక, ఈసారి అయినా, ఒక సమగ్రమైన plan వస్తుందని ఆశించాను. అటువంటిదేమీ రాలేదు. క్రొత్తగా అభివృద్ధి కోసమని చెప్పి, పాత పరిశ్రమలను, కళను మూలపారవేస్తున్నారేగాని, యీ క్రొత్తపేరుతో చేసినది ఏమియూలేదు. వున్న పరిశ్రమలను కాపాడడానికి ఒక పద్ధతిని ఆలోచించుటగాని, సమగ్రమైన పథకమును తయారు చేయుటకు పూనుకొనుటగాని, తదనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకొనుటగాని యేమీ జరగలేదు. యీ budget proposals లో చేతి పరిశ్రమలు ఒకదాని వెనుక నొకటి నెలకొల్పబడుతున్నాయి. ఒకానొకప్పుడు అభివృద్ధి చెందిన పరిశ్రమలు మూలబడి వుంటే, వాటిని revive చేయుటకు యేవిధమైన ప్రయత్నము చేయక ప్రభుత్వము యీనాడు క్రొత్తగా పరిశ్రమలను తీసుకు రాదల్చుటం, అం

18th March 1954] [Sri C. Prabhakara Chowdary

యింటిలోను వున్నటువంటిది, అవి సారాబట్టీలు. అవి చాలా విస్తృతంగా మీ రామ రాజ్యంలో అభివృద్ధి చెందుతున్నవి.

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:— మీ యింటిలోవున్నదా?

Sri C. PRABHAKARA CHOWDARY:— అది శ్రీరామమూర్తిగారి committee reportలో వుంది. ఎక్కడ కనుపించటం లేదనుకొన్నా, యీనాడు ప్రభుత్వము నియమించిన committee report లో వుంది.

ఈ విధంగా పరిశ్రమల పరిస్థితులువుంటే, యీ చేతి పరిశ్రమలు పడిపోతూంటే, వీటిని బాగు పర్చటం యెట్లా? దానికి మూడు ప్రధానాంశములను ప్రభుత్వం గుర్తించి, ఆ మూడింటిని ఆచరణలో పెట్టాలి. (1) ఈ చేతి పరిశ్రమలను సహకార పద్ధతులలో నడపాలి. (2) వాటికి కావలసిన నూతన పద్ధతులను అనుసరింపజేయాలి. వెనుకబడివున్న పురాతన పద్ధతులలో యిప్పుడు యీ చేతిపరిశ్రమలు నడుస్తున్నాయి. వాటి స్థానే నూతన పద్ధతులలో నడిపించే ప్రయత్నం చేయాలి. ఉదాహరణకు అల్యూమినియం పరిశ్రమలో కొన్ని కొన్ని చోట్ల చేతితో చక్రాలను త్రిప్పేబదులు, విద్యుచ్ఛక్తిద్వారా తిరిగేటట్లు చేయటం. అదేవిధంగా ఫౌండరీస్‌లోకూడ సులువైన పద్ధతులలో technical గా మార్పులను తీసుకురావాలి. అటువంటి దానికి ప్రభుత్వము అప్పులు యివ్వాలి. Technical aid ను యివ్వాలి. (3) ఈ పరిశ్రమలకు కావలసిన ముడిపదార్థాల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. Central Government dispose of చేయడానికి తమ దగ్గరవున్న metals ను కొన్నిటిని private గా పాట పెడుతున్నారు. అందువల్ల పెద్ద పెద్ద గుత్తవ్యాపారస్థులు తక్కువ ధరకు కొని. యెక్కువ ధరలకు విపరీత లాభాలకు అమ్ముతున్నారు. వాటిని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని రాష్ట్రంలోవున్న పరిశ్రమలకు supply చేస్తే, ఇక్కడ పరిశ్రమలు ఆధునిక పద్ధతులలో, improved methods తో తయారు చేయడానికి వీలవుతుంది. ఈ విధంగా చేతిపరిశ్రమలను నష్టంపడకుండా కాపాడడానికి ప్రభుత్వం పూను-

కోవాలి. పెద్ద పెద్ద పరిశ్రమల విషయంలో, Rajahmundry Spinning Mill ను 26 తేదీన కట్టివేస్తారని నోటీసు జారీచేశారు. కార్మికులకుగూడా నోటీసులు యిచ్చారు. ఆ మిల్లు యజమానులు ఈ మిల్లు నడపలేకుండాపోతే గవర్నమెంటును అప్పు యివ్వమని కోరుతూ వ్రాశారు. ఇందుకు కార్మికుల దగ్గరనుండి ఎంతో co-operation వచ్చింది. వారు రెండు నెలల జీతాలు తీసుకోలేదు. వారు యింతకన్న ముఖ్యంగా చేయవలసిన co-operation యేమిటి? కార్మికులు co-operate చేయాలంటే, కార్మికుల దగ్గరనుండి ఇంతకన్న ఆశించేది యేమీలేదు కార్మికుల దగ్గరనుండి co-operation అనేది వస్తున్నది కాని, ప్రభుత్వం మాత్రం Co-operation మిల్లు యజమానులకు యివ్వటంలేదు. 'Co operation' అనే పదం వారికి యిష్టం వచ్చినట్లు వినియోగించుకోవటం ప్రభుత్వానికి తెలుసు. ఈ కారణాల వల్ల మిల్లు పరిశ్రమలో retrenchment వస్తున్నది.

ఈ మధ్య Pitapuram sugar factory 40 మంది పని వారిని పనినుండి తొలగించినారు. Guntur Hemalatha Textile Mills లో retrenchment చేశారు. ప్రతిచోట ఈ విధంగా retrenchment జరుగుటవల్ల, కార్మికులు నిరుత్సాహపడి కట్టకడపటికి desperate గా తయారవుతున్నారు. మొన్న ప్రశ్నోత్తర కాలంలో మాట్లాడుతూ వున్నప్పుడు, Samalkota లో ఒక worker Samalkot factory యజమానిని చంపివేశాడన్నవార్త, యిది union కు సంబంధించి వున్నదేమోయని, మంత్రిగారు నిన్న మాట్లాడుతూ నన్ను చూపి చూచారు. నాకు సంబంధం లేదనిచెప్పాను. కొన్ని కొన్ని సంఘటనలు జరగటం చాలా విచారకరమైన విషయం. Labour union కు దానికి ఏవిధమైన సంబంధంలేదు. ఒక labourer యీవిధంగా తన యజమానిని చంపివేయటం ద్వారా ఉపయోగం జరుగుతుందనే వుద్దేశ్యంతో చేసిన పనికాదు. Trade-union కు అటువంటి దానితో సంబంధంలేదు. కాని యిటువంటివి రెండు, మూడు, జరిగితే పరిశ్రమలను మూసివేయాలని చెప్పారు.

ఎవ్వరో ఒక worker individual గా చేశారన్నదానికి పరిశ్రమలను మెత్తి వేయ వలసిన అవసరంలేదు. అదిమీరు గుర్తించకపోతే, పరిశ్రమలు మూలపడిపోతాయని నేను హెచ్చరిస్తున్నాను.

Sri M. VENKATASUBBA REDDI:— అధ్యక్షా! ఆంధ్రదేశంలో వ్యవసాయానికి యెంత ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉందో అంతకంటె ఎక్కువగా పరిశ్రమలకు కూడా ప్రాధాన్యత యివ్వవలసిన అవసరం ఉంది. నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేయాలంటె ఆంధ్రదేశం అంతా డెల్టా ప్రాంతాలు కాలేదు. సంవత్సరానికి 3, 4 మాసాలు మాత్రమే రాయలసీమ ప్రజలకు పనులున్నాయి మిగత 8, 9 మాసాలు వేరొకపని కల్పించుకొంటేనేగాని ఈ నిరుద్యోగ సమస్య పరిష్కారంకాదు. రాయలసీమలో పరిశ్రమల అభివృద్ధికి ఎంతో అవకాశం వుంది భూగర్భంలో పరిశోధన ఎంతో చేయవలసి వుంది. ఇప్పుడు ఉన్న ఖనిజ సంపదను అంతా అభివృద్ధి పరచేందుకు మైనింగు అండు మెటలర్జి డిపార్టుమెంటుద్వారా ప్రాజెక్టుల కంటె ఎక్కువ ప్రయోజనకరంగా చేయవచ్చు. ఎర్రమలకొండ ప్రాంతములో అనేకమైన సిమ్మెంటు ఇండస్ట్రీస్ అయిరన్ అండు స్టీలు ఇండస్ట్రీస్‌ను కూడా అభివృద్ధిపరిచే అవకాశాలున్నాయి. రుద్రవరం అనేప్రాంతంలో ఎక్కువ నాణ్యమైన యినుము దొరుకుతున్నది. అది వెండి కంటె ఎక్కువ నాణ్యమైనది. బనగానపల్లె సంస్థానంలో సిమ్మెంటుకు ఎక్కువగా అవకాశం వుంది. 100 సంవత్సరాలకు భారతదేశం అంతకూ సరిపోయే సిమ్మెంటు అక్కడ దొరుకుతుందని పరిశోధకులే చెప్పారు. కాని యింత వరకు పనిచేయడానికి ఎవరూ పూనుకొనలేదు. ఈ విషయం ప్రభుత్వంలో పనిచేసినటువంటి రామకృష్ణగారు కూడా చెప్పారు. ఈ బడ్జటులో ఇంతవరకు దానికి అవకాశం కల్పించక పోవడం చాలా విచారకరమైన విషయం. నల్లమల కొండ ప్రాంతంలో పేపరు మిల్లును స్థాపించడానికి అవకాశంవుంది. ఇక్కడ బూతగడ్డి విపరీతముగా దొరుకుతున్నది. ప్రతి సంవత్సరం అరణ్యము అంతా అగ్ని ప్రమాదాలకు గురి అగుచున్నది. అగ్ని ప్రమాదంనుండి అడవిని కాపాడుటకు ప్రభుత్వం ఎంతో ద్రవ్యాన్ని ఖర్చుచేస్తున్నది. ఆ అడవి జాతులవారు నిరుద్యోగులుగా వున్నారు. ఎన్నో లక్షల టన్నుల ఆ బూతగడ్డి పేపరు

పల్పు క్రింద వినియోగం చేయవచ్చు. ఆ బూంతగడ్డిని ఉపయోగంలోకి తెస్తే పనులుకూడా కల్పించటానికి వీలౌతుంది. ఆ ప్రాంతములో పేపరుమిల్లు పెడితే రాజమండ్రిలో వున్నటువంటి పేపరు మిల్లుకంటే ఎక్కువగా వుపయోగపడుతుంది. Sri B. P. Sesha Reddy గారి కుమారుడు జర్మని దేశానికి పోయి Mining and metallurgy లో పరిశోధనలు సల్పి మాతృ దేశానికి తిరిగివచ్చి ఎర్రగుంటల ప్రాంతంలో Barytes ను కనుగొని దానిమీద ఎన్నో లక్షల రూపాయలు గడిస్తున్నారు. ప్రభుత్వంలో వుత్సాహం ఎంతమాత్రం లేదు. మైనింగ్ అండ్ మెటలర్జికోసం రాయలసీమలో కర్నూలు పట్టణంలో ఒక ఇన్‌స్టిట్యూటు ఏర్పాటుచేస్తే రాయలసీమలో వున్నటువంటి ఖనిజ సంపదను వుపయోగించడానికి వీలౌతుంది. ఇది వరకు బళ్ళారిలో పాలిటెక్నిక్ స్కూలు ఒకటి వుండేది. ఇప్పుడు యీ ప్రాంతానికి పాలిటెక్నిక్ స్కూలు లేదు. ఆంధ్రరాష్ట్రం యేర్పడేముందు దీన్నిగురించి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో విద్యాశాఖమంత్రి శ్రీ M. V. Krishna Rao, గారికి తెలియచేశాం. "ఆంధ్రాబిల్ ప్రకారం ఏ ప్రాంతంలో ఆస్తులు ఆ ప్రాంతములోనే వుండాలనివుంది, అదంతా కాకినాడకు తరలిస్తున్నాం, ఇప్పుడు మీరు దాన్నిగురించి ఏ మాత్రం ప్రశ్న తెచ్చినా మైసూరు ప్రభుత్వంవారు ఆస్తులు తమకు రావాలని ఆలోచిస్తారు, అవి కూడా పోతాయి" అని చెప్పారు. ఆంధ్రరాష్ట్రంఏర్పడిన తరువాత పాలిటెక్నిక్ స్కూలును ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తాం అని చెప్పారు. అనంతపురంలో పాలిటెక్నిక్ స్కూలు పెట్టాలి. అక్కడ యిప్పుడున్న Oil టెక్నాలజీ స్కూలుతో కలిపి దాన్నికూడా ఏర్పాటుచేసి industrial development కోసం ప్రభుత్వం తోడ్పడాలని కోరుతున్నాను. శ్రీకాకుళం జిల్లాలో శిల్పికార్మికులు చాలామంది వున్నారు. మొత్తం భారత దేశంలో 3 కోట్లమంది శిల్పి కార్మికులు వున్నారు. ఆంధ్ర దేశములో 16 లక్షలమందికి మించివున్నారు. వాళ్ళందరినికూడా కో-ఆపరేటివ్ ఉద్యమంక్రింద చేర్చి అభివృద్ధి కరమైన విధంగా తోడ్పడి కావలసిన Iron సప్లయి చేస్తారని ఆశిస్తున్నాను. ఆ విధంగా కాకపోవడంవల్ల కృషిచేసి పనిచేసేవాళ్ళు నిజంగా పెట్టుబడిదార్ల చేతుల్లోపడి దోచుకోబడుతున్నారు. అందుచేత వాళ్ళకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

18th March 1954]

* Sri K. AUDIKESAVULU NAIDU:-అధ్యక్షా! ఇప్పుడు చిత్తూరు జిల్లాలో క్రొత్తగా స్థాపింపబడిన పరిశ్రమలలో Hydrogenation factory, Paper Mill, Yarn Mill, ఈ మూడు స్థాపించడం జరిగింది. ప్రజల దగ్గరనుంచి డబ్బు వసూలుచేశారు, కాని యీ రోజువరకు పని ఏమాత్రం జరగకుండాలేదు. జరిగే అవకాశంకూడాలేదు. దీనిలో Hydrogenation factory కి Paper Mill కు గవర్నమెంటు ఎయిడ్ కూడా ఇచ్చింది. ఆ డబ్బు సరిపోతుందా లేకపోతే అది జరగటానికి ఏలాగుంటుందా, అనికూడా యోచించనట్లు కనిపిస్తుంది. ఇవి limited company లుగా ప్రారంభించి ప్రజల డబ్బును తీసుకొని స్వంత ప్రయోజనాలకు వుపయోగపడేట్టుగా వుందే కాని న్యాయంగా పని జరిగేట్టులేదు. అందుచేత ప్రభుత్వం వెంటనే చర్య తీసుకొని, ఈ ప్రభుత్వం చేతగాకపోతే కేంద్ర ప్రభుత్వంతోనైనా సంప్రదించి, ఒక చట్టం తీసుకొచ్చి, limited concerns గా మార్చి ప్రజలయొక్క డబ్బు సరైన విధంగా వినియోగించేట్టు చూస్తారని ఆశిస్తున్నాను. Paper and Straw Board మిల్లుకు లక్షల రూపాయిలు అప్పు యిచ్చింది. ఆ డబ్బు వసూలుచేయటానికి High Court లో పిటిషను వేసినట్టుంది. ప్రభుత్వ స్వాధీనం అయిందని మంత్రిగారు శెలవిచ్చారు. అక్కడ ఫ్యాక్టరీలో వున్న మెషినరీని రాజమండ్రికి తీసుకుపోతారని భయంతోటి షేరు హోల్డర్సు వున్నారు. అలా జరుగకుండావుంటే షేరుహోల్డర్సు అంతా కలుసుకొని High Court లో వున్న రిట్‌ను withdraw చేస్తా గలరని చెప్పున్నాను. అక్కడ స్ట్రా బోర్డు ఫ్యాక్టరీకి కావలసిన raw-material వుంది. దాన్ని స్థాపించడానికి ప్రభుత్వానికి ఎక్కువ అవకాశాలు వున్నాయి. తొందరగా దాన్ని స్టార్టు చేస్తే బాగుంటుంది. ఈ Hydrogenation factory ని యజమానులు తాకట్టుపెట్టి పాడుచేస్తున్నారు. కాబట్టి దాన్ని ప్రభుత్వం స్వాధీనంచేసుకొని నడిపించడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. Yarn mill కూడా ఇదే రకంగావుంది. మంత్రిగారికి ఒక మెమోరాండంకూడా పంపించాం. దాన్ని ఎలాగయినా నడపించడానికి ప్రయత్నం చేయాలని చెప్పాం. ప్రభుత్వం తీసుకొంటేగాని నడిచేటట్టులేదు. దానిలో చేనేత పారిశ్రామికులు ఎక్కువగా పెట్టుబడిపెట్టారు. ఈ 3 ఫ్యాక్టరీలలోను వున్నడబ్బంతా అక్కడి ప్రజలు పెట్టుబడి పెట్టిందే. ఉన్న డబ్బంతా ఈ ఫ్యాక్టరీలలో మునిగి

పోయింది. క్రొత్త ఫ్యాక్టరీలు స్థాపించడానికి ప్రజల దగ్గర డబ్బులేదు. ప్రజలందరూ చాలా యిబ్బంది పడుతున్నారు. కాబట్టి యీ మూడింటిని నడిపించడానికి ప్రభుత్వం చర్యతీసుకోవాలి. ప్రజల దగ్గరనుంచి పూర్తి సహకారం లభిస్తుందని చెపుతున్నాను. కాళహస్తిలో వున్నటువంటి గాజుల ఫ్యాక్టరీని పాపానాయుడుపేటకు మారిస్తే ఈ పరిశ్రమను అభివృద్ధిచేయడానికి పనికి వస్తుంది.

ఈ పరిశ్రమలను బాగా అభివృద్ధిపరచి విదేశ దిగుమతులతో పోటీ చేసేటట్లు తయారుచేస్తేగాని వీటికి ఎక్కువకాలం protection యివ్వడానికి వీలుండదు. కాబట్టి దానికి export సౌకర్యాలు కలుగజేసి ఈ పరిశ్రమను కాళహస్తినుంచి పాపానాయుడుపేటకు మారిస్తే ఆంధ్ర రాష్ట్రం అంతటికి ఎక్కువ ప్రాముఖ్యతవహించే పరిశ్రమగా తయారవుతుంది. దీనిలో స్త్రీలు, పురుషులు, పిల్లలు అందరు పాల్గొని పనిచేయవచ్చు. శ్రమకూడా లేదు.

రేడియో సర్వీసింగ్ సర్టిఫికెట్లు కాకినాడలోవున్న Industrial Training Institute వాళ్ళు యిస్తున్నారు. ప్రభుత్వం సదరు సర్టిఫికేట్లను recognise చెయ్యలేదు. వాటిని recognise చేస్తే వుపయోగించుకోవచ్చు.

కుప్పం తాలూకాలో బిసానత్తం దగ్గర Gold mines ను కనిపెట్టారు. కాని వాటిని త్రవ్వడానికి ప్రభుత్వం యింకా కావలసినంత electricity ఇవ్వడంలేదు. కాబట్టి దానికి వెంటనే eletricity ని సప్లయి చేసి వాటిని అభివృద్ధిచేయాలి. కుప్పంలో sandle wood factory లు వున్నవి. మన అడవులలోనే sandle wood ను ఉత్పత్తి చేసుకోగలము. అక్కడ bone med factory కూడావుంది. ఎరువుల mixtures ను తయారుచేయడానికి సహాయముచేస్తే ఆ పరిశ్రమకూడా అభివృద్ధిచెంది చిత్తూరు జిల్లాలో వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలు యెక్కువగా చేయడానికి వీలవుతుంది.

* Sri V. SRI KRISHNA:—అధ్యక్షా, ఈ పరిశ్రమల డిమాండును గురించి చర్చించేటప్పుడు ముఖ్యంగా పరిశ్రమల అభివృద్ధికి

సమగ్రమైన పథకాన్ని ఆలోచించేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు గాని కేంద్ర ప్రభుత్వాలుగాని, శీర్షాసనమువేసి, "అంటే తలక్రిందకూ, కాళ్ళు పైకిపెట్టి ప్రపంచాన్ని, పరిస్థితుల్ని చూస్తున్నాయి. ఇలాంటి ఆలోచనలవల్ల కలిగే ప్రధానమైన లోపమేమిటంటే దేశంలో అమలులో వున్న పరిశ్రమలను నిలబెట్టలేక పోవడం, క్రొత్తవాటిని స్థాపించడానికి పథకాలు వెయ్యలేక పోవటం. దేశంలో ఇప్పుడు పరిశ్రమలు దెబ్బతినడానికి కారణమేమిటి? "కార్మికులు సరిగా పనిచేయుటంలేదు—ఎక్కువగా వుత్పత్తి చేయడంలేదు" అని నినాదాలు చెయ్యడమేగాని, వుత్పత్తి అయిన సరుకును మార్కెటు చేసుకోలేక పోతున్నారనేది ఆలోచించటంలేదు. ఈ నాటి సమస్య, వుత్పత్తి సమస్యకాదు. ఉత్పత్తిఅయిన సరుకును వినిమయ సమస్య. మార్కెటు పరిస్థితులు అట్లా మారడానికి కారణం. దేశంలో ప్రజల కొనుగోలు శక్తి నానాటికి తగ్గిపోతోంది. దేశంలో నిరుద్యోగం ఎక్కువౌతున్నందువల్ల కొనుగోలుశక్తి తగ్గిపోతోంది. పరిశ్రమలలో తయారైన వస్తువులకు మార్కెట్ సౌకర్యాలు చూపకపోతే నాశనమై పోతాయి. దీనికి వుదాహరణ — చేనేత పరిశ్రమచూడండి. Factory లో తయారయ్యేగుడ్డకు చేనేత గుడ్డకు పోటీవచ్చి చేనేతగుడ్డ వినిమయం కావడంలేదని చేనేత కార్మికులకూ, పారిశ్రామిక కార్మికులకూ వైరుధ్యం చిత్రిస్తున్నారు కొందరు. చేతి పరిశ్రమలు రక్షించాలంటే factories ను మూసివెయ్యాలని వాదిస్తున్నారు. దానిమీద అక్కడ కార్మికులు, ఇక్కడ చేనేత కార్మికులమధ్య పోటీ చిత్రిస్తున్నారు. 1939 సం॥ లో 380 కోట్ల గజాల మిల్లుగుడ్డ ఈ దేశంలో తయారయింది. 200 కోట్ల గజాల చేనేతగుడ్డ తయారయింది. ఆరోజుల్లో దేశం మొత్తంలో వుండే కొనుగోలు శక్తినిబట్టి మనిషి ఒక్కంటికి 16 గజాల గుడ్డ కొనగలిగారు. కాని యీరోజున్న పరిస్థితులనుచూస్తే మిల్లుగుడ్డ వుత్పత్తి 500 కోట్ల గజాలకు పెరిగితే చేనేతగుడ్డ 170 కోట్ల గజాలకు తగ్గింది. వినిమయం 1952వ సంవత్సరం మనిషికి 9 గజాలు ఈ సంవత్సరం ఇది 8 గజాలకు తగ్గివుండవచ్చు. అంటే ప్రజల కొనుగోలు శక్తిలో సగానికి సగం పడిపోయిందన్నమాట. ప్రజలలో కొనుకోలు శక్తినిబట్టి నిరుద్యోగ సమస్య ఎంత తీవ్రంగా వుందో మనకు తెలుస్తున్నది. ఎన్నో కోట్ల గజాలబట్ట వినిమయం కావడంలేదంటే ఎంత మంది కార్మికుల పరిస్థితి ఈనాడు దుర్భరంగా తయారయిందో చూడాలి.

Sri V. Sri Krishna] [18th March 1954

ఇదివరలో ఇతరదేశాలకు మన దేశంనుంచి 100 కోట్ల గజాలగుడ్డ ఎగుమతి అవుతూ వుండేది. ఇప్పుడది 50 కోట్ల గజాలకు తగ్గిపోయింది. ఇతర దేశాలలోకూడా పోటీలు బయలుదేరాయి. మన వ్యాపారం ఎక్కువగా South East Asia లోను Africa లోను జరుగుతోంది. మన దేశంలో కొనుగోలుశక్తి పడిపోకుండా తగిన ఏర్పాట్లుచేయ్యాలి. వున్న పరిశ్రమలకు సహాయంచేసి నిలబెట్టాలి. ఇప్పుడున్న పరిశ్రమలకు ఎటువంటి సహాయంచెయ్యాలో ఆలోచిస్తున్నారా? పైకాపరిశ్రమ పరిస్థితి ఏ విధముగా దిగజారిపోతోందో ప్రభుత్వం గమనిస్తుందా? ఈ పరిశ్రమ మొదట ప్రారంభించినప్పుడు గనుల్లో సుమారు 50,000 మంది పనిచేసేవారు. దానికి సంబంధించిన ఉపవృత్తులమీద ఒక లక్ష మంది పనిచేసేవారు. అంటే మొత్తం 1,50,000 మంది ఈ పరిశ్రమమీద ఆధారపడి వుండేవారు. వాటికి సరియైన మార్కెట్లు లేక పరిశ్రమ దెబ్బతింది. ఇప్పుడు retrenchment జరిగి అందరు కలిసి 10,000 కంటే ఎక్కువ మంది పనిచెయ్యడంలేదు. ఇది ఎందుకు జరిగిందో ప్రభుత్వం ఏమిచర్య తీసుకోదలచిందో మంత్రిగారి ఉపన్యాసంలోకూడా చెప్పలేదే!

పుగాకు పరిశ్రమ పరిస్థితి ఎట్లావుందంటే, దేశం మొత్తంలో 100-కి 51 వంతు మద్రాసు రాష్ట్రంలో ఉత్పత్తి అవుతోంది. ఇందులో సగానికి పైగా గుంటూరు, గోదావరి జిల్లాలలో ఉత్పత్తి అవుతోంది. దేశం మొత్తంలో తయారయ్యే వర్జీనియా పుగాకులో 100-కి 90 వంతులు మద్రాసు రాష్ట్రంలో ఉత్పత్తిఅవుతోంది. ప్రభుత్వానికి Excise duty మీద వచ్చే పన్ను మొత్తం 80 కోట్లలో 33 కోట్లు పుగాకు మీద వస్తోంది. మొత్తం సిగరెట్టు ఫ్యాక్టరీలు 20 వుంటే మనవాళ్ళ మానేజిమెంటులోవున్న ఫ్యాక్టరీ ఒక్కటి రెండు తప్పలేవు. 17, 18 ఫ్యాక్టరీలు విదేశస్థుల చేతుల్లో అంటే; I. L. T. D., B. T. D., National కంపెనీల చేతుల్లో వున్నాయి; వీళ్ళు విపరీతంగా లాభాలు తీస్తున్నారు. ఇక మన కంపెనీల సంగతి. గుంటూరులోవున్న 400 కంపెనీలలోను 250 కంపెనీలు నష్టంవచ్చి బోర్డులు తిప్పేశాయి. ఇతరదేశాలలో మార్కెట్టు సౌకర్యాలు లేక 3 సంవత్సరాలనుంచి ఇప్పటివరకు 5 కోట్ల రూపాయల కిమ్మతుగల సరుకు నిలవ వుండిపోయింది. రెండేళ్ళక్రితం low grades నిలవ వుండిపోయ్యాయి. గత సంవత్సరం medium grades నిలవ [illegible]

పోయాయి. ఈసంవత్సరం high grades కుగూడా market లేకుండా పోయింది. సుమారు 5 కోట్ల రూపాయల సరుకు నిలవ వుండిపోతే ప్రభుత్వం చూస్తూ వూరుకుంది. గుంటూరు జిల్లాలో ఈ పరిశ్రమలో 50వేలమంది కార్మికులు పనిచేస్తున్నారు. అందులో చాలామంది నిరుద్యోగులయ్యే ప్రమాదం ఎదుర్కొంది. ఈ విషయం ప్రభుత్వం గమనించండా అని అడుగుతున్నాను. రైతు ధరపడిపోయి, పెట్టుబడిరాక అప్పులపాలై పోతున్నాడు. పారిశ్రామికులకు మార్కెట్టు లేక సరుకులు నిలవుండిపోయి దివాలా తీస్తున్నారు. అయినా వాళ్ళకు రక్షించేవారు లేరు. కాని ప్రభుత్వం కొన్ని పరిశ్రమలకు పాపం ఎంతో శ్రద్ధతీసుకొని సహాయం చేస్తున్నారు. తెనాలి లో Mohan Industries వారు ఇళ్ళకప్పులమీద పెంకులు, ఇటుకలు తయారు చేస్తామన్న ఫ్యాక్టరీకి, అందులో ఏమీ ఉత్పత్తంటూ లేకపోయినా, వాళ్ళకు ప్రభుత్వం 1 లక్ష రూపాయల పెట్టుబడి యిచ్చింది. ఈ కంపెనీ డబ్బంతా అందులో వున్న వాళ్లు తినేసి కంపెని liquidate చేస్తూవుంటే ప్రభుత్వం ఏమీ చర్య తీసుకోవడంలేదు. గుంటూరుజిల్లా చిలకలూరిపేటలోగాని గుంటూరులో గాని 3 సంవత్సరాలుగా సిగరెట్ ఫ్యాక్టరీని పెట్టమని కార్మికులు, వారి సంఘాలవారు అడుగుతున్నారు. కాని దీనిని గురించి ప్రభుత్వం ఆలోచించదు.

విశాఖ, శ్రీకాకుళంజిల్లాల్లో Manganese పరిశ్రమ ఎక్కువగా విదేశీయుల చేతుల్లోను ఉత్తరహిందూస్థానంనుంచి వచ్చిన కొందరి చేతుల్లోను వుంది. వారు శ్రీకాకుళంజిల్లాలోకూర్చొని అక్కడవున్న సంపదను కొల్లగొడుతున్నారు. ఈ పరిశ్రమ దెబ్బతినకుండా ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకోవాలి. ప్రోత్సహించి అభివృద్ధిపరచాలి.

గూడూరులోవుండే మైకా గనులవిషయమే చూడండి. వాటిల్లో చాలా మేలురకమైన మైకా దొరికే ఒక గనిలో పని ఆపుచేశారు. ఆ మైకా యిప్పుడు తీస్తే దానికి అధిక ధర రాదని, అందువల్ల దాని నిప్పుడు తీస్తే బాగా లాభాలు రావని అసలు గనే మూసివేశారు. వందల మంది కార్మికులు నిరుద్యోగులయ్యారు. ఇలాంటి విషయాలు ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తోచదు.

Sri V. Sri Krishna] [18th March 1954

ఎంతసేపు మంత్రిగారి ఉపన్యాసంలో ఇక్కడొక Industrial School పెట్టాం, అక్కడ కొంతమంది తయారయ్యారు, అనే అల్ప విషయాలు తప్ప అసలు రాష్ట్రంలోవున్న ప్రధానపరిశ్రమల్లో నేటిస్థితి గతులేమిటి? వాటినెదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులేవి? వాటి నెలా ఆదుకోవాలి? నూతనంగా పరిశ్రమల అభివృద్ధికి అవకాశాలేవి? అనే కీలక సమస్యలపై లోతుకుపోయి ఆలోచించడంలేదు.

Training పొందిన విద్యార్థుల సంగతే ఆలోచించనుండి! ఉదాహరణకు textile techology లో సంవత్సరానికి 10 నుంది తయారౌతున్నారు. వారిని ఏ పరిశ్రమ యజమానులూ ఉద్యోగంలోకి తీసుకోవడంలేదు. వాళ్ళకు ఎక్కువజీతాలు ఇవ్వవలసివస్తుందని practical experience వుండాలనే వంకతో తీసుకోవడంలేదు. తిరిగి వారు B. L. Course లకు వెళ్తున్నారు. ఈ విషయం ప్రభుత్వం ఆలోచించిందా? Trained persons ను పెట్టుకోవాలనిశాసించిందా? ప్రధానపరిశ్రమలు చాలా తక్కువగా వున్నాయని చెప్పవలసియున్నది. Processing, seasonal factories ఎక్కువ భాగం. మన రాష్ట్రములో వున్న Andhra Paper Mills, ఒకటి. అందులో ఆధునిక పరికరాలు ప్రవేశపెడితే మేలురకం కాగితం తయారౌతుంది. అందుకు శ్రద్ధ తీసుకోగలదా ప్రభుత్వం? గుంటూరుజిల్లాలో Homalatha Textile Mill వుంది. దానిలో ఈమధ్య 120 మంది కార్మికులను తీసివేయాలనే ప్రయత్నం యజమానులు ప్రారంభించారు. అందులో 20 నెంబరు, 30 నెంబరు, నూలు తయారవుతుంది. ఇక్కడ మన చేనేత పారిశ్రామికులకు కావలసినది 40 నెంబరు, 60 నెంబరు నూలు నూలు మేలురకం ఇప్పుడు తయారు కావటంతో బర్మానుండి కూడా orders వస్తున్నాయి, ఇక్కడ చేనేత వారి కుపయోగపడే నెంబర్లుకూడా తయారుచేసి 3 షిఫ్టులు మిల్లు నడిపించేలా ప్రభుత్వం చేయగలదా? మన రాష్ట్రంలో Industries కి ఏమీ ప్రభుత్వం తగినంత ప్రోత్సాహం యివ్వటంలేదు. ఇప్పుడు భారీ పరిశ్రమలకు కుటీర పరిశ్రమలకు మధ్య పోటీలేదు. ప్రభుత్వం చేనేత పారిశ్రామికులకు ధన సహాయం చేస్తున్నట్లు చెప్పారు. సొసైటీల ఏర్పాటుకుగాను 20 లక్షల రూపాయలు కేటాయించారు. ఆ డబ్బు దానికి ఏలాగ వుపయోగపడుతుందో ఆలోచించారా?

18th March 1954] [Sri V. Srikrishna

ఈనాడు రాష్ట్రంలోని 3లక్షల మగ్గాలలో 1 లక్షమగ్గాలు మాత్రమే సొసైటీల్లోవున్నారు. 2 లక్షల మగ్గాలు బయట వున్నాయి. ఉన్న 600 పైచిల్లర సొసైటీల్లో చాలాభాగం పనిచేయడంలేదు. క్రొత్తగా సొసైటీలో 5 వేలనుందిని చేర్చుకుంటామన్నారు. ఈ విధంగా జరిగితే మరో 40 ఏండ్లకుగాని వీరు సహాయంపొందే ;అవకాశం లేదగదా? పారిశ్రామికుడు 6-4-0 చెల్లిస్తే ప్రభుత్వం 18-12-0 సహాయమిస్తుంది. ఈ డబ్బుతో వృత్తిని కాపాడుకోగలుగుతాడని ప్రభుత్వం విశ్వసిస్తున్నదా? చేతి పరిశ్రమలకు సహాయపడి పేద ప్రజలను పోషించడానికి ప్రభుత్వం ప్రయత్నించాలి. చేనేత పారిశ్రామికులకు యింకా సహకార సంఘాలను స్థాపించి వారికి సహాయము చేయాలి. ఈ భారి పరిశ్రమలను కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడానికి, అందులో నిపుణులను తయారు చేయడానికి ప్రభుత్వం ఆలోచించాలని సమగ్రమైన పారిశ్రామిక విధానాన్ని రూపొందించాలని నా మనవి.

Sri C. V. K. RAO :— అధ్యక్షా! ఈపద్దుపైన తెచ్చిన కోత తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. దీనికి కారణం ప్రభుత్వానికి ఒక సరైనటువంటి పారిశ్రామిక విధానం లేదనే చెప్పాలి. ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత పరిశ్రమలను అభివృద్ధి చేయుటకు చక్కని అవకాశాలు ప్రభుత్వానికి వచ్చినవి. ఈప్రభుత్వం 2 సమస్యలను పరిష్కరించడానికి చక్కని అవకాశాలు ఏర్పడ్డాయి. ఒకటి భూసంస్కరణలు, 2 వది పారిశ్రామికాభివృద్ధి, ఈ రెండు విషయాలుగురించి ప్రభుత్వం ఏలాంటి Policy ని నిర్ణయించామని ప్రతిపక్ష సభ్యులకు అనేకసార్లు చెప్పున్నారు. ఈవిషయమై వీరు అనుసరించుచున్న, లేదా అనుసరించనున్న Policy ఏమిటో తెలియజేయలేదు. కాని, ఇపుడు ఈవిషయములలో వారు అనుసరిస్తున్న పద్ధతి దేశంలో చాలా అరిష్టదాయకమైన పరిస్థితిని తెచ్చి పెట్టిందని చెప్పాలి. ఈపరిశ్రమల అభివృద్ధికిగాను ప్రభుత్వం ఒక సరియైన కార్యక్రమం అనేటటువంటిది లేకుండాపోతుంది. మంత్రిగారు ఈపరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం తగు కృషిచేస్తున్నదని, దానికి ఒక పద్ధతిని అనుసరించుచున్నామని చెప్తూ ఈపరిశ్రమలకు 50 లక్షలు మాత్రమే కేటాయించారు. ఈపరిశ్రమల విషయమై ప్రత్యేకోద్యోగులను నియమించాము. మేము పరిశ్రమలను అభివృద్ధి చేస్తున్నాము. అందుచేత ఈ

Sri C. V. K. Rao] [18th March 1954

Demand ను వ్యతిరేకించకుండా ఆమోదించాలని House ను కోరారు. మన ఆంధ్ర రాష్ట్రం పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేక అవకాశం కల్గియున్నది. మన రాష్ట్రంలో ఖనిజసంపద చాలా వున్నది. ఆఖనిజసంపదను తీసి దేశీయ పరిశ్రమలకు వినియోగించడం జరుగుటలేదు. Minerals ను మన ప్రభుత్వం తీయించటానికి ఏమీ ప్రయత్నించుటలేదు. ఫలానా Department మీద యింత ఖర్చు పెడుతున్నాము, ఈసెక్షన్ క్రింద ఇంతడబ్బు ఖర్చుపెడుతున్నాము. అంతటితో సంతోషించమని చెప్పడం మంచిదికాదని నా అభిప్రాయము. మంత్రిగారు Central Government ను యిక్కడవున్న Mineral Sources గురించి పరిశోధన చెయ్యాలని చెప్పామన్నారు. ఈపరిశోధన చాలా కష్టమని చెప్పారు. ప్రభుత్వం District Administration క్రింద యింత ఖర్చు పెడుతున్నాము. ఇతర చార్జీలక్రింద యింత ఖర్చు పెడుతున్నాము. కాని Minerals కు సంబాధించిన సరుకును Explore చేయుటకు అవకాశలున్నా చేయుట లేదు. ఇదివరలో మద్రాస్ గవర్నమెంటువారు ఆంధ్రప్రాంతంలో పరిశోధనలు జరిపించింది. అపుడు ఆ అవకాశాన్ని తీసుకొన్నైనా కొన్ని కొన్ని ప్రాంతాలలో ఉన్న ఖనిజసంపత్తిని వినియోగించడానికి ప్రభుత్వం ప్రయత్నించలేదు. అలాంటి ఖనిజసంపత్తిని Explore చేయడానికి అవకాశాలున్నాయి. అందుచేత మనరాష్ట్రంలో Industries ఎక్కువ అభివృద్ధి చెందడానికి అవకాశాలున్నాయని చెప్పవలసియున్నది. మన ప్రభుత్వం ఏవేవో ఖర్చులు చేస్తున్నామని అన్నారు. కాని ఈఖనిజ సంపదను Explore చేయడానికి మాత్రం పూనుకోలేదు.

ఇపుడు యీ Industries అన్ని జమీందారుల, ధనవంతుల చేతులలో ఉన్నాయి. వారు వారియొక్క వ్యాపారంలో పేద ప్రజలను యిబ్బంది పెడుతున్నారు. పేద ప్రజలు హింసల పాలవుతున్నారు. వారికి తిండికూడా లేకుండా చేయబడుతోంది. ఇపుడు కొన్ని Industrial centres లో కార్మికులు, చాలా యిబ్బంది పడుతున్నారు. ఈ Industries విషయంలో ఈ Mineral explorations విషయంలో ప్రభుత్వము అనుసరిస్తున్న పంధా దేశానికి, పేద ప్రజానీకానికి నష్టాన్ని కలుగజేస్తున్నది. Minerals సంబంధించినంతవరకు ఆ సంపత్తి [illegible] gold [illegible]

మొదలైనవి కూడా మన రాష్ట్రములో లభ్యమవుతుందని Administrative report లో ఉన్నది. అందువల్ల ఆంధ్రదేశంలో ఖనిజసంపద ఎక్కువగా వుండడమువల్ల industries ను అభివృద్ధి చేయవచ్చును. ప్రభుత్వం కనుక మన ఆంధ్రదేశమును అభివృద్ధి చేయదలచుకుంటే చాలా అవకాశాలున్నాయి. పాశ్చాత్య దేశాలలో పరిశ్రమలు ఎంత అభివృద్ధిలో వున్నాయి, భారీ పరిశ్రమలు అభివృద్ధిలో నున్నపుడే దేశంకూడా అన్నివిధాలా అభివృద్ధి పొందడానికి అవకాశం వుంటుంది. పాశ్చాత్యదేశాలు అన్ని పరిశ్రమలుండుటవలననే అభివృద్ధిలోనికి వచ్చినవి. ఇప్పుడు మన ప్రభుత్వం పరిశ్రములను అభివృద్ధి పరచుటలేదు. నిజంగా మన ప్రభుత్వం మన రాష్ట్ర అభివృద్ధిని కోరేటట్లయితే పరిశ్రమలను అభివృద్ధిచేయడానికి పూనుకోవాలి. అందుకు చాలా అవకాశాలు ఉన్నాయి కొత్తకొత్త గనులను minerals ను పరిశోధించాలి. ప్రగడ కోటయ్యగారు మాట్లాడుతూ భారీ పరిశ్రమలకు Cottage Industries కు పోటీ వున్నదన్నట్లుగా మాట్లాడారు. భారీ పరిశ్రమలకు గృహపరిశ్రమలకు ఎప్పుడూ పోటీ ఉండదు. రెండు పరిశ్రమలను అభివృద్ధి పరచడానికి చక్కని అవకాశాలు ఉన్నాయి. భారీ పరిశ్రమల గురించి ప్రభుత్వం ఒక పక్షపాత వైఖరిని అవలంభిస్తున్నదని చెప్పడం కాదు. గృహపరిశ్రమల విషయంలోనే యింకా ప్రభుత్వం పక్షపాతం వహిస్తున్నదని చెప్పవచ్చు. పెద్ద పెద్ద భూస్వాములు పరిశ్రమలకు పెట్టుబడి పెట్టినప్పుడే అవి అభివృద్ధి జెందడానికి అవకాశం ఉంటుంది. భారీ పరిశ్రమలను అభివృద్ధిచేయడానికి తగినట్లుగా ప్రభుత్వపాలసీ మారాలి. ఇది మారాలంటే తీవ్రమయిన ఆందోళన అంతేకాకుండా దేశంలో ప్రజలు అంతా ప్రభుత్వంమీద ఒత్తిడి తీసుకువచ్చి, ఆ మార్పు తీసుకురావాలి. పెట్టుబడిదారులు ఉంటేనే చాలా పరిశ్రమలు అభివృద్ధి అవుతాయి. ఇపుడు మంత్రిగారు వున్నారు అయనకు కొన్ని లక్షల అదాయం వుంది. వారు దానిని మరల భూములపైననే వినియోగించుతారు. అలా కాకుండా పరిశ్రమలపైన పెట్టేటట్లు చేయాలి. అందులకు ప్రజలు ప్రభుత్వాన్ని ఒత్తిడిచేయాలి. మొట్టమొదట నేను ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నాను.

Sri C. SUBBARAYULU:—అధ్యక్షా, పరిశ్రమలను అభివృద్ధి

Sri C. Subbarayulu] [18th March 1954

చేయాలి అని అందరమూ చెబుతున్నాము. ఒకవైపు గ్రామాలలో వుండే కమ్మరిదగ్గరనుంచి కుమ్మరివరకు అభివృద్ధిచేయాలనే చెబుతున్నాము. ఆచరణలో ఏ అభివృద్ధి కావాలంటున్నామో దానికి అనుగుణంగా ప్రవర్తించడం లేదు. రాజకీయపార్టీలన్నీ కూడా తమ దృక్పదాన్ని ఏ అభివృద్ధి కావాలి అని కోరుతున్నారో దానికి వీలుగా మార్గదర్శకంగా వుంటే ప్రజలకు నిజమైన సేవచేసిన వాళ్ళు అవుతారు. మనరాష్ట్రం పూర్తిగా పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలంటే కేవలం రాష్ట్రప్రభుత్వం చేతులోనే లేదని, వారు చేయుకలిగే దానికి పరిమితి వున్నదని మరువకూడదు. కేంద్రప్రభుత్వంమీద చాలా బాధ్యతవున్నది. ఇతర దేశాలలో ఉత్పత్తి అయ్యేసరుకు మనదేశాలలోనికి వచ్చినపుడు, మనదేశంలో తయారయ్యే వస్తువులతో పోటీలేకుండా, వాటిని నిషేధించడం అవసరం. అటువంటప్పుడే దేశీయ పరిశ్రమలు, అభివృద్ధి చెందే అవకాశం ఏర్పడుతుంది. పరిశ్రమల్లో చేతిపరిశ్రమలు, భారీపరిశ్రమలు రెండురకాలున్నాయి. నిరుద్యోగసమస్యను తీర్చాలి అని చెబుతున్నాము. అది తీర్చాలంటే బహుజనసంఖ్య కలవారికి వృత్తి కల్పించి వారి వృత్తులను ప్రోత్సహించిన నిరుద్యోగ సమస్య తీరుతుంది, ఖాదీసంగతి తీసుకుందాము. ఇంతవరకు ఏరాజకీయ పార్టీ అయినా కొద్దిపెట్టుబడితో గ్రామాల్లో నివసించేవారికి కొద్దిమాసాలు పనికలిగిన ఎక్కువమాసాలు పనిలేనివారికి, ఉపయోగంలో వుండేది ఖాదీ తప్ప మరొకటిలేదు. ఖాదీ తప్ప మరొకదానిని ఇంతవరకు ఏరాజకీయ పార్టీ సూచించలేదు. కనుక రోజుకు అర్ధణా, అణా గ్రామాల్లో వుండేవారికి ఆదాయం పెంచకలిగినటువంటిది ఒక్క ఖాదీమాత్రమే అనేది నిర్వివాదం. అటువంటి దానిని ప్రోత్సహించినపుడే దేశంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కాగలదు. 10 మంది పనిచేసే మిల్లు పరిశ్రమ ముఖ్యమా? ఎన్నో కోట్లు మందికి జీవనాధారమైన చేనేత పరిశ్రమ ముఖ్యమా? ఈ వైరుధ్యం లేకుండా భారీ కుటీర పరిశ్రమలలో సర్దుబాటుచేసిన వాడే ప్రజలకు లాభంకలుగుతుంది. మీాస వస్తువులు అనేకం ఇతర దేశాలనుంచి వస్తున్నాయి. వాటినుంచి తప్పించుకున్నప్పుడు మనం అభివృద్ధి చెందడానికి వీలువున్నది. చేనేత పరిశ్రమలనుగురించి అంతగట్టిగా మాట్లాడేవారు మిల్లుబట్ట కట్టుకుని ఉపన్యాసాలు చెబుతున్నారు. ఇంతకన్న హాస్యాస్పదం ఏమైనా వున్నదా? అట్లా కాకుండా మార్గదర్శకంగా వుండేట్లా పనిచేస్తే దేశం బాగుపడడానికి వీలు అవు

Sri C. Subbarayulu] [18th March 1954

తుంది. ఈప్రాంతాల్లో ఖనిజసంపద వున్నది అని చెప్పారు. పరిశ్రమలు వృద్ధి కావాలంటే ఒక రోజులో వృద్ధికావు. ఈప్రాంతంలో Paints and Varnishes Factory పెట్టడానికి వీలువున్నది. ఇక్కడ తీయబడే రాయి War time లో పరిష్యాకు ఎగుమతిచేసేవారు. 5 సంవత్సరాలు వరకు ప్రభుత్వం సహాకారంతో ఏసహాయం అక్కర లేకుండా అక్కడ Factory పెట్టే వాళ్ళు ఉన్నారు. సాధ్యా సాధ్యాలను గమనించి ప్రభుత్వం సహాకారం చేస్తే ముందుకు రావడానికి అక్కడవాళ్ళు సిద్ధంగా వున్నారు. ఈప్రాంతంలో సిమెంటు ఫ్యాక్టరీ పెట్టదలుచుకున్నట్లు నిర్ణయించారు. పర్మిటు కూడా ఇచ్చారు. చాలాసంతోషం. భారీపరిశ్రమలు, చేతి పరిశ్రమలు రెండుగా విభజించి దేనికి ఎంత possibilities వున్నాయో సమగ్రంగా పరిశీలన జరిపి, అవసరమైనచోట విదేశాలనుంచి వస్తువుల దిగుమతి నిషేధంచేసినచో పారిశ్రామికరంగంలో వృద్ధి అయ్యే అవకాశం వున్నది. ముఖ్యంగా ఖాదీ పరిశ్రమను పోషించాలి. దానివల్ల చాలామందికి జీవనోపాధి కల్పించినట్లు అవుతుంది. ప్రభుత్వం దీనిగురించి ప్రత్యేకచర్య తీసుకోవాలని కోరుతూ విరమిస్తున్నాను.

(At this stage the Speaker resumed the Chair.)

Sri VAVILALA GOPALAKRISHNAIAH:— నా పేరు జారిపోయిందా?

Mr. SPEAKER:— జారిపోయింది అంటే మాట్లాడేవారిపేర్లను మూడు భాగాలుగా చేశాము, దాన్ని బట్టి chances వస్తుంటాయి.

Sri VAVILALA GOPALAKRISHNAIAH:—మీరు యిచ్చేటైము ఎంతో definite గా చెప్పేస్తే మేమే పంచుకుంటాము.

Mr. SPEAKER:— డిమాండునుబట్టి speakers యొక్క list వేసుకుంటాము. అక్కడనుంచి నన్ను మాట్లాడనివ్వండి నన్ను మాట్లాడనివ్వండి అని 10 చీట్లు వస్తున్నాయి.

Sri VAVILALA GOPALAKRISHNIAH:-Demand వచ్చినపుడే నాపేరు వున్నది.

18th March 1954]

Mr. SPEAKER:— Your name was sent when I left the Chair.

Sri VAVILALA GOPALAKRISHNAIAH:—వుండక కాశీచారిగారి పేరు పైన నా పేరు వున్నది చూడండి.

Mr. SPEAKER:— Independents లో ప్రతివారికి time ఇవ్వడానికి ఎలా కుదురుతుంది.

Sri VAVILALA GOPALAKRISHNAIAH:— మా కర్మం కాలి independents గానే వచ్చాము. Independents గా వుండడానికి పార్లమెంటరీ విధానం ఒప్పుకోదా? మీరు మాట్లాడనీయాలి అంటే వేరే పార్టీ పెట్టుకోవాలా మేము ?

Mr. SPEAKER:— I cannot give opportunity to each and every member. I am following some arrangement.

Sri VAVILALA GOPALAKRISHNAIAH:— మీ arrangement మొత్తంలో అసలే eliminate అయిపోతున్నామా అని నేననేది ?

Sri T. LAKSHMINARAYANA REDDI:— Mr. Speaker, Sir, మేము ప్రత్యేకంగా ఛేంబర్సులో వచ్చి మాట్లాడు కుంటాము. ఈ సబ్జక్టుమీద కొద్దిపాటి అవకాశం ఇవ్వవలెనని కోరు చున్నాను.

Mr. SPEAKER:—ఈరోజు డిమాండు వస్తుందని తెలుసుకు నేట్టు 1/3 కాంగ్రెసువారు 1/3 కమ్యూనిస్టులకు అవకాశము కల్గింది. ఇండిపెన డెంట్లు, రెండు పార్టీలకు చెందనివారు పేర్లు యివ్వండి 3 మినిట్లు, రెండు మినిట్లు ఇస్తాను. అన్ని పార్టీలవారిని ఇండిపెండెంట్లుగా కల్పెశాము.

Sri M. HANUMANTHA RAO:— అధ్యక్షా! ఇది ఇండస్ట్రీసును గురించిన సబ్జక్టు చాలా ముఖ్యమైనది. గాని [illegible]

ఖర్చుపెట్టే మొత్తము చాలా తక్కువ దాదాపు 100-కి రెండు వంతులు మాత్రమే పరిశ్రమలక్రింద ఖర్చు పెడుతున్నాము. ఏ ప్రభుత్వమైనా తన పరిశ్రమలను అభివృద్ధి పరచి నిరుద్యోగ సమస్యను పరిష్కారముచేస్తేనే గాని ఆదాయము పెంచుకొనలేదు. మన ఆంధ్రదేశములో ప్రత్తి, పొగాకు ఎక్కువగా పండుతవి. వాటిని ఉపయోగించుకొనే పరిశ్రమలు మనకు లేవు. దీనికి ప్రభుత్వపు ప్లాను ఏమిటో మంత్రిగారి ఉపన్యాసము బైటపెట్టలేదు. ఆంధ్రదేశాన్ని అభివృద్ధి చెయ్యడానికి ఏ ఏ పరిశ్రమలను అభివృద్ధి చేస్తారో సూచనగా అయినా చెప్పాలి. కేంద్రప్రభుత్వ సహాయం ఎంతవరకు పొందగలం. మద్రాసు కంపోజిటు స్టేటుగా ఉన్నప్పుడు మనకు అన్యాయం జరిగిందని అందరకు తెలుసును. అందుచేత ప్రత్యేకముగా ప్లానులు వేసుకొని మనరాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి సాగించవలసివుంది. అప్పుడుగాని నిరుద్యోగ సమస్య పరిష్కరించడానికి అవకాశము కలుగదు.

అయితే ముఖ్యమైన సమస్య యింకొకటివుంది. మంత్రిగారు మాట్లాడుతూ మనరాష్ట్రంలో భారీ పరిశ్రమలు కొన్నివున్నట్లు చెప్పారు. మన ఆంధ్రలో భారి పరిశ్రమలంటూ ఏవీలేవు. కొన్ని పెద్ద పరిశ్రమలున్నవి గాని అవి భారీ పరిశ్రమలుకావు. మంత్రిగారు చెప్పేరు కొంతమందికి పెర్మిట్లు యిచ్చినా ముందుకు రావడంలేదని, పెర్మిట్లను ఉపయోగించు కోవడంలేదని. ఇచ్చిన అవకాశములను ఉపయోగించుకొనలేని పెట్టుబడిదారులు ఆంధ్రలో వున్నారంటే దానినిబట్టి ప్రభుత్వ సహాయము ఎంత అవసరమో తెలుస్తుంది. అందుచేత ప్రభుత్వం చొరవచేసుకొని కేంద్రప్రభుత్వంనుండి గ్రాంటు సంపాదించి ఇండస్ట్రియలు కార్పరేషను ఏర్పాటు చెయ్యవలసిన అవసరంవుంది. మన ఆంధ్రదేశములో ఉత్పత్తి అయ్యే ముడిపదార్థాల, ఉపయోగార్థం సిగరెట్టు, బట్టలమిల్లులు వగైరాలు ఏర్పాటు చెయ్యడానికి ప్రభుత్వం పూనుకొన వలెను.

ఈ పర్మిట్లు ఇవ్వడం కాకుండా వ్యక్తిగతమైన పక్షపాతం, పార్టీ పక్షపాతంమీద ఇవ్వడం జరుగుతూవుంది. ఉదాహరణకు తెనాలిలో మోహను ఇండస్ట్రీసు తీసుకోండి. కాంగ్రెసు పార్టీవారికి పర్మిట్లు యిచ్చారట. ఇంతవరకూ ఒక ఇటుకగాని, పెంకుగాని తయారుకాలేదు.

డబ్బులంతా ఖర్చుచేసివేశారు. ఆ డబ్బును వసూలుచెయ్యలేని పరిస్థితిలో ఉన్నది. ప్రభుత్వంవారు ఈనాడు ఈపద్ధతి పరిశ్రమలకు ఎంతవరకు ఉపయోగపడుతుందో తెలుపుతుంది. అయితే పెద్ద పరిశ్రమలను అభివృద్ధి చెయ్యవలెనంటే చేతివృత్తులు వారికి పనిపోతుందంటున్నారు. కొందరు. ప్రగడ కోటయ్యగారు గనులు, మిల్లుల వరకు కావాలంటారు గాని మిగతావి పనికిరావంటారు. నూలు మిల్లులుకూడా లేకుండా అంతా ఖద్దరునేస్తే యింకా ఎక్కువ మందికి పని దొరుకుతుందంటారు చల్లా సుబ్బరాయుడుగారు.

సా మిల్లును పెడితే గ్రామస్తులకు వృత్తిపోతుందని చెప్పి సా మిల్లు పెట్టడం మానేస్తామా? చేనేత వారికినూలు కావాలి. అది ఎక్కడనుంచి వస్తుంది? చల్లా సుబ్బారాయుడు గారు ఖద్దరు అభివృద్ధి చెయ్యవలెనని అన్నారు. దానిలో ఆశ్చర్యం ఏమీలేదు. కోటయ్యగారి వాదాన్ననుసరించితే ఈ విధముగా గృహపరిశ్రమలకు, భారీ పరిశ్రమలకు పోటీపెట్టడం మూలముగా మనదేశం బాగుపడదు. లారీలువస్తే, బస్సులువస్తే బండ్లవారికి జీవనం పోతుందని చెప్పి లారీలను, బస్సులను ఎత్తివేయగలమా? ఇది ఆధునికయుగం. దేశ సంపదను అభివృద్ధిచేసి, గ్రామ ప్రజలకు వృత్తులు కల్పించడానికి కూడా ఏర్పాట్లు ఎట్లా చెయ్యడమో ఆలోచించవలెను. మిల్లులు స్థాపనమూలముగా వృత్తులు పోతవి అని అనడంలో అర్థంలేదు. వృత్తి పోగొట్టుకొన్న వారికి వేరే సదుపాయములు కల్పించవలయును.

మా పార్టీ చెప్పేదేమిటంటే: భూ సంస్కరణాలను ప్రవేశపెట్టి ప్రజల కొనుగోలు శక్తిని అభివృద్ధి చెయ్యవలెను. అప్పుడే పరిశ్రమలు అభివృద్ధి అగుతవి. చైనాలో అటువంటి అభివృద్ధి జరిగింది. చేనేత పరిశ్రమను, గృహ పరిశ్రమలనుకూడా అభివృద్ధి పరిచారు. గాంధిగారి శిష్యుడు శ్రీ కుమారప్పగారు చైనావెళ్ళి అక్కడి అభివృద్ధిని చూచి వచ్చి ఈ విషయాల్ని చెప్పారు. చైనాలోనేకాదు మన దేశములోకూడా ఈ సమస్యలకు పరిష్కారమార్గం అదే. మన ఆంధ్రదేశములో కావలసినంత సంపద వున్నది. సంస్కరణలు అమలుపెట్టి నిరుద్యోగ సమస్యను పరిష్కరించుకోవచ్చు. గాని ఆ సంస్కరణలను ప్రవేశపెట్టడానికి ప్రభు

త్వం ముందుకు రావటంలేదు. Industrial schools కొన్ని పెట్టాము. అని 5 గురికి పెర్మిట్లు యిస్తే 3 గురు మాత్రం ముందుకి వచ్చేరనీ చెప్పి ప్రయోజనంలేదు. ప్రభుత్వం తీవ్రముగా ఆలోచించి మన పరిశ్రమల అభివృద్ధికి పాటుపడవలెనని చెబుతూ నా ఉపన్యాసము ముగిస్తున్నాను.

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:— అధ్యక్షా! యింతవరకు ఈ demand పైన చర్చ శ్రీ ప్రగడ కోటయ్య గారితో ప్రారంభమై మోటూరి హనుమంతరావుగారితో పదుముగ్గురు ఐనారు. నేను పదునాల్గవ వాడిని. సమగ్రముగా మాత్రము చర్చ జరిపినందుకు వారికి నా ధన్యవాదాలు. విషయాలు చాలాచెప్పారు. పరిశ్రమ విషయాలు, పరిశ్రమలను గురించి వారివారి తర్కాలు విన్నతర్వాత అందులోని విషయాలు చాలా తెలిసినవని ఒప్పుకోకతప్పదు. అయినప్పటికి ఆంధ్ర ప్రభుత్వము ఏర్పడి 5 నెలలు పై చిల్లర అయింది. ఇందులో ఒడుదుడుకులు ఉన్నాయని మీకు తెలుసు. ఇట్టి పరిస్థితులలో పరిశ్రమలను గూర్చి హెచ్చుగా ప్రాధాన్యము యివ్వలేదని దానికి ప్రణాళిక లేర్పరచలేదని విమర్శ జరిగినమాట మాకు తెలుసు. ఉన్న పరిస్థితులలో ముందుకు పోవాలని మనవి చేస్తున్నాను. వ్యవసాయము ఏవిధముగా ఈ రాష్ట్రములో వృద్ధిచెందడానికి ప్రభుత్వము కృషిచేసిందో అదేస్థాయిలో లభ్యము కల్గేటట్టు యీ పరిశ్రమలను ముందుకు తీసికొనిపోయి వృద్ధిచేయడానికి ప్రభుత్వము తోడ్పడుతుంది. కాని యిందులో యింత విమర్శ వుంటుందని నేను అనుకోలేదు. ఒక సంవత్సరముకూడ కాలేదు. సంవత్సరము పూర్తి అయిన తర్వాత ఎంతవరకు ముందుకు వెళ్ళిందో అడిగితే పరిశ్రమల మంత్రి జవాబు చెప్పగలుగుతారు. అప్పుడది progressive state అని విదితమౌతుంది.

An hon. Member:— అప్పుడు మీరేవుంటారా?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:— నేను వుండని వుండకపోని ఎవరున్నప్పటికి పరిశ్రమలు ముందుకు వెళ్లుతాయి నేనే వుంటాననే విషయము అక్కరలేదు. ఎవరైనప్పటికి రాజ్యాంగము నడుస్తుందని మనవి చేస్తున్నాను. ఉప ప్రశ్నలు వేస్తే వాటికి సమాధానము చెప్పవలసివుంటుంది. అయితే అసలు విషయము

తప్పిపోతుంది. ఇంత కాలము వృథాచేయవద్దని మనవి చేస్తున్నాను. పరిగెల కోటయ్యగారు ఏవిధంగానైన గ్రామపరిశ్రమలకు హెచ్చుస్థానం యిచ్చి భారీ పరిశ్రమల పోటీలేకుండా చేయాలన్నారు. దీనికి ఇంతకు ముందు మాట్లాడిన సభ్యులు సమాధానము చెప్పారు. భారీ పరిశ్రమలుగాని, కుటీర పరిశ్రమలుగాని పడిపోకుండా అన్ని పరిశ్రమలు ముందుకు రావాలని ప్రభుత్వము కోరుతున్నది. దీనిమీద జరుగవలసిన విధానాలు జరుపుతామని నేను మనవి చేస్తున్నాను. ఇప్పుడు భారీ పరిశ్రమ పోటీ వచ్చినందువల్ల చిన్న పరిశ్రమ దెబ్బతింటుంది అనే అనుమానము వద్దు. కుటీర పరిశ్రమలకు హెచ్చుస్థానము యివ్వాలని నాకు తెలుసు. చేనేత పరిశ్రమను పరిశీలనచేసినట్లయితే యింతవరకు ప్రభుత్వము ఏలాటికృషి చేసిందో స్పష్టమౌతుంది. ఇప్పుడు విజయవాడలో Soaps తయారుచేసే ఒక private factory వుంది. దానిని గురించి మంచి రిపోర్టులు వింటూ వున్నాము. Private factory అయినప్పటికి మంచిస్థితిలో నడుస్తున్నప్పుడు వాటికి ప్రోత్సాహము యివ్వాలి. అన్ని ప్రభుత్వమే నడపాలంటే అది సాధ్యమైన విషయముకాదు. ప్రత్యేకత ఏ ఏ పరిశ్రమలకున్నదో ఆ ప్రత్యేకమైన పరిశ్రమలను జాగ్రత్తగా నడపడానికి ఏర్పాటు చేస్తున్నాము. తర్వాత చెప్పులు వగయిరా చర్మాన్ని ఉపయోగించేపద్ధతులకు ప్రభుత్వము ప్రోత్సాహముయిస్తూ వాటిని నన్నిటిని ప్రభుత్వమువారు ఉపయోగించాలన్నారు. Tanning కు గాను ప్రోత్సాహముచేస్తున్నాము Government of India Specalist ....చచ్చిపోయిన పశువుల చర్మాలు ఎంతవరకు వస్తున్నాయో చర్మాలు ఆంధ్రదేశంలో హెచ్చుస్థాయిలో వున్నాయా అని పరిశీలించారు. దానికిగాను Central aid వస్తేనేతప్ప మనమేమి చేయడానికి వీలులేదు. ఈ పరిశ్రమను co-operative fold లోనికి తీసుకరావాడానికి ప్రయత్నము చేస్తాము. చేనేత గుడ్డను అన్ని departments ఉపయోగించడానికి ఒప్పుకున్నారు. కాని పోలీసు department మాత్రము ఉపయోగించడానికి వీలులేదన్నారు. Police I. G. గారు కొన్నినిదర్శనాలు పేర్కొన్నారు. యీ చేనేతగుడ్డను ఉపయోగించడానికి కొన్ని యిబ్బందులున్నాయి. ఎందుకంటే పోలీసువారు particular decency observe చేయవలసి వున్నది. Smartness లో

18th March 1954] [Sri S. B. P. Pattabhirama Rao

మిగిలిన రాష్ట్రాలతో పోల్చిన మద్రాసు రాష్ట్రానికి high order వచ్చింది. చేనేత కాకికి రంగు ఒకసారి ఎక్కువగాను, ఇంకొకసారి తక్కువగాను వుండడముచేత Uniformity ఉండదన్నారు. దళసరి లోను, నేతలోను కూడ కొంచెము తేడా కనిపిస్తుంది. కోటయ్యగా రన్నారు కొంచెము గంజి పెట్టితే stiff గా వుంటుందని, దర్జీ ఎలా కుట్టిన ఋస్త్రీలో సరిపోతుందంటారు. పోలీసువాండ్లింతవరకు ఆర్జించిన smartness తీసివేయుడము మంచిదికాదు. తలగుడ్డకు, దుప్పట్లకు, జముకాణాలకు చేనేత గుడ్డను తీసుకోడానికి ఆలోచించుతామున్నారు. కొన్ని గుడ్డ సరియైన పద్ధతిలో వాడుకోనక పోతే department విషయాలుకూడ highest order కు రావని అనుకుంటున్నాము.

అన్ని డిపార్టుమెంట్సుకు ఉపయోగించడానికి మేము ఆలోచిస్తున్నాము. Forest డిపార్టుమెంటుకు, ప్రొహిబిషన్ డిపార్టుమెంటుకు, మెడికల్ డిపార్టుమెంటుకు ఖాదీని గూడ చాలవోట్ల వుపయోగిస్తూనే వున్నాము. Hand oom cloth లో G uge Bandages కు, వుపయోగిద్దామని అనుకున్నాము. కాని ఆ కెంటికి వుపయోగపడలేదు. గాజును తయారుచేసేటప్పుడు, ప్రత్యేకమైన శ్రద్ధతో, నలకలు వగయిరాలు ఏమీలేకుండా చెయ్యాలి. సరియైన పద్ధతులతో చేయటానికి వీలు లేదని, ఇందువల్ల మేలుకంటే, నష్టము ఎక్కువచేసినట్లుగా అవుతుందని పరిశోధనచేసిన వారు చెప్పారు. ఇట్లాగే వీలయినంతవరకు, కొన్నికొన్ని వుద్దేశ్యములకు నెరవేరుస్తున్నాము. వెంటనే, అన్ని ఒకసారి కబళించాలంటె చాలాకష్టము. చేనేతపరిశ్రమను ఉపయోగములోని తెచ్చుటకు మేము ఎట్లా ఆలోచిస్తున్నదీ, మీకు తెలుసును. మీరు విమర్శనచేయవచ్చును. కాని చేనేత పరిశ్రమకు కొంతవరకు చేస్తూనే వున్నాము. Show కోసం చేస్తున్నామని కొందరు సభ్యులు చెప్పారు. దానికి వారే బాధ్యులు. ఈపరిశ్రమ అవసరమని చెపుతున్నాను. విమర్శలు చేసేవారంతా, మాటలతోగాకుండా, చేతలతో చూపాలి. దీనికీ, ఎవరిమనస్సులు వారికే సాక్షి అని చెవుతున్నాను. ఖద్దరును కో ఆపరేటివ్ Fold లోకి తీసుకోని రావలెనని చెప్పారు. అది గూడ ఆలోచనలో వున్నది. All India Khaddar Board లో చేర్చాలని ఆలోచిస్తున్నాము. ఏవిధంగా చేయాలనే పరిశీలనలోవుంది, శ్రీ M. R. అప్పారావుగారు మంచి సూచన

Sri S. B. P. Pattabhirama Rao] [18th March 1954

నలు చేశారు. State Industries గురించి, ఏర్పాటు చేయాలని చెప్పారు. అసలు, యీలాంటి ఆలోచన, మాకు వుంది. వారు, యీ విషయం సూచించినందుకు, నాకృతజ్ఞతను తెలుపుతున్నాను. ఈవిషయం తీసుకోవలసిన అవసరం వున్నది. ఆ అభిప్రాయములో వున్నాము. ఆలోచిస్తున్నామని, మనవిచేస్తున్నాను. రాజమండ్రి Paper Mill ను improve చేసే పద్ధతులను గురించి, వారు చెప్పారు. అది గూడ ఆలోచనలో వుంది. దీనిని improve చెయ్యడానికి, త్వరలో ఏర్పాటుచేస్తున్నామని, మనివిచేస్తున్నాను. Sugar Factory ని ఏర్పాటుచేయాలని చెప్పారు. ఏరా Factory వల్ల, యిదివరకు చాలా చిక్కులు వస్తున్నాయి. దీనిని గూడా, పరీక్షించి, ఎంతవరకు ఏర్పాటు చేయటానికి వీలు వుంటుందో చూస్తాము. పరిశీలన చేసిన తరువాతగాని Sugar Factory విషయంచెప్పలేము. Fruit Canning Industries ఇప్పుడు అక్కడక్కడా వున్నాయి. మనరాష్ట్రములో కడియంలో ఒకటి వున్నది. అది బాగా జరుగుతుంది. తరువాత, బెజవాడలో గూడ ఒకటివున్నది. ఇది బాగా నడుస్తున్నది. ప్రభుత్వం, యిటువంటి Industries పెట్టినప్పుడు ప్రయివేటు (Private) వాటికి అడ్డురాకుండా వుంటే కొంత లాభంగా వుంటుంది. వారికీ, సహాయం చేస్తూనే వున్నాము. బుల్ డోజర్సు ట్రాక్టర్సు కావలెనని కోరారు. ఇవి అగ్రికల్చరల్ ఆఫీసులో వున్నాయి. కావలసినవారు ఉపయోగించుకోటానికి వీలవుతుంది.

శ్రీశంకరరావుగారు పరిశ్రమల లెఖ్ఖలు లేవని చెప్పారు. ఖాదీకి ఎంత ఖర్చు అయిందీ, చెప్పలేదన్నారు. రాయలసీమ, పత్తిపండేస్థలం, అక్కడ ఏమీచెయ్యలేదని అన్నారు. నూలు మిల్లులన్నీ, రాయలసీమలోనే వున్నాయి. ఆసంగతి వారికి తెలుసునో, లేదో నాకు తెలియదు. నాకు ప్రాంతీయభేదంలేదు. రాయలసీమకు ప్రత్యేకంగా కొంతవరకు ప్రాధాన్యం కావాలని, మీరు చెప్పుచున్నట్లుగా వున్నది. ఉండాలనేచెప్పుచున్నాను. రాయలసీమలో ప్రత్తిమిల్లులు మూడు వున్నవి. పలక పరిశ్రమను గురించి, ఆలోచనలు చేస్తున్నాము. బొగ్గుగనుల గురించి ఒకరు, ఇద్దరు చెప్పారు. ఈవిషయం, మనవి చేస్తున్నాను. బొగ్గుగనులు హిందూదేశములో కొంచెము హెచ్చుబొగ్గు ప్రదేశాలు గోదావరి లోయలలో వున్నాయని Planning Commission వారు Govt. of India వారికి

ప్రాశారు. దీనిని గురించి ప్రభుత్వం చేయగలిగినదంతా చేసి బొగ్గుగనులను పైకి తీసుకొని వచ్చేటట్లు, చేస్తుంది. చేనేత పరిశ్రమనుగురించి చెప్పాను. శ్రీశంకరయ్యగారు చేనేత పరిశ్రమ మిల్లులు లేవని అంటున్నారు. 'గుంతకల్‌లో, చేనేతపరిశ్రమ మిల్లువుంది. రాయలసీమలోనే గుంతకల్‌లో ప్రత్యేకంగా చేనేతమిల్లు పెట్టాము. అక్కడి నూలునంతా దానికి యిస్తున్నాం. ఇంతపనిచేస్తున్నా, ఆంధ్రప్రభుత్వం, ఏమీచేయు లేదని చెప్పటం, నాకేమీ అర్థంకావటంలేదు. చీరలు, పంచలు ప్రత్యేకించాలనే చెప్పారు. గత రెండు ఏండ్లనుండి, చీరలను, ప్రత్యేకించిన సంగతి మీకు తెలుసును. గౌరవనీయులైన శంకరయ్యగారు యిన్నిసూచనలు చెప్పేకంటే కొంచెం ప్రచారముచేసి, కాస్త ప్రాధాన్యతయిస్తే, నేను ధన్యుడు నవుతాను.

శ్రీపుండరీకాక్షాచారిగారు కూడ చేనేత పరిశ్రమను గురించి చెప్పారు. Sales Tax ను తీసివేయాలని చెప్పారు. వారు విశేషంగా తెలుసుకుంటున్నారని, అనుకున్నాను. వారికి, Sales Tax ను తీసివేశామని తెలియకపోవటం చాలాశోచనీయంగావున్నది. House Tax, ఇతర Tax లు కూడా, తీసివేశాం. చేయగలిగినదంతా, చేశాము. ఇంతచేసినా కూడా ప్రజలవద్దనుండి Support లేకపోతే ఎట్లా? మైకాను గురించి చెప్పారు.

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:—గున్నయ్యగారు శిల్పి పరిశ్రమను గురించి చెప్పుతూ, ఇది వెనుకబడి యున్నదని, దీనికి హెచ్చు ప్రాధాన్యత యివ్వవలెనని చెప్పారు. వారి అభిప్రాయముతో నేను ఏకీభవిస్తున్నాను. నిజంగా శిల్పికళ మన హిందూ దేశములో ఒకప్పుడు చాలా ప్రాధాన్యత వహించినటువంటిది. Switzerland watches ఏవిధంగా పనితనానికి పేరు పొందినవో అదేవిధంగా బంగారు పనిచేయగలశక్తి కంసలి వాళ్ళకు వున్నది. కాని వారికి సరియైన అవకాశాలు లేకుండా ముందుకు రాకుండా వున్నారు. అదేవిధముగా శిల్పములను ఎంతో చక్కగా చేసేవారున్నారు. కాని వారికి యీనాడు సరియైన అవకాశము లేకుండా యున్నది. ఆంధ్ర ప్రభుత్వము వచ్చిన తరువాతనైనా ఈ శిల్పకారులకు తగిన ప్రోత్సా

Sri S. B. P. Pattabhirama Rao] [18th March 1954

హాము, ప్రాధాన్యత యివ్వవలెనని, ఇందుకు ఒక schemeకూడా ఇవ్వాలంనే ఆలోచన వున్నది.

తరువాత రామయ్యచౌదరిగారు ప్రత్యేకంగా ఉదయగిరి యొక్క ప్రాధాన్యతగురించి చెప్పారు. వారి ఉపన్యాసము విన్నతరువాత నాకు కూడ ఉదయగిరి చూడాలని యున్నది. అక్కడవుండే బంగారు, వజ్రాసుల చూడాలనిగాదు కాని, దానియొక్క ప్రాధాన్యత ఏమో చూడాలని వున్నది.

ఆ తరువాత, ప్రభాకరచౌదరిగారు Aluminium industries గురించి మాట్లాడారు. Aluminium పరిశ్రమ గురించి ఆలోచన చేస్తున్నాము. అది తప్పక చేస్తామని చెప్పుతున్నాను.

తరువాత రాజమండ్రిమిల్లుగురించి చెప్పారు. ఆ విషయమై విచారించలేదు. విచారణ చేయనిదే ఏమి చెప్పలేను. ఇక సామర్లకోట మిల్లు విషయము గురించి చెప్పవలసివస్తే, ఈ మిల్లులో జరిగినటువంటి సంఘటన చాలా అన్యాయమని చెప్పక తప్పదు. అక్కడ మిల్లు మేనేజరును కార్మిక వర్గములోనే ఎవరో ఒకరు చంపినట్లు తెలియుచున్నది. ఇటువంటి విషాద సంఘటనలు వచ్చినప్పుడు ఎవరు దీనికి బాధ్యులో ఎవరేమి తప్పులు చేశారో ఇవన్ని సరిగా విచారణచేయవలసియుంటుంది. ఈ విషయాన్ని తప్పకుండా విచారించి న్యాయంగా పరిష్కరిస్తామని చెప్పుచున్నాను. తరువాత వెంకట సుబ్బారెడ్డిగారు రాయలసీమను గురించి చెప్పారు. రాయలసీమలో యిప్పుడు 3 నూలు మిల్లులున్నాయి. ఇంకా అభివృద్ధి పరచాలనే యున్నది. Cement Factory, ఒకటి నిర్మించాలనే అభిప్రాయమున్నది. దానికి ఏర్పాట్లు చేస్తున్నాము.

ఆది కేశవులునాయుడుగారు paper mills hydrogenation-factory మొదలైనవాటినిగురించి చెప్పారు. Paper Mills రాజమహేంద్రికి తరలిస్తారనే భయము వెలిబుచ్చారు. అటువంటి భయమేమి వుండనక్కర లేదని చెప్పుచున్నాను. తరువాత Industries అన్నీ ప్రభుత్వమే తీసుకొని నడిపించవలెనని అంటున్నారు. అది సాధ్యంగాదు.

కొంతవరకు ప్రభుత్వము వీటికి aid ఇచ్చి సహాయపడవచ్చునుగాని ప్రభుత్వమే నడిపించ వలెనంటే వీలుపడదు. తరువాత glass beeds-factory ని కాళహస్తి నుంచి పాపానాయుడుపేటకు మార్చాలని చెప్పారు. ఆ విధంగాచేస్తే కాళహస్తివారు పేచీపెడతారు. తరువాత శ్రీకృష్ణగారు చెప్పినపదాలు అన్నీ యక్షపదాలుగా కన్పించినవి. సామాన్య పదాలుగా కన్పించలేదు. చేనేత బట్టకు ప్రభుత్వము ఎక్కువ సహాయము చేయవలెనని, కార్మికులు చాలా కష్టాలు పడుతున్నారని చెప్పారు. నిజమే. మేము చేయగలిగినంతా చేస్తున్నాము. ఇందులో వారి co-operation కూడ కావాలి. వారుకూడా ఆ యా ప్రదేశాలలో propoganda చేసి ప్రభుత్వానికి తోడ్పడుతారని ఆసిస్తున్నాను. ఇందులో ప్రజలసహకారముకూడా అవసరము. చెల్లా సుబ్బరాయుడుగారు చెప్పిన ప్రతి అక్షరముతోనూ ఏకీభవిస్తున్నాను. Paints leitho phones గురించి చెప్పారు. అది తప్పక ఏర్పాటు చేయాలనేయున్నది. ఏర్పాటు చేస్తాము. ప్రభుత్వమే కేవలము దానిని తీసుకోడానికి వీలులేదు. Private rector ను ఏర్పాటుచేస్తాము. తరువాత Mohan Industries గురించి చాలా ఎక్కువగా చెప్పారు. ఈ విషయంలో ఈ ప్రభుత్వం ఏమిచేసిందిలేదు. ఈ ప్రభుత్వం అప్పు యివ్వలేదు. ఆంధ్ర ప్రభుత్వం దాన్నిగురించి ఏమిచెయ్యలేదు. కాని దానిని రాబట్టడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను. ఇందులో పక్షపాతము వహిస్తున్నది అని చెప్పారు. అటువంటి పక్షపాత దృష్టి ఏమిలేకుండా చూస్తామని చెపుతున్నారు.

మొత్తముమీద అధ్యక్షా, 13 గురు గౌరవ సభ్యులు సూచనలు చేశారు. ఈ విషయాలన్ని మనస్సులోపెట్టుకొని మనము పారిశ్రామికంగా ఎంతో ముందుకు రావాలనే అభిప్రాయంతో కృషిచేస్తాము. దీనికి అందరియొక్క తోడ్పాటు అవసరమని మనవిచేస్తూ యీ డిమాండును accept చేయవలసిందని కోరుతున్నాను.

Sri. D. SITHARAMAIAH:—52 వ సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రములో కరువుప్రాంతాలైన కడప, చిత్తూరు, అనంతపురం జిల్లాలలో చేతిపరిశ్రమలకు అప్పులుఇస్తామనిచెప్పారు. చాలామంది applications

Sri D. Sitharamaiah] [18th March 1954

కూడా పెట్టుకొన్నారు. కాని ఒకదానిమీదకూడా sanction చేయ లేదు. దీన్ని గురించి మంత్రిగారు శెలవిస్తారా?

Mr. SPEAKER:—దీన్ని గురించి ప్రత్యేకంగా ప్రశ్న వేస్తురు లెండి?

Mr. SPEAEER:— The question is:

"That the allotment of Rs. 50,41,200 under Demand XXI-Industries, be reduced by Rs. 100."

The motion was lost.

Mr. SPEAKER: The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 50,41,200 under Demand XXI-Industries."

The motion was carried and the Grant was made.

DEMAND XX-CO-OPERATION.

The Hon. Sri D. SANJIVAYYA:— Sir, 'On the recommendation of the Governor, I move:

That the Government be granted a sum not exce ing Rs. 56,20,000 under demand XX-Co-operation.

The Hon. Sri D. SANJIVAYYA:—అధ్యక్షా, ప్రభుత్వం వారికి యీ 20 వ నెంబరు గల డిమాండుక్రింద 56,20,000 రూపాయలను యివ్వమని నేను యీఅసెంబ్లీముందు move చేస్తున్నాను. ఈడిమాండును గురించి రెండు విషయాలను మనవి చేసిన తరువాత, దీనిమీద చర్చప్రారంభించటానికి అవకాశము కలుగజేసుకొందాము.

ఈసహాకారోద్యమము దాదాపు 50 సంవత్సరాలకు ముందు మనదేశములో వ్యాప్తమయింది. ఈ ఉద్యమము చాలావరకు popularise అయి అభివృద్ధి చెందింది అని అంటున్నాను. నాకు కూడా నమ్మకమే. ఈసహాకారోద్యమము భారతదేశములో చాలా అభివృద్ధి చెంది నప్పటికిని ఏప్రాంతంలో కూడా మనరాష్ట్రములో వున్నది ప్రత్యేకము

18th March 1954] [Sri D. Sanjivayya

రాష్ట్రములో అభివృద్ధిచెందినరీతిగా, అభివృద్ధిచెందలేదనిన్నీ, మిగతా ప్రాంతాలలో మన లెక్కలవల్ల తెలుస్తున్నది. ఇప్పుడు మనకు వున్న సొసైటీలయొక్క సంఖ్యలవల్ల, మిగతా విషయాలవల్లకూడా తెలుస్తున్నది. ఇప్పుడు మనకు ఆంధ్రరాష్ట్రము ఏర్పడినతరువాత, మనరాష్ట్రము మద్రాసు రాష్ట్రమునకు తరువాతదిగా చెప్పకతప్పదు. ఈసహకారోద్యమము కేవలము credit facilities యివ్వడమే కాకుండా Non-Credit side కూడా చాలావరకు అభివృద్ధి చెందిన సంగతి అందరికీ తెలుసును. Credits యిచ్చే విషయములో రెండురకాలు వున్నవి. అవేవనగా long term credit, short term credit అని. ఈ long term credit విషయయములో Central Land Mortgage Bank అనేది ఒకటి వున్నది. దీనికి డబ్బు నాలుగు కోట్ల రూపాయలు వరకు యీప్రభుత్వము హామీయిచ్చింది. దానితో పని జరుపుకుంటున్నది. దానిక్రింద యాభై Primary Land Mortgage Banks వున్నవి. అంటే రైతులకు వారికున్న భూములమీద 20 సంవత్సరాలలో తిరుగు వడ్డీతో అప్పులు తీర్చుకొనేటట్లుగా అప్పులు యిస్తుంది. తరువాత మూడు సంవత్సరాలు, ఒక సంవత్సరము, యీవిధంగా దఫాలవారీగా Credit Societis అప్పులు యిస్తవి. ఇవి short term credit అని అంటారు. వీటి అన్నిటిమీద ఒక Credit Societies Federation అని ఒకటి పనిచేస్తున్నది. ఒక State Bank క్రింద 15 Central Banks వున్నవి. ఒకదానిక్రింద అనేకమైనCredit Societies. సుమారు ఆరువేల Credit Societies పనిచేస్తున్నవి. తరువాత Financing Credit Societies, చేనేత వారికిన్నీ Milk Societies అనిన్నీ Building Co-operative Socities అనిన్నీ, యిటువంటి సొసైటీలు అనేక రకాల పేర్లతో అనేకమైన పనులు నిర్వహించుకొనటానికి రిజస్ట్రారు వద్ద రిజిష్టరు చేయబడి వున్నవి. ఇవికాకుండా Jaggery Co-operative Societies అనిన్నీ Fishermen Co-operativs Societies అనిన్నీ యిలాంటివి అనేకములు కూడా వున్నవి. కాని యీసొసైటీల విషయములో అక్కడక్కడ criticism మాత్రము మేనేజిమెంటు సరిగా లేదని వస్తున్నది. అవి బాగా పనిచేయడములేదని, డబ్బుతిన్నారని, యింకను పలువిధాలుగా complaints, criticism వస్తున్నవి గాని

Sri D. Sanjivayya] [18th March 1954

నిజంగా ఆలోచిస్తే యీ criticism అంతా generalised గా వస్తున్నవి గాని, particular Case యీవిధంగా ఫలానా Society చేస్తున్నదని రావడము చాలా అరుదు. అటువాటివి యేమైనావుంటే, తొందరగా విచారించి చర్యతీసుకోవడం జరుగుచున్నది. కాని మొత్తము మీద యీ Societies అన్నీ బాగానే పనిచేస్తున్నవని నా అభిప్రాయము. లేకపోతే ఏదైనా బ్యాంకు విషయములో అన్యాయము జరుగుతున్నదని గాని, Mis-oppropriation జరుగుతున్నదని గాని, అటువంటి Complaints వస్తే, వెంటనే చర్య తీసుకోవడం జరుగుతున్నది. ఇంతే కాకుండా యింకా ఏవైనా సొసైటీలు గాని, బ్యాంకులు గాని పనిచేయకుండా Mis-oppropriation వగైరాలు జరుగుతూవుంటే. సభ్యులలో ఎవరినోటీసుకైనావస్తే, వారు నాకు తెలియపరిస్తే నేను తప్పకుండా చర్య తీసుకొని సొమ్ము పోకుండా పదిలపరుస్తానని చెబుతున్నాను.

తరువాత ప్రజలలో సంఘాల తరఫున కొన్ని సొసైటీలు, రిజిష్టరు చేయించుకొని ప్రయోజన పరచుకుంటున్నారు. గ్రామాలలో ముఖ్యముగా సహకారసంఘాలు కొన్ని సొసైటీలు పెట్టించుకున్నారు. యీ సంఘాల తరపున సొసైటీల విషములోకూడా ప్రభుత్వానికి తగిన నమ్మకం లేనియెడల వాటిని రిజిష్టరు చేయపోవకడం జరుగుతున్నది. అది ఎటువంటి సందర్భాలలో జరుగుచున్నవంటే, సంఘముయొక్క కీర్తిప్రతిష్టలు లోపించినట్లుగాని, ఒక సొసైటీ ప్రెసిడెంటుగావుండి, ఇంకొక సొసైటీలో ప్రెసిడెంటుగా వుంటేగాని, రూల్సుకు విరుద్ధముగా వున్నయెడల యింకా యిటువంటి కారణాలువుంటే, నిరాకరించడమవుతున్నది. అంతే కాకుండా, సంఘాల అభివృద్ధికూడా వాటి శ్రేయస్సుకోరే అందరిమీద ఆధారపడియుంటుంది. గనుక సంఘాలలోని సభ్యుల యోగ్యతలుకూడా గమనించవలసియున్నది. ఇవి కాకుండా ముఖ్యంగా కార్యనిర్వాహక వర్గంలోకివచ్చేవారు ఎవరయితే వుంటారో. అట్టివారు స్వార్థపరులు కాకుండా వుండి సంఘముయొక్క బాగోగులు శ్రద్ధగాచూస్తూ, వృద్ధికి తెచ్చేవారుగావుంటేనేతప్ప యితరులను ప్రభుత్వము అంగీకరించరు. అందువల్ల యీ సంఘాలలో సభ్యులుగా వుండదలచినవారు సమావేశమైనప్పుడు డైరెక్టర్లను, ఎన్నుకొనేటప్పుడు జాగ్రతగా ఆలోచించి, ఎవరైతే పెట్టుబడి పెట్టడానికి సంసిద్ధులుగావుంటారో అటువంటివారిని సెంటు

పర్సెంటు యోగ్యులని, ఆ స్థివాస్తులువుండి పలుకుబడిగలవారుగా చూచి కార్యవర్గములోనికి తీసుకోవాలి అని సలహా యివ్వడమవుతున్నది. అట్లు చేసినప్పుడే, ఈ సంఘాలు వృద్ధికిరాగలవని అంటున్నాను. సభ్యులుకూడ వారివారి నియోజక వర్గాలకు వెళ్ళినప్పుడు మా రెడ్డిగారు, మా సంజీవయ్యగారు చెప్పారు అనేది కాకుండా మంచి సభ్యులుగా విచారించి, యోగ్యతలుగలవారిని యీ సంఘాలలో పనిచేసేటట్టుగా చేస్తే, యిటువంటి criticism వుండదు. అందరికిగూడా సౌకర్యాలు ఏర్పడుతవి. యీ credit విషయములో ఎన్ని సొసైటీలు ఏర్పాటు అయినప్పటికిన్నీ, All India Planning Committee ఏర్పాటు అయినప్పుడు ఏమి చెప్పారంటే, నూరుగ్రామాలకు 50% సొసైటీలు వుండాలి, ప్రజలలో నూటికి 30% దానికి అనువర్తింపచేయాలి అని చెప్పినప్పుడు అప్పటికే ఏర్పాట్లు జరిగాయి, చాలాచోట్ల సొసైటీలు పనిచేస్తున్నవి. వాటి విషయములో తీవ్రంగా కృషిచేసి ఆ 30%, లేక 50% లాభము గ్రామాలకు వచ్చేటట్లుగా తొందరగా సంఘాలు ఏర్పాటుచేయడానికి పూనుకొంటున్నాము. ముఖ్యంగా ఆంధ్రరాష్ట్రము వచ్చిన తరువాత Co-operative Registrar గారు, ముఖ్యమంత్రిగారు, నేను ఒకచోట కూర్చుని చాలాచోట్ల ఈ కంట్రాక్టుదార్లు లాభాలు ఎక్కువగా పంచుకుంటున్నారు. వారు పంచే లా భా లు వారికే వస్తాయిగదా అని 'కూలీల కూ లీ త క్కు వ గా యి స్తు న్నా రు గ నుక లే బ రు Co-operative-Societies లోను, Forest Coupes Co-operative Societies లోనూవున్న కంట్రాక్టుదార్లను అధికలాభాలు తీసుకోకుండా తొలగించవచ్చు! లాభాలు పంచుకోటానికికూడా సంఘాలలో వసతి వుంటుంది అని లేబరు క్లాసువాళ్ళకుచెప్పి, ఏదోవిధంగా, ఈ సంఘాల సంఖ్య విశేషంగా చూపించాలని రిజిస్ట్రారుకు వుత్తరువులు జారీచేశాము. వారు ఆపని చేయుచున్నారు. తూర్పు గోదావరిజిల్లాలో శ్రీ అల్లూరి వెంకటామరాజుగారు కూడా నాతో మాట్లాడుతూ ఒక సొసైటీ ఏర్పాటు చేస్తామనిచెప్పారు. సొసైటీలు ఎక్కడ ఏర్పాటుచేయాలని విజ్ఞప్తివస్తే, అక్కడ తొందరలో ఈఏర్పాటును చర్యతీసుకోమని రిజిస్ట్రారుకు వుత్తరువులు పంపడము జరుగుతున్నది. ఇటువంటి సొసైటీలు agriculturists కు కాకుండా ముఖ్యంగా లేబరుక్లాసువారికి లాభించును గనుక వారికే ఎక్కువ ఏర్పాటుచేయాలని ప్రభుత్వము వారి విధానము. గనుక

Sri D. Sanjivayya] [18th March 1954

సభ్యులందరు యీవిధానములో సహకరిస్తారని ఆశిస్తున్నాను. ఈమధ్య 3,400 మంది ఈ సొసైటీలు పెట్టించమని, సభ్యులుగా వుంటామని తెలియజేశారు. రిజిస్ట్రారును వెంటనే సొసైటీలను రిజిష్టరు చేయవలసిందని ప్రభుత్వము తెలియజేసింది. సొసైటీలు చాలావరకు ఏర్పడుతవి అని అభిప్రాయపడుచున్నాను. ఈ వుద్యమము యిదివరకటికంటే యింకా ముందుకు పోయే అవకాశాలు కనుబడుతున్నవి. గనుక ప్రభుత్వము తగుశ్రద్ధతో పనిచేస్తుందని నేను చెబుతున్నాను.

గనుక యీ డిమాండుమీద చర్చ ప్రారంభించవచ్చును. సభ్యులకు ఏమైనా విషయాలను చెబితే, నేను వాటికి సమాధానము చెబుతాను. ప్రభుత్వము యీ మార్చినెల తరువాత యీ వుద్యమము సాఫీగా సొసైటీలు, సంఘాలు సక్రమంగా చర్యతీసుకొని తగిన మార్పులతో ప్రభుత్వము నడిపించుతుందని సభ్యులకు హామీ యిస్తున్నాను.

Mr. SPEAKER:— Motion moved :

That the Government be granted a sum not exceeding Rs. 56,20,000 under Demand XX– Co-operation.

Sri K. Krishna Rao may move his cut motion. The other cut motions will be deemed to have been moved.

Sri K. KRISHNA RAO:— Sir, I move :

"That the allotment of Rs. 56,20,000 under Demand XX - Co-operation, be reduced by Rs. 100.

* Sri K. KRISHNA RAO:—అధ్యక్షా! మంత్రిగారు చెప్పడంలో 50 సం॥ల నుండి ఈ సహకారోద్యమం హిందూదేశములో ఉన్నదని అది చాలా ముందుకు వెళ్లిందని చెప్పారు. 1904 సం॥ మునకు ముందుగానే అసలు ఈ కో-ఆపరేటివ్ సొసైటీస్ ఊడి గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఆక్టు, 1904 వరకు ఈ సహకారోద్యమం మనదేశములో వివిధ రకములుగా అభివృద్ధిచెందుచు వచ్చింది. 1904కి ముందు, మనదేశములో కో-ఆపరేటివ్ సొసైటీస్ వున్నవి. అవి యు. పి. రాష్ట్రములో పుట్టేవి.

మనరాష్ట్రంలో కూడా నిధులు, పర్మినెంటు ఫండులు వుండేవి. ఇవి ఎందుకు వచ్చాయంటే, మన దేశంలో రైతులు ప్రస్తుత దుస్థితినుండి విముక్తి గావాలనే వారి కాంక్షవల్లనే వచ్చాయి. రైతులు పూర్వంలో అప్పుతీసుకున్నప్పుడు ఋణదాతకు బానిసగా వుండాల్సివచ్చేది. ఋణదాత పెత్తనం రైతులమీద తీవ్రంగా వుండేది. వుదాహరణకు, నీలాకు పండించే రైతులకు అప్పుయిచ్చే ఋణదాత, అప్పుతీసుకున్న రైతు, నీలాకే పండించాలని, అట్లు పండించకపోతే ఆ అప్పు కఠినంగా వసూలు చేయడమేగాక, ఆతనిని నిర్బంధించడం, శిక్షించడం కూడా జరుగుతూండేది. ఆ విధంగా రైతులు ఋణదాత చెప్పినట్లు చేయకపోతే, మా వూళ్ళలో చెప్పేటటువంటి బొండ, అనగా స్టాక్సులో వెయ్యడం జరుగుతూవుండేది. అందువల్ల అట్టి బానిసత్వంలో వుండే రైతులు, విముక్తికై సాగించిన పోరాటాలఫలితమే, కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలు. అందువల్ల, కో-ఆపరేటివ్ క్రెడిట్ అనేది, లిబరేటెడ్ క్రెడిట్‌గా రైతులు ప్రజలు. అర్థంచేసుకున్నారు. కో-ఆపరేటివ్ క్రెడిట్ అంటే అప్పిచ్చినవాడు, అప్పుతీసుకున్న వారిపై పెత్తనం అధికారంచలాయించేదికాదు. అప్పుతీసికొన్నవారు, అప్పు ఇచ్చేవారిపై అధికారంచలాయించే, లిబరేటెడ్ క్రెడిట్‌గా అభివృద్ధి అవుతూ వచ్చింది. అంతకుముందు నుండే, గవర్నమెంటు "తక్కావీ" అప్పులు ఇచ్చేది. కాని అప్పటి సహకారులు చెప్పిందేమంటే "తక్కావీ" అప్పులు లిబరేటెడ్ క్రెడిట్ కాదని, నిజమైన లిబరేటెడ్ క్రెడిట్ Democratic Credit, కేవలం కో-ఆపరేటివ్ క్రెడిట్ అని చెప్పేవారు. అప్పుడు సహకారులు "తక్కావీ" అప్పులు లేకుండా. అంతా కో-ఆపరేటివ్ క్రెడిట్ గా చేస్తామన్నారు. గవర్నమెంటు యిచ్చే తక్కావి ఋణాలు, కో-ఆపరేటివ్ సొసైటీలు ద్వారానే యివ్వాలనికూడా వారు కోరారు. అసలు యీ తక్కావి ఋణములు అక్కరలేకుండానే సహకారులుచెప్పింది ఏమిటంటే వారిఇష్టం ప్రకారము అప్పులు ఇస్తూవుండాలి. అంతే కాని ఇవ్వాళ అప్పులు ఇచ్చువాడుచేతి క్రింద వుచ్చుకొనేవారు పని చేయాలంటే అది చాలా విరుద్ధముగా వుంటుంది. అందుచేత ఈ ఒక డెమోక్రాటిక్ ప్రిన్సిపల్సు ప్రకారము ఈ సహకార సంస్థలు ఏర్పరచబడ్డాయి. అందువల్లనే కాంగ్రెసువారు 1921 నుండి, సహకార ఉద్య

Sri K. Krishna Rao] [18th March 1954

మంలో పనిచేసి సహకారోద్యమాన్ని అభివృద్ధి చేశారు. వారు సహకారోద్యమాన్ని గొప్ప ప్రజా తంత్ర ఉద్యమంగా నడిపారు. బ్రిటిష్ వారిపరిపాలనలో అంటే జస్టిస్ పెంటీ టైములో 1920 సం. మునుండి ఈ కో-ఆపరేటివ్ మూమెంటులో బాగా పనిచేస్తుంటే వారిని అణగకొట్టడము 1930 నుండి ఈ ప్రభుత్వ సహకారోద్యోగులు పని అయింది. ఆవిధముగా పనిచేస్తున్నట్లు అప్పుడు కో ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రారుగారి డైరీలలో "హంటింగ్ ఆఫ్టర్ కాంగ్రెస్ మెన్" అని వ్రాసినడైరీస్ చాలవున్నాయి. అంటే ఇది డిమోక్రాటిక్ లైనుల మీద ఈ కో-ఆపరేటివ్ మూమెంటు నడపకూడదని వారి ప్రధానోద్దేశ్యము. అందువల్ల వారు అప్పుడువుండే కో-ఆపరేటివ్ ఫెడరేషన్స్ను కాంగ్రెసు సంస్థలని, అవి వుండకూడదని వాటిని ఎత్తివేశారు. తర్వాత చాలా లోకల్ కో-ఆపరేటివ్ యూనియనులను ఎత్తివేసారు. తరువాత ఈ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలు అనేవి కూడ ఏవిధముగా తయారయ్యాయి. అంటే అవి కొంతమంది పెత్తందార్లు భూస్వాముల చేతులలో యీ కో-ఆపరేటివ్ సొసైటీలు వుండిపోయాయి. యీ సొసైటీలను, అట్టి పెత్తందార్లు తమ స్వప్రయోజనాలకు వినియోగించుకున్నారు. పెద్దభూస్వాములు భూములను మక్తాలకుఇచ్చేవారు. అప్పుడు ఆభూములలో వేసినపంటలు చెడిపోయినప్పుడు, ఆభూస్వాములు రైతుల దగ్గరనుంచి బకాయి శిస్తును వసూలు చేయుటకు యీ సంఘాలను వినియోగించుకున్నారు. ఆ భూస్వాములు బకాయిపడిన రైతుల చేత కో-ఆపరేటివ్ సొసైటీలకు బాండ్లు నిర్బంధంగా వ్రాయించడం ఆ డబ్బు తమకు రావలసిన బకాయి శిస్తుకు చెల్లుగా తాము తీసుకోవడం జరిగేది. అంటే తమకు రావలసిన బాకీలను, కో-ఆపరేటివ్ సొసైటీకి అంటకట్టడం కో-ఆపరేటివ్ సొసైటీకి రైతులకు లంకిపెట్టడము జరుగుతుండేది. ఈ సొసైటీలు కేవలము, పెత్తందార్లక్రింద వుండేటటువంటి సంస్థలుగా తయారు అయినవి. యిక ప్రభుత్వ ముతక్కావి అప్పులుకూడా, సహకార సంఘాల ద్వారానే యివ్వాలని చెప్పారు. కాని ప్రభుత్వం తక్కావీ అప్పులు యిచ్చుటలో ఎట్టి అన్యాయాలు, అక్రమాలు అధికారుల పెత్తనదారీతనం వున్నదో మా మిత్రులు శ్రీ సిద్దనగౌడుగారు చెప్పారు. యిట్టి తక్కావీ అప్పులు ఎక్కువగా యిచ్చుటను ప్రోత్సహించడం కో-ఆపరేటివ్ సొసైటీల లోనులను

డిస్కరేజ్ చేయడం ఈరోజు జరుగుతుండే విషయం. తక్కావీ ఋణములు మరియు కో-ఆపరేటివ్ సొసైటీల ఋణములు ఈ రెండు 1904 సం॥రం నుండి ఈ రోజువరకు చెందిన పరిణామం అంకెలు! పోల్చిచూస్తే తక్కావీ ఋణముల సంఖ్య ఈ రోజుకు విపరీతముగా పెరిగిపోయాయి. తక్కావీ ఋణములు మాత్రమే కాకుండా ఇంకా పంపుసెట్సులోనులు అని, (అగ్రి) కల్చరల్ లోనులు అని, మెన్యూర్ లోనులు అని, సీడ్సు లోనులు అని విపరీతముగా గవర్నమెంటునుండి లోన్సు తీసుకోవడము పెరుగుతోంది. కంపారిటివ్‌గా ఈ సొసైటీ లోనుల శాతం పూర్తిగా తగ్గుతూంది. కో-ఆపరేటివ్ క్రెడిట్ క్షీణిస్తూంది. సహకార పరపతి సంఘాలు, జర్మనీ లోని రిఫరెన్ కో-ఆపరేటివ్ సొసైటీలయొక్క మోడల్‌లో స్థాపించ బడ్డాయి. యీ సంఘాలు సామాన్య ప్రజలకు, ఏ విధమైన నిర్బంధాలు లేకుండా అప్పులు యిచ్చే పద్ధతిలో ఆదేశంలో నడుపబడ్డాయి. వాటి అనుభవంలో కొన్ని విషయాలు తేలాయి. యీసంఘాలు బాగా పని చేశాయంటే, వీటిలో మనీలెండర్సుకుగాని, పెద్ద భూస్వాములకుగాని, స్థానంలేదు. అట్టివారిని చేర్చుకోరు. సామాన్య ప్రజలు మాత్రమే సహకార సంఘాలలో వుండడంవల్ల సహకారోద్యమం అభివృద్ధి చెందింది. 1945 తర్వాత కొత్త రాజ్యాంగచట్టం వచ్చింది. దాని క్రింద కొత్త సహకార సంఘాల చట్టంవచ్చింది. ఆ చట్టంలో ప్రత్యేకంగా కొన్ని నిబంధనలు వున్నాయి. సహకార సంఘాలలో కంట్రాక్టరులు పెద్ద వ్యాపారస్తులు, మనిలెండరులు పెద్దభూస్వాములుకాని వారిఏజంట్సుకాని సహకారసంఘాలలో చేర్చుకోబడకూడదని నిబంధనవుండేది. యింతేకాదు ఈరోజు మన దేశంలో 100కి 30 మంది ప్రజలను మాత్రం సహకార సంఘాలలో చేర్చుకోవాలని ఇండియన్ కో-ఆపరేటివ్ యూనియన్ ఏర్పాటు చేసిందని మంత్రిగారు చెప్పారు. కాని సోవియట్ యూనియన్‌లో 100 కి 100 మంది అచ్చటి సహకార సంఘాలలో చేరారు. అచ్చటి సహకారోద్యమం అభివృద్ధి చెందుతూంది. అట్టి దేశములో కూడా సహకార సంఘాలలో పై చెప్పిన భూస్వాములు, మొదలగు వారు సహకార సంఘాలలో చేరకూడదనేచట్టం వుండింది. అందువల్ల ఇచ్చటి భూస్వాములు మొదలగువారు సహకార సంఘాలపై పెత్తనం

Sri K. Krishna Rao] [18th March 1954

చెలాయించేందుకు అనువగు పరిస్థితులు వుండడమే సహకార సిద్ధాంతాలకు విరుద్ధం. డెమోక్రాటిక్ డెవలప్మెంటుకు ఈపరిస్థితి పూర్తిగా విరుద్ధం. ఉదాహరణకు కృష్ణజిల్లాలో శ్రీ రమణయ్యనాయుడుగారు. అటువంటి వారిని అసలు కో-ఆపరేటివ్ మూవ్మెంటులోకి రానిస్తే కో ఆపరేటివ్ ప్రజా తంత్రం పూర్తి నష్టం అవుతుంది. మిగిలిన మెంబర్లకు వాయిస్ లేకుండా పోతుంది. ఇదేవిధంగా నెల్లూరు, హోల్‌సేల్ స్టోర్సులో కూడా ఒక పెత్తనదారు తన, అనుయాయులను సభ్యులుగా చేసుకొని చేతులు ఎత్తే తంత్రాలుగా కొందరిని చేర్చడం జరుగుతూంది. వారికి యేమి జరుగుతున్నదో తెలియదు. ఇవ్వాళ సొసైటీలు బాగుపడలేదంటే దానికి తగువిధంగా మనం ప్రయత్నం చేయలేదన్నమాట. ఈ విషయం మన గ్రామ సహకార సంఘాలలో చూస్తున్నాం. గ్రామాలలో పెత్తనదార్లు చేతులలో సహకార సంఘాలను వుంచుకోవటం జరుగుతూంది. ఉదాహరణకు, కృష్ణా కో-ఆపరేటివ్ బ్యాంకు రమణయ్యనాయుడు. గారి స్వంతసంస్థగా వారిఅనుయాయుల స్వంతజమీనుగా పరిపాలింపబడుతూంది. ఇట్టి పెత్తనదార్ల సంఘాలలో ఎంతమంది సభ్యులువున్నా ఒక మనిషిమాట చలామణి అవడం, మిగిలినవారు ఒక అంకెవెనుక వుండే సున్నాల మాదిరిగా వుండడం జరుగుతూంది. ఇది ప్రజాతంత్రంకాదు. సహకారం అసలేకాదు. దీనివల్ల మన పరపతి సంఘాలు క్షీణిస్తున్నాయి. ఈరోజు సహకార పరపతి సంఘాలలో 5 సంవత్సరములనుండి అప్పులు తీసుకోక నిర్జీవంగా వుండే సంఘాలు ఎక్కువశాతము వున్నాయి. ఇక సభ్యుల విషయం తీసుకుంటే కొన్ని లెక్కలవల్ల ప్రతి 100 మంది సంఘ సభ్యులకు దాదాపు 70 మంది సభ్యులు, 3 సం॥ల నుండి అప్పులు తీసుకోకుండా వున్నారు. అందువల్ల సహకార పరపతి సంఘాలు, నిర్జీవంగా వుంటూ వున్నాయి. ఈ సంఘాలలో కొత్తవారిని చేర్చుకోవడంకాని అందరిని, సభ్యులుగా వుండేటట్లు చేయడంగాని జరగడంలేదు. సహకార సంఘాలు కో-ఆపరేటివ్ ప్రిన్సిపల్సుపై నిర్మింపబడాలని సహకార సంఘాల చట్టమే చెబుతూంది. ఆ ప్రిన్సిపల్సులో మూడు ముఖ్యమైనవి. ఒకటి, ఓపెన్ మెంబరుషిప్పు, రెండు, డెమోక్రటిక్ కంట్రోలు, మూడు, ఒక మెంబరు ఒకవోటు. కాని యిప్పుడు వున్న సంఘాలలో, కేవలం ఒక పెత్తనదారు అనుయాయులనే సభ్యులుగా చేర్చుకొని యితరులను చేర్చుకోనందువల్ల ఓపెన్ మెంబరుషిప్పు అనేది పూర్తిగా రద్దవుతూంది. ఇక

డెమోక్రెటిక్ కంట్రోలు విషయం. ఇటీవల మనం సహకార సంఘాలలో చూచేది ప్రభుత్వం నామినేటెడ్ డైరెక్టర్లను అమలు జరపడం. అసలు సహకార వుద్యమం ఆంధ్రలో పుట్టినదాదిగా సహకార నాయకులగు శ్రీ వేమవరపు రామదాసుగారు, శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు, నామినేషన్ పద్ధతిని వ్యతిరేకించారు. కాని సహకార సూత్రాలకు విరుద్ధమగు యిట్టి పద్ధతిని ప్రభుత్వం, అనుసరిస్తున్నది. సహకార సంఘాలలో ప్రజాతంత్రం వుండాలని, వాటిని సహకార పద్ధతులపై నడపాలని కొన్నాళ్లు కాంగ్రెసువారు దెబ్బలాడారు. ఆ ప్రజాతంత్ర పోరాటంలో కొందరు ఉదాహరణకు డాక్టరు పాలకోడేటి గురుమూర్తి మొదలగువారు జైళ్లకు వెళ్ళడంకూడా జరిగింది.

కాని యీరోజు కో-ఆపరేటివ్ మూవ్‌మెంటులో కాంగ్రెసువారు ఏ విధంగా డెమోక్రసీ వుండాలని దెబ్బలాడారో, అదేవిధంగా కాంగ్రెసు మంత్రివర్గం వచ్చినతర్వాత డెమోక్రసీకూర్చి దెబ్బలాడిన వారినందరిని కమ్యూనిస్టులని అనడం వారిని నిర్బంధించడం జరుగుతూంది. ఉదాహరణకు మాజిల్లాలో శ్రీబస్వారెడ్డి శంకరయ్యను 1947లో అరెస్టుచేసిడిటైను చేశారు. డిటైను చేసిన వారి కందరికి ప్రతివారికి ఒక చార్జిషీటు యిస్తారు. ఆ విధంగా శ్రీ శంకరయ్యకు యిచ్చిన చార్జిషీటులో కో-ఆపరేటివ్ డిపార్టుమెంటును విమర్శించినదానిని వకచార్జిగాపెట్టి ఆ చార్జిషీటులో ఇంక్లూడ్ చెయ్యడం జరిగింది. ఈ సహకారోద్యమం చాల బాహుళ్యమైన వుద్యమం. దీనిలో పార్టీవిభేదాలకు తావులేదు. ఇటీవల శ్రీ మంత్రి సంజీవయ్యగారు, సహకార పతాకాన్ని అవిష్కరణ చేశారు. ఆ పతాకంపై రైన్‌బో కలర్సు ఏడు రంగులున్నాయి. అన్నిరంగులు ఎందుకున్నాయంటే యీ వుద్యమంలో జాతి, మత విభేదాలు లేకుండా ప్రజాతంత్ర పద్ధతిపై అందరికి తావున్నదని చెప్పటకే యీ విధముగా ఏడు రంగుల జండాయొక్క అంతరార్థం. కాని యీ వుద్యమంలో కమ్యూనిస్టులకు తావులేకుండా చెయ్యాలని కొందరి రాజకీయ ప్రయోజనాలకు, యీ వుద్యమాన్ని లొంగదియ్యాలని చేసే ప్రయత్నాలకు యిప్పుడు తావియ్యబడుతూంది. కమ్యూనిస్టుల యాజమాన్యంక్రింద వుండే సహకారసొసైటీలకు కోటా సరకులను యివ్వకూడదని డిపార్టుమెంటు రహస్య సర్క్యులర్లుకూడా వుండినాయి.

ఈ సహకారోద్యమం పెద్ద ప్రజావుద్యమంగా వుదయించి, అభివృద్ధి చెందింది. ఇది ఒకదేశపు వుద్యమంగాక, అంతర్జాతీయ వుద్యమం. ఈ వుద్యమంలో కొన్ని సాంప్రదాయాలు వున్నాయి. ఈ వుద్యమాన్ని ఎదుర్కొనే సమస్యలుచర్చించి, నిర్ణయాలు తీసుకోవడానికి, దేశాలలో కో-ఆపరేటివ్ కాన్ఫరెన్సులు, కో-ఆపరేటివ్ కాంగ్రెసులు జరపటం పరిపాటైంది. అది వున్నతసాంప్రదాయంగా వచ్చింది. మనదేశంలో 1932 వరకు జిల్లా తాలూకా, సహకార మహాసభలు జరుపబడేవి వాటిలో సహకారులు, సహకార సంఘాల నిర్వాహణలో వచ్చిన అనుభవాలు యిబ్బందులు మొదలగువాటిని గూర్చి చెప్పేవారు. ప్రజాభిప్రాయాని కనుగుణ్యంగా సహకారోద్యమం నడిపేందుకు తగు పరిస్థితులు అప్పుడు వుండేవి. కాని రానురాను యీ సహకార కాన్ఫరెన్సులు, జరుప వీలులేకుండా కొన్ని నిబంధనలు ప్రభుత్వం జరిపింది. వీటిని జరుపడం ఒక విధంగా బాన్ చెయ్యడంకూడా జరుగుతుంది. ఉదాహరణకు పశ్చిమ గోదావరిజిల్లాలో వక సహకార జిల్లా మహాసభ జరిగింది. దానికి శ్రీ ప్రకాశంగారే అధ్యక్షత వహించారు. ఆ కాన్ఫరెన్సుకు ఏలూరు మున్సిపల్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ సొసైటీప్రతినిధివచ్చి పాల్గొన్నారు. ఆ విధంగా పాల్గొన్నందుకు, ఆసంఘ అధికారులను బెదరించారు. వారిపై చర్య తీసుకొనేందుకు సంఘ వ్యవహారాలను సెక్షన్ 36 క్రింద ఎంక్వైరీ చేయడానికి ఆర్డర్లుకూడా జారీ చేయబడ్డాయి.

ఇంగ్లండులో సహకారోద్యమం అభివృద్ధి అవుతుందంటే అచ్చట సంఘ ప్రతినిధులతో గూడిన, కో-ఆపరేటివ్ కాంగ్రెసు ప్రతి సంవత్సరము జరుగుతుంది. సహకార నిబంధనలు చట్టంచేసేది, దానిని మార్పు చేసేది, అచ్చట ప్రభుత్వంకాదు. యీ కో-ఆపరేటివ్ కాంగ్రెసు నిర్ణయాలే, సంఘ నిబంధనలుగా వుంటాయి. కాని మన దేశంలో ఈ కాన్ఫరెన్సులకు వీలే లేదు. మీదు మిక్కిలి; యిట్టి కాన్ఫరెన్సులు ప్రజాతంత్ర పద్ధతులతో జరిపినవారిపై నిర్బంధాలు సాగించడం జరుగుతూంది.

ఇంతేగాదు. ప్రతి సంవత్సరం ప్రపంచంలో అన్ని దేశాలలోను ఇంటర్నేషనల్ కో-ఆపరేటివ్ డే జరిపిస్తారు. దీనిలో ప్రతి సంవత్సరం సహకారోద్యమ ఆశయాలగూర్చి ప్రచారం చేయడం జరుగుతుంది. కాని యిట్టి ఇంటరునేషనలు కో-ఆపరేటివు డే జరిపించడానికి ప్రయత్నం చేసిన

ఏలూరులోని మున్సిపల్ ఎంప్లాయీస్ సంఘాన్ని బెదిరించడం, పార్టీపై వత్తిడి తీసుకురావడం జరిగింది.

సహకారోద్యమం చాలా గొప్ప ఉద్యమం. దీనిలో ప్రజలు ఉత్సాహంతో, ఓర్మితో, పట్టుదలతో పనిచేస్తేగాని, గొప్పగా ఎంతోమందిని దీనిలోకి ఆకర్షిస్తేనేకాని, యీ ఉద్యమం ముందుకు వెళ్ళదని నేను ఎప్పుడు నా స్నేహితులకు చెబుతుండేవాణ్ణి యీ ఉద్యమం, కేవలం ఉపన్యాసముల వల్ల కాని, కేవలం చులకనగా పనిచేయడంవల్లకాని, ముందుకురాదు. మన నేషనల్ రీకన్‌స్ట్రక్షన్‌లో అత్యంత పాత్ర వహించవలసిన ఉద్యమం. అందువల్లనే కేవలం రాజకీయ గాలి దుమారంలో కొట్టుకు పోకుండా గొప్ప సహకార వేత్తలగు, శ్రీ ఆదినారాయణ శెట్టిగారు యీ ఉద్యమం నిర్మించడానికే వారి జీవితమును వినియోగించారు. చాలా పేషెన్సు మరియు పర్‌స్యూవరెన్సుతో పనిచేయువారిని, ఉద్యమంలోకి తెప్పించవలసిన అవసరం వుండగా ఈ ఉద్యమంలో ఉత్సాహంగా పనిచేయుటకు ముందుకొచ్చే వారు కమ్యూనిస్టులని వారిని నిరోధించడం, వారిని బెదరించడం సహకార ఉద్యమ పురోభివృద్ధికి పెద్ద అడ్డంకి యని చెబుతున్నాను.

మన దేశంలో ఇంగ్లీషువాళ్లు వున్నప్పుడు ఏమిచెప్పారంటే కన్‌స్యూమర్ మూవెంటు తెల్లదేశాలకే పనికివస్తుందని మన దేశాలలో క్రెడిట్ మూవెంటు మాత్రమే వుండాలని చెప్పారు. కాని యుద్ధ సమయంలో ప్రతి గ్రామంలోనూ కో-ఆపరేటివ్ స్టోర్సు వచ్చాయి. కొన్ని చోట్ల 2, 3 సంవత్సరాలు చక్కగా పనిచేశారు. వాళ్ళంతా కమ్యూనిస్టులో ఎవరో నాకు తెలియదు. వారంతా సహకారులేనని నేను చెప్పగలను. 1942 నుంచి 1949 వరకు చాలా జాగ్రత్తగాను, వుత్సాహంగాను వారు పనిచేశారు. కూర్చొని లెఖ్ఖలు వ్రాయడంగాని అమ్మడంగాని కష్టమే. కొన్ని కొన్ని గ్రామల్లో మాకు ఏమి ఉత్సాహంగా లేదని చెప్పారు. కాని నేను వాళ్ళతో ఇలాగే ఉంటుంది కన్‌స్ట్రక్టివు వర్కు అని, అయినా మీరు పనిచేయాలని చెబుతూండేవాడిని. కాని అప్పుడు కో-ఆపరేటివు స్టోర్సులలో పనిచేయడమే తప్పయిపోయింది. 1949 సం॥లో వీరిలో చాలామందిని జైళ్ళకు పంపించారు. ఈ విషయంలో అల్లూరు రంగారెడ్డి, భసవారెడ్డి శంకరయ్య గార్లకు

[18th March 1954 [Sri K. Krishna Rao

యిచ్చిన చార్జిషీట్లు ప్రభుత్వపు సహకార విధానానికి నిదర్శనం. డిపార్టు మెంట్సును క్రిటిసైజు చేయడంవల్ల వారిని డిస్మిసు చేశామని ప్రభుత్వం చెప్పింది. ఆరోజుల్లో సహకార ఉద్యమంలో ఇంటరెస్టు తీసుకోవడమే పెద్ద క్రైం అయిపోయింది. దేశము బాగుపడాలంటే ; చౌక ధరతో నికార్సుసరుకులు, నికార్సుకొలతతో ఈ కో-ఆపరేటివు స్టోర్సులుద్వారా సరుకులు విరివిగా చలామణి అవాలి. ఈ రోజునకూడా నేను చెప్పింది ధరలు తగ్గాలంటే కన్స్యూమర్సు కో-ఆపరేటివ్ మూమెంటు అభివృద్ధి చెందాలి. అది లేకపోతే మీ కంట్రోలు ఆర్డర్సు ఏమి పనిచేయవు. ఈ కన్స్యూమర్సు కో-ఆపరేటివ్ స్టోర్సులు ఎలావున్నాయంటే జిల్లాకు ఒక కో-ఆపరేటివ్ హోల్ సేల్ స్టోర్సు వుంది. అది ప్రభుత్వముయొక్క-స్వార్థంకోసం బ్రిటిషువాళ్ళ కాలంలో పెట్టారు. ఇది ఎందుకు పెట్టారంటే జమీందార్లను బలపర్చుటకు, వారికి ప్రాబల్యంకల్గించడానికే పెట్టారు. 1942-వ సం॥లో గోదావరి హోల్ సేల్ స్టోర్సు కపిలేశ్వరపురం జమీందారుక్రింద, కృష్ణాజిల్లాలో చల్లపల్లి జమీందారుగారికి, నెల్లూరులో వెంకటగిరి రాజాగారికి దానిలో ప్రవేశం కల్గించి, వారికి బలం చేకూర్చడానికే పెట్టారు సాధారణంగా కన్స్యూమర్సు కో-ఆపరేటివుస్టోర్సుల్లో ప్రతివారు చేరవచ్చు. ప్రతిదేశంలోనూ దీని మెంబరుషిప్పు మిలియన్లలలో ఉంటుంది. కాని నెల్లూరు డిస్ట్రిక్టు హోల్ సేల్ స్టోర్సు తీసుకుంటే 200 మంది సభ్యులు యిందులోవున్నారు. కొన్ని లక్షలాది ప్రజలుకల జిల్లాకు, 200 మంది సభ్యత్వంగల జిల్లా హోల్ సేల్ స్టోర్సు ఎందుకు పెట్టారు. ఎంత తక్కువగా పెడితే అంత ఎక్కువగా పెత్తందారుల పెత్తనంక్రింద ఈ స్టోర్సు వుండేటట్లు చేయవచ్చు. అప్పుడు స్టోర్సులో గవర్నమెంటు డైరెక్టర్సును మొదటి దఫాకు నామినేట్ చేస్తోంది. దీనివల్ల మొదట గవర్నమెంటు మనుష్యులు తమ పొజిషను కన్సాలిడేట్ చేసుకొని వారే తిర్గి డైరెక్టర్సుగా వుంచాలని ప్రభుత్వం ఆశయము, నా మిత్రుడు భద్రంగారు చెప్పడంలో ఒక సొసైటీలో ఇలాగే నామినేట్ చేశారని చెప్పారు. డిమాక్రటిక్ కో-ఆపరేటివ్ సొసైటీ మూమెంటుక్రింద ఇది పెద్ద క్రైమ్. సహకార నిబంధనలు మీ యిష్టం వచ్చినట్లు వుంచ వీలులేదు. సహకార సంఘాలలో ఒక ఇంటర్ నేషనల్ లావుంది. ఇక్కడ ఈ వేళ నేను చేయలేదు. మీరు చేయలేదు. యిది చరిత్ర

త్మకంగా వచ్చిన లా. ఇప్పుడు ఈ నామినేటెడ్ డైరెక్టర్సును తీసుకు వచ్చి అట్టివాళ్ళకు 3 సంవత్సరముల గడువుయిచ్చి, మళ్లీదానికి ఆటోమెటిక్‌గా వ్యాటరము ఎక్స్టెన్షన్ చేస్తున్నారు, లెజిస్లేటివు అసెంబ్లీ లైఫ్ ఎక్స్టెండ్ చేసుకోడానికి కూడా మనకే అవకాశంవుంటే బహుశా మనం చచ్చేవరకు మనం ఇక్కడనేఉంటాం. అదేవిధంగా సహకార సంఘాలలో జరుగుతున్నది. కోఆపరేటివ్ సొసైటీలకు నామినేటెడ్ డైరక్టర్సును పెట్టి వాళ్ళ life ఎక్స్టెండ్ చేయడానికి వీలుగా ఉంది. విశాఖపట్నంలో ex-సర్వీసెస్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ సొసైటీ పెడితే అందులో ఎవరూ చేరడానికి వీలులేదన్నారు. డైరెక్టర్ల term of office extend చేస్తున్నారు. మీరు డెమాక్రసీకి విరుద్ధంగా చేస్తే కొన్నికొన్ని దేశాల్లో ఈ డెమాక్రసీకి విరుద్ధపు పనులు క్రైమ్‌గా పరిగణించబడుతున్నది. అందుచేత మీరు న్యూలైన్సులో సహకార వుద్యమాన్ని సంఘాలను నడిపించాలి. ఉత్సాహంతో ఉన్నవాళ్ళను మీరు చేర్చుకోవాలి. ఇప్పుడు ఉత్సాహంతో ఉన్నవాళ్ళను చేర్చుకుంటే trouble some people అనే సాకుతో, యితరులను చేర్చుకోకుండా, vested ఇంటరెస్టు యొక్క స్వంత సంస్థలుగా ఈ సహకార సంఘాలు తయారు అయినాయి. కొన్ని కొన్ని గ్రామాల్లో కో-ఆపరేటివ్ సొసైటీస్‌ను అభివృద్ధిలోకి తీసుకురావాలని నాకు ఉత్సాహంగా ఉంది. ఎంతోమంది ఉత్సాహవంతులను సంఘాలలోచేర్చి వాటిని అభివృద్ధిచేయమని నేనుచెబుతున్నాను. సంఘ ఋణాధికారాన్ని, వృత్తి ఋణాధికారాన్ని, లక్ష రూపాయలు, 1000 రూపాయలు మొదలు 5 వేలు రూపాయలు కూడా మార్పించమని వాదించాను. కొన్ని కొన్ని చోట్ల పెసిమిస్టిక్‌గా ఉన్నా, వారు సంఘాల అభివృద్ధికి తీవ్రి కృషి చేసి, లేని గ్రామాలలో క్రొత్త సంఘాలను పెట్టాలని వాదించాను. కొన్ని కొన్ని చోట్ల సొసైటీలు, కొందరి వ్యక్తులచేతులలోవుండి, ఎవరిని క్రొత్తవారిని తీసుకోకుండా చేస్తున్నారు. మీరు బహుశా siegfried line భేధించడం సాధ్యమేమో కాని కొన్ని గ్రామాలలో సహకార సంఘాలలో చేరడం అసాధ్యమైనదిగావుంది. చాలా దుస్సాధ్యమైన పనిగావుంది. యిట్టి పరిస్థితులలో సహకారోద్యమం బాగుపరచే దెట్లు? దీనికి రెండు మార్గాలున్నాయి. యిప్పుడువున్న సంఘాలలో కొన్ని పెత్తనదార్లక్రిందవున్న సంఘాలలో కొత్తవారిని చేర్చుకోరు, కాని సంఘాలు ఎప్పుడూ అత్యధిక సంఖ్యా

Sri K. Krishna Rao] [18th March 1954

కులగు సామాన్య ప్రజలని చేర్చుకోవడం ద్వారానే సంఘాల అభివృద్ధి జరుగుతుంది. అందువల్ల రిజిష్టరు కాకుండానే సహకార సంఘాలు ఏర్పాటుచేసి అట్టి రిజిష్టరుకాని సంఘాలను అభివృద్ధి పరచుటే ఒక మార్గంగా కనుపిస్తూంది. సంఘాలు రిజిష్టరు అయితేనేకాని సంఘాలుగా పనిచేయకూడదనే నిర్ణయం ఎచ్చటకాని లేదు. ఇంగ్లాండు లో మొదట ఏర్పడిన సంఘాలు రిజిష్టరుకాని సంఘాలే. అవి అభివృద్ధిఅయ్యాయి. అదేవిధంగా మనదేశంలోకూడా, U. P. లో కాని, బెంగాలులోకాని, ధాన్యగోలాలని, యితర సహకార సంఘాలు, రిజిష్టరు కాకుండానే అభివృద్ధి అయ్యాయి.

అందువల్ల నిజమైన ప్రజాతంత్ర సహకారోద్యమం అభివృద్ధి కావాలంటే, యిప్పుడు దేశంలోని ప్రజా తంత్ర శక్తులు, వుత్సాహం కలిగిన వారిని, వుద్యమం లోనికి తెచ్చి యిప్పుడువుండే సంఘాలుగాక, రిజిష్టరుగాని, నిజమైన సహకార నియమాలపై ఏర్పరచబడి నడపబడే సహకార సంఘాలు ఏర్పరచుట ద్వారానే సహకారోద్యమం ముందుకు తీసికెళ్లే మార్గంవుంది.

ఇతరదేశాలలోకూడా, రెండు రకాల సంఘాలు వున్నాయి. ఉదాహరణకు బెల్జియం, హాలెండు, మొదలగు దేశాలలో పెత్తనదార్లు, పెద్ద భూస్వాములు, వీరిక్రింద కాథలిక్ సహకార సంఘాలు కొన్ని అభివృద్ధి విరోధక పద్ధతులతో వున్నాయి. కొన్ని అత్యధిక సంఖ్యాకులగు సామాన్య ప్రజల సంఘాలు వున్నాయి. ఈ రెండవ విధమైన సంఘాలు మనదేశంలో రిజిస్ట్రేషనుతో నిమిత్తం లేకుండా నిర్మించి పని చేయడం అత్యవసరమని ఆ మార్గం ద్వారానే సహకారోద్యమాభివృద్ధి జరుగగలదని నా నమ్మకం.

The House then adjourned till 8-30 A. M. on Friday the 19th March 1954.